ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

21-2-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 21 పేజీలు: 12 వెల: 6.50



రాజ్యసభకు సోనియా గాంధీ ఏకగ్రీవ ఎన్నిక 2లో

జయలలిత ఆభరణాలకు ఆరు ట్రంకు పెట్టెలు! 5లో




## బీభత్సం సృష్టించిన ఇసుక తుఫాను

### చైనాలో పరిస్థితి విషాదకరం

**చైనా, ఫిబ్రవరి 20:** చైనాలోని షింజియాంగ్ రాష్ట్రంలో ఇసుక తుపాను విరుచుకుపడింది. కనీసం 100 మీటర్ల దూరంలోని వాహనాలు కూడా కనిపించనంత తీవ్రంగా ఇది నగరాలను కమ్మేసింది. ఆకాశం, వాతావరణం పూర్తిగా ఆరెంజ్ రంగులోకి మారిపోయాయి. దీంతో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు అధికారులు అత్యవసర చర్యలు చేపట్టారు. ఇప్పటికే బలమైన గాలులతో కూడిన ఇసుక తుపాను వస్తుందని చైనా వాతావరణం శాఖ అత్యంత తీవ్రమైన హెచ్చరికలు జారీచేసింది. ఫిబ్రవరి 22వ తేదీ వరకు ఉష్ణోగ్రతలు కూడా భారీగా పడిపోతాయని పేర్కొంది. షింజియాంగ్ ప్రావిన్స్‌లోని టుర్పాన్ నగరంలో ఈ ఇసుక తుపాన్ దెబ్బకు రహదారులపై చీకటి అలుముకొంది. దీంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. వేలమంది వీటిల్లో చిక్కుకుపోయారు. వీరిని పోలీసులు, ఫైర్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఇక షింజియాంగ్ పొరుగున ఉన్న షాక్సీ ప్రావిన్స్‌లో చాలా నగరాలు దుమ్ముతో కమ్ముకుపోయాయి. గుంసు ప్రావిన్సులోని జ్యూకాన్ నగరం వద్ద జాతీయ రహదారిని మూసివేశారు. దాదాపు 40వేల మంది ప్రయాణికులు రోడ్డు పక్కనే ఉండిపోవాల్సి వచ్చింది.
ఇసుక తుపానుకు పొగమంచు తోడు కావడంతో పరిస్థితి దారుణంగా మారిపోయింది. పలుచోట్ల ఉష్ణోగ్రత భారీగా పడిపోయింది. ఈ తుపాను దెబ్బకు వాతావరణంలో వ్యాపించిన దుమ్ము కారణంగా చాలా మంది ప్రజలకు తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చన్న భయాలు నెలకొన్నాయి.



## కేంద్ర విద్యాసంస్థలు

# జాతికి అంకితం

### హైదరాబాద్, తిరుపతి, కర్నూలు, విశాఖలో వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ

### ఎన్డీయె హయాంలోనే కాశ్మీర్ అభివృద్ధి

### 370 ఆర్టికల్‌పై సినిమాను స్వాగతిస్తున్నా: ప్రధాని మోడీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** తెలుగు రాష్ట్రాలకు కేంద్రం ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను అందుబాటులోకి తెచ్చింది. ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రకటించిన కేంద్ర విద్యాసంస్థలను ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఐఐటీ తిరుపతి, ఐఐఎస్ఈఆర్ తిరుపతి భవనాలను ప్రధాని జాతికి అంకితం చేశారు. ఐఐఎం విశాఖ, ఐఐఐ టిడిఎం కర్నూల్ శాశ్వత క్యాంపస్‌లను ప్రారంభించారు. ఐఐటీ హైదరాబాద్‌ను వర్చువల్ మోడ్‌లో ప్రధాని మోడీ ప్రారంభించారు. ఇచ్చిన >>2

# 100 % సాక్షరతకే 'తోఫా'లు

### • వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీ తోఫా లబ్ధిదారులకు నగదు జమచేసిన సిఎం జగన్ • ఇప్పటిదాకా 56,194 మందికి 78.53 కోట్లు జమ



**విజయవాడ, జనవరి 20, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భవిష్యత్తు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. చదువు మనిషికి ఆలోచన శక్తిని ఇస్తుందన్నారు. అందుకే అన్ని ప్రాధాన్యత కార్యక్రమాలకు ప్రభుత్వం కనీస విద్యాజ్ఞానం ఉండే దిశలో చర్యలు తీసుకుంటుందన్నారు. మంగళవారం తన వ్యక్తిగత మజిలీ కార్యాలయం నుంచి అక్టోబరు- డిసెంబరు-23 త్రైమాసికానికి అర్హులైన 10,132 మంది లబ్ధిదారులకు కంప్యూటర్ బటన్ నొక్కి రూ.78.53 కోట్లు జమ చేసారు. ఇప్పటి వరకు 56,194 మంది 'వైఎస్సార్ కల్యాణ మస్తు', 'వైఎస్సార్ షాదీతోఫా' లబ్ధిదారులకు రూ.427.27కోట్లు జమ చేసినట్లు తెలిపారు. రాష్ట్రాన్ని సంపూర్ణ సాక్షరతాంధ్రగా చూడాలన్నదే తన లక్ష్యం అన్నారు. చదువులను మరింతగా ప్రోత్సహించే దిశలోనే వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీతోఫా కార్యక్రమాలను నిర్మాణాత్మకంగా అమలులోకి తీసుకుని వచ్చామని, కేవలం వందకు వందశాతం సాక్షరతే అనే దిశలో తమ ప్రభుత్వం ఆలోచించడంలేదన్నారు. నూటికి నూరుశాతం పట్టభద్రులుగా ఉండాలన్నదే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అప్పుడే సంపూర్ణ అక్షరాశ్యతను సాధిస్తామన్నారు. కల్యాణమస్తు, షాదీ తోఫా కార్యక్రమం ద్వారా లబ్ది లభించాలంటే వధువు, వరులు ఇద్దరు కచ్చితంగా 10వ తరగతిలో కనీస ఉత్తీర్ణతను సాధించాలన్నారు. బాల్య వివాహాలను నివారించడం, పిల్లలు చదువులను ప్రోత్సహించడం, పేద కుటుంబాలకు చెందిన చెల్లెమ్మల పెళ్లిళ్లకు అండగా నిలుస్తున్నామన్నారు. ఇదే సందర్భంలో ప్రతి చెల్లెమ్మ, ప్రతి తమ్ముడిని విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. దూదేకుల, నూర్ భాషాల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని వారికి కూడా వైఎస్సార్ షాదీ తోఫాతో సమానంగా లబ్ధి రూ.10,00,000లకు పెంచి అందిస్తున్నట్లు సిఎం జగన్ తెలిపారు. తమ ప్రభుత్వం కల్యాణ మస్తు, షాదీతోఫా కార్యక్రమాన్ని ప్రారంభించిన తరువాత 2022 అక్టోబరు- డిసెంబరు త్రైమాసికంలో 4,536 లబ్ధిదారులకు రూ.38.18కోట్లు, జనవరి-మార్చి2023 త్రైమాసికంలో 12,132 మంది లబ్ధిదారులకు రూ.87.32 కోట్లు, ఏప్రిల్- జూన్ 2023లో 18,883 మంది లబ్ధిదారులకు రూ.141.60కోట్లు, జూలై-సెప్టెంబరు 2023 త్రైమాసికానికి 10,511 మంది లబ్ధిదారులకు రూ.81.64కోట్లు, అక్టోబరు-డిసెంబరు23 అంటే ప్రస్తుత త్రైమాసికానికి 10.132 లబ్ధిదారులకు. రూ.78.53కోట్లు చెల్లించినట్లు తెలిపారు.
గత ప్రభుత్వ పాలనలో 17.709 మంది లబ్ధిదారులకు రూ.68.68కోట్లు ఇచ్చి సరిపెట్టారన్నారు. అదే తమ ప్రభుత్వం దాదాపు రెండు రేట్లు మేరకు లబ్ధిదారులకు ప్రయోజనం కల్పించిందని ఈ సందర్భంగా వివిధ జిల్లా కలెక్టరేట్‌లు, ఆయా కన్వెన్షన్ సెంటర్‌ల్లో ఉన్న మంత్రులు, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు, జిల్లాకలెక్టర్లు, ఆయాశాఖ జిల్లాస్థాయి ఉన్నతాధికారులతో నిర్వహించిన వర్చువల్ సమావేశంలో సిఎం జగన్ తెలిపారు. పేద తల్లిదండ్రులకు తమ పిల్లలను చదివించి, వారి వివాహన్ని గౌరవ ప్రదంగా జరిపించే సామాజిక బాధ్యతను నిర్వహించేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తున్నామన్నారు. ఎస్‌సి, ఎస్‌టీ. బీసీ. మైనార్టీలు, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడపిల్లలకు "వైఎస్సార్ కల్యాణ మస్తు" కార్యక్రమం ద్వారాను మైనార్టీ యువతులకు "వైఎస్సార్ షాదీతోఫా"ను అందిస్తున్నామన్నారు. వధూవరుల వివాహమైన 30 రోజులలోపు తమదగ్గర్లోని గ్రామ/ వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాల న్నారు. మధ్య దళారుల ప్రమేయం లేకుండా గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా అర్హులైన వధువు వరులందరికి రూ.1,50,000 వరకు ఆర్థిక సాయం అందుతుందన్నారు. వేరిఫికేషన్ పూర్తయిన తరువాత ప్రతి మూడు నెలల పరిధిలో వివాహాలు చేసుకున్న వారికి "వైఎస్సార్ కల్యాణ మస్తు", "వైఎస్సార్ షాదీతోఫా" >>2

# రైతుల చర్చలు మళ్లీ విఫలం



### శంభూ సరిహద్దులో మొహరించిన రైతులు

### ఢిల్లీలో భద్రత కట్టుదిట్టం

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** ఢిల్లీ శివార్లలో హైటెన్షన్ నెలకొంది. రైతుల ఆందోళనలతో ఢిల్లీ పరిసరాలు అట్టుడుకుతున్నాయి. పంటలకు కనీస మద్ధతు ధరపై నాల్గో దవిడత చర్చలు కూడా విఫలం కావడంతో బుధవారం ఢిల్లీని ముట్టడిస్తామని రైతు సంఘాలు ఇప్పటికే ప్రకటించాయి. దీంతో హై అలెర్ట్ నెలకొంది. పలు వైపులనుంచి ఢిల్లీకి చేరుకునేందుకు రైతులు వేల సంఖ్యలో బయల్దేరివెళుతున్నారు. అయితే ఢిల్లీ ముట్టడి ప్రకటన నేపథ్యంలో పోలీసులు ఎక్కడికక్కడ అప్రమత్తమై రైతులను అడ్డుకుంటున్నారు.
పంజాబ్ హర్యానా సరిహద్దులోని శంభు బోర్డర్ నుంచి భారీ యంత్రాలతో రైతులు ఢిల్లీవైపు దూసుకొస్తున్నారు. బుల్‌డోజర్లు, జేసీబీలతో రైతులు రావడంతో పరిస్థితి అదుపుతప్పుతోందని కేంద్రం భావిస్తోంది. అయితే పోలీసుల బారికేడ్లు బద్దలు కొడ్తామని రైతు సంఘాలు మొడిగా ముందుకు వెళుతున్నాయి. ఈ క్రమంలో రైతుల ఆందోళనపై పంజాబ్ హర్యానా కోర్టు కీలక ఆదేశాలు జారీచేసింది. ఆందోళన చేసే హక్కు అందరికీ ఉందని,, కానీ ప్రశాంతంగా నిరసనలు చేపట్టాలని కోరింది. హైవేలపై ట్రాక్టర్లు, ట్రాలీలతో రైతులను అనుమతించొద్దని పంజాబ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. తమకు అవసరమైన పంటలు కాకుండా ప్రభుత్వానికి నచ్చిన పంటలకు ఐదేళ్లపాటు కనీస మద్దతు ధర గ్యారంటీగా ఇస్తామని కంద్రం చెబుతోందని, లిఖితపూర్వక హామీనివ్వాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే నాల్గో విడత చర్చలు కూడా విఫలం కావడంతో కేంద్ర, ఢిల్లీ ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. ఢిల్లీ పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. ఢిల్లీలోకి ఎవరిని ఎంటర్ కానివ్వకుండా చర్యలు తీసుకున్నారు.
కనీస మద్దతు ధరపై కేంద్ర ప్రభుత్వం పెట్టిన ప్రతిపాదనలను రైతు సంఘాలు అంగీకరించలేదు. దీంతో బుధవారం మరోసారి ఛలో ఢిల్లీకి రైతు సంఘాలు పిలుపునిచ్చాయి. తాము శాంతియుతంగానే చలో ఢిల్లీ కార్యక్రమం చేపడుతామని రైతు సంఘాలు వెల్లడించాయి. తమ డిమాండ్ల సాధనకు ఆరు రోజులుగా ఢిల్లీ శివారు శంభూ వద్ద రైతులు ఆందోళన చేస్తున్నారు. రైతు సంఘాల నేతలతో నాలుగు విడతలుగా కేంద్ర ప్రభుత్వం తరపున మంత్రులు చర్చలుజరిపారు. ఢిల్లీలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఆందోళన విరమించాలని, ప్రభుత్వం డిమాండ్లను పరిశీలి స్తుందని చెప్పినా రైతులు వినిపించుకోవడం లేదు. శంభూ >>2

# రాజ్యసభకు ముగ్గురు ఏకగ్రీవం



సిఎం జగన్‌తో రాజ్యసభకు ఎంపీలుగా ఎన్నికైన గొల్లబాబురావు, వైవి సుబ్బారెడ్డి, మేడా రఘునాధరెడ్డి

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యసభ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నుంచి అధికార పార్టీకి చెందిన ముగ్గురు వైఎస్సార్సీ అభ్యర్దులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం నామినేషన్‌ల ఉపసంహారణకు తుది గడువు ముగిసింది. రంగంలో నిలిచిన వైఎస్సార్సీ అభ్యర్దులు గొల్లబాబురావు, వైవీ సుబ్బారెడ్డి, మేడా రఘునాధరెడ్డి ఏకగ్రీవమైనట్లు స్పష్టమైంది. ఇందుకు సంబంధించి ఎన్నికల అధికారి అధికార ప్రకటన చేయాల్సివుంది. రాజ్యసభలో ఇప్పుడు వైకాంగ్రెస్ పార్టీ 11 మంది ఎంపీలున్నాయి.
ఒకరకంగా ఆ పార్టీ పలు సందర్భాలో రాజ్యసభలో నిర్మాణ శక్తిగా నిలువనున్నది. ఈ పరిణామాల నేపథ్యంలో టిడిపికి రాజ్యసభలో ప్రాతినిధ్యం లేకుండా పోయింది. నాలుగు దశాబ్దాలుపై బడిన రాజకీయ చరిత్ర కలిగిన టిడిపి ఈ పరిస్దితి రావడం ఇదే ప్రథమం. రాజ్యసభకు ఎన్నికైన వైఎస్సార్సీ అభ్యర్దులు గొల్లబాబురావు, వైవి సుబ్బారెడ్డి, మేడా రఘునాధరెడ్డిలను సిఎం జగన్ అభినందించారు.








మంగళవారం సిఎం జగన్ సమక్షంలో వైకాంగ్రెస్‌లో చేరిన మంగళగిరి ఎంఎల్ఏ ఆళ్ల

# మళ్లీ సొంత గూటికి ఆళ్ల

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్త ప్రతినిధి:** మంగళగిరి ఎంఎల్ఏ ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) మళ్లీ వైకాంగ్రెస్ గూటిలో చేరారు. సిఎం జగన్ ఆయనను ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. రాజకీయాల్లో అనుహ్య నిర్ణయంతో ఒక్కసారిగా సంచలనం సృష్టించే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మంగళగిరి శాసనసభ్యుడు ఆళ్ల రామకృష్ణారెడ్డి వైకాంగ్రెస్ పార్టీకి, ఎంఎల్‌ఏ పదవికి డిసెంబరులో రాజీనామా చేసారు. ఆయన ఎంఎల్ఏ పదవి రాజీనామాకు ఇంకా ఆమోదం లభించలేదు.
ఆళ్ల రాజీనామా అప్పట్లో తీవ్ర సంచలనం >>2

# ఉత్తరాంధ్ర గర్జనతో జగన్ గుండె గుబులు

### నర్సీపట్నం 'శంఖారావం'లో లోకేష్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** బాబు హయాంలో ఉత్తరాంధ్రను అద్భుతంగా అభివృద్ధి చేస్తే జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత గంజాయి ఒక్కటే తీసుకువచ్చారని, బాబు హయాంలో పెద్దఎత్తున పరిశ్రమలు, ఐటి పరిశ్రమలు తీసుకువస్తే, ఈప్రభుత్వంలో రోజుకో కుంభకోణం, రోజుకో కిడ్నాప్, రోజుకో హత్యలు జరుగుతున్నాయని టిడిపి యువనేత నారాలోకేష్ పేమర్శించారు. నర్సీపట్నం ప్రజలు ఒక్కసారి ఆలోచించాలన్నారు. విశాఖపట్నం ఎంపి భార్య, కొడుకు కిడ్నాప్ అయ్యారంటే ఇక మన పరిస్థితి ఏమిటో ఒక్కసారి ఆలోచించాలన్నారు. అంతేకాందు..రోజుకో బూకబ్జా.వైకాపాభూకబ్జాలకు వ్యతిరేకంగా మాట్లాడిన విశాఖ ఎమ్మార్వో రమణయ్యను అతికిరాతకంగా కొట్టిచంపారన్నారు. జగన్ ప్రతి సభలో తండ్రి వయసున్న చంద్రబాబును ముసలోడు, ముసలోడు అంటున్నారని, రోజుతో ముసలోడు ఎవరో తేలిపోవాలన్నారు. ముఖ్యమంత్రి జగన్ బస్సు నుంచి దిగాలంటే స్టూల్ వేయాలి. కొబ్బరికాయ కొట్టాలంటే రాయిని ఇద్దరు పైకి ఎత్తాలి నడుం కూడా వంగదు జగన్‌కు, జగన్‌కు బైక్ నడపడం కూడారాదు. ఆటు ఇద్దరు ఇటో ఇద్దరు పట్టుకోవాలి, గత నాలుగేళ్ల పది నెలలుగా గంటసేపు కూర్చొని ఒక్కశాఖకూడా సమీక్ష చేయలేదని విమర్శించారు. సాయంత్రం 6గంటలయితే చాలు ఇంటికెళ్లి పడుకుంటాడన్నారు. జగన్ టైం, డేట్‌నువ్వు ఫిక్స్ చేయి...తిరుమల >>2



మంగళవారం సుల్తాన్‌పూర్‌లో ప్రత్యేక కోర్టుకు హాజరైన రాహుల్ గాంధీ

# తెలంగాణలో ఉచిత విద్యుత్‌కు ఆంక్షలెన్నో

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** గృహ జ్యోతి పథకం కింద తెలంగాణలో ఉచిత విద్యుత్ అమలు చేసేందుకు విద్యుత్ శాఖ చేస్తున్న కసరత్తు దాదాపు పూర్తయింది. మార్చి నెల నుండి అమలు చేసే దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. దీనికి సంబంధించి ఉచిత కరెంట్ పథకం అమలుకు విద్యుత్ శాఖ సిద్ధం చేసిన మార్గదర్శకాల్లో పలు ఆంక్షలు, నిబంధనలు విధించినట్లు తెలియవచ్చింది. నెల వారీగా ఉచితంగా అనుమతించే వినియోగం పేరిట ( ఫ్రీ మంత్లీ కంన్జప్షన్ (ఎంఇసి)) పేరిట ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయనుంది. విద్యుత్ శాఖ రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ సరఫరాకు షరతులు వర్తించనున్నాయి. గత 2022-23 ఆర్థిక సంవత్సరంలో నెలకు సగటున వాడిన విద్యుత్‌కు అదనంగా 10 శాతం విద్యుత్‌ను మాత్రమే గృహ జ్యోతి పథకం కింద ఉచితంగా సరఫరా చేయనుంది. నెలకు 200 యూనిట్ల గరిష్ట పరిమితికి లోబడి ఈ పథకం అమలు కానుంది. అంటే గత ఆర్థిక సంవత్సరంలో ఒక కుటుంబ వార్షిక విద్యుత్ వినియోగం 960 యూనిట్లు అయితే, సగటున నెలకు 80 యూనిట్లు వాడినట్లు నిర్ధారిస్తారు. దీనికి అదనంగా మరో 10 శాతం అంటే 8 యూనిట్లును కలిపి గరిష్టంగా 88 యూనిట్ల కరెంటును మాత్రమే ఆ కుటుంబానికి ఉచితంగా సరఫరా చేయనున్నారు. 88 యూనిట్లకు మించి వాడిన విద్యుత్‌కు సంబంధిత శ్లాబ్‌లోని రేట్ల ప్రకారం బిల్లులు వసూలు చేయనున్నారు. ఒక వేళ 2022-23లో సగున నెలకు 200 యూనిట్లకు మించి విద్యుత్ వాడినట్లయితే ఇక పథకం వారికి వర్తించదు. ఈ విధంగా వార్షిక విద్యుత్ వినియోగం 2,400 యూనిట్లు మించిన వినియోగదారులు ఈ పథకానికి అర్హులు కారు. ఇక నెలకు అనుమతించిన పరిమితి (ఎంఈసీ) మేరకు ఉచిత విద్యుత్‌ను వాడిన వినియోగదారులకు జీరో బిల్లులను జారీ చేయనున్నారు. అంటే వీరు ఎలాంటి చెల్లింపులూ చేయాల్సిన అవసరం ఉండదు. ఒక వేళ వినియోగం అనుమతించిన పరిమితికి మించినా, గరిష్ట పరిమితి 200 యూనిట్ల లోపే వాడకం ఉండాలి. ఇప్పుడు కూడా అదనంగా వాడిన విద్యుత్‌కు సంబంధించిన బిల్లును సంబంధిత టారిఫ్ శ్లాబు ప్రకారం జారీ చేశారు. అదే నెల వినియోగం 200 యూనిట్లకు మించితే మాత్రం వాడిన మొత్తం కరెంట్‌కు బిల్లును యదాతథంగా జారీ చేస్తారు. ఇటువంటి వారికి ఎలాంటి ఉచితం వర్తించదు. కాగా విద్యుత్ బిల్లులు పెండింగ్ బకాయిలు చెల్లించాల్సిన వినియోగదారులకు గృహ జ్యోతి పథకం వర్తించదు. బకాయిలన్నీ చెల్లించిన తర్వాతే ఈ పథకాన్ని వర్తింప చేస్తారు. గృహ జ్యోతి పథకం అమల్లోకి వచ్చిన తర్వాత బిల్లులను చెల్లించకుండా బకాయి పడిన వారికి సైతం పథకాన్ని నిలుపుదల చేస్తారు. బిల్లులు చెల్లించ తదుపరే మళ్లీ పునరుద్ధరిస్తారు. ఇదే సమయంలో పరిమితికి లోబడి యూనిట్లు వాడిని ఒక కుటుంబంలో ఒక కనెక్షన్‌కు మాత్రం ఉచితాన్ని అందించనున్నారు. ఉమ్మడి కుటుంబంలో ఉండి తదుపరి విడిపోయి ఒకే ఇంట్లో వేర్వేరు విద్యుత్ కనెక్షన్లతో ఉన్నా వారిలో ఒక్కరికి మాత్రమే దీన్ని వర్తింప చేయనున్నారు. కాగా ప్రజా పాలన కార్యక్రమంలో గృహ జ్యోతి పథకానికి రాష్ట్ర వ్యాప్తంగా 1,09,01,255 దరఖాస్తులు రాగా, ఇందులో 64,57,891 దరఖాస్తులు ఆధార్‌తో అనుసంధానమైన తెల్ల రేషన్ కార్డులను కలిగి ఉన్నారని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ నిర్ధారించింది. వీరిలో 34,59,585 మంది దరఖాస్తుదారులు మాత్రమే గృహ విద్యుత్ కనెక్షన్ కలిగి ఉండటంతో, వీరికి తొలి విడతగా ఉచిత కరెంట్‌ను వర్తింప చేయనున్నారు.

# 100% సాక్షరతకే 'తోఫా'లు

>> చేసుకున్న వధువులకు వారి ఖాతాలోనే, అదే కులంలో వివాహాలు చేసుకున్న వధువులకు వారి తల్లుల బ్యాంకు ఖాతాల్లో ఆర్థిక సాయాని ్న పలు వురి సూచన మేరకు జమచేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ పేద యువతులకు పెళ్ళికానుకలను ఇస్తానని చెప్పి మోసగించిందన్నారు. 17,709 మంది లబ్దిదారు లకు ఇస్తామన్న మొత్తాలు రూ..68.66 కోట్లు ఇవ్వకుండా ఎగ్గొట్టిందనా ్నరు. తమ ప్రభుత్వం గత ప్రభుత్వం ఇస్తామన్న రెట్టింపు మొత్తాన్ని పేద వధూవరుల పెళ్లికి ఇస్తామని, కార ్యచరణను చేప ట్టిందన్నారు. ఎస్సీ వర్గాలకు చెందిన వధువుకు పెళ్లికి రూ. లక్ష, ఎస్సీ వర్గానికి చెందిన వధువు కులాంతర వివాహం చేసుకుంటే రూ.1.20లక్షలు, ఎస్‌టి వధువు పెళ్లికి రూ. లక్ష, కులాంతర వివాహం చేసుకునే ఎస్టి వధువుకు 1.20లక్షలు, బిసి వర్గా లకు చెందిన వధువుకు రూ.50వేలు, బిసి వర్గా ్గనికి చెందిన యువతి కులాంతర వివాహం చేసుకుంటే రూ.75వేలు, మైనార్టీ వర్గాలకు చెందిన యువతి వివాహం చేసుకుంటే రూ.లక్ష, విభిన్న ప్రతిభావంతుల వర్గాల పరిధిలోని వధువుకు రూ.1.50లక్షలు, భవన నిర్మాణ కార్మిక వర్గాలకు చెందిన యువతి వివాహానికి రూ.20వేలు "వైఎస్సార్ కల్యాణ మస్తు", "వైఎస్సార్ షాదీతోఫా" కింద అంది స్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రులు సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి చెలు ్లబోయిన శ్రీనివాసగోపాకృష్ణ (వేణు), సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ సెక్రటరీ ఎఎండీ ఇంతియాజ్,, ఇతర ఉన్నతా ధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వర్చువల్ పలు జిల్లాల నుంచి లబ్దిదారులు సిఎం జగన్‌తో మాట్లాడారు.

# రైతుల చర్చలు మళ్లీ విఫలం

>> సరిహద్దులో బైఠాయించి ఆందోళన చేస్తు న్నారు. హర్యానా, ఉత్తరప్రదేవ్, ఢిల్లీకి చెందిన రైతులు వేల సంఖ్యలో ఇక్కడికి చేరుకున్నారు. రైతులతో చర్చలు విఫలమైన నేపథ్యంలో హర్యానాలో ఇంటర్నెట్ సేవలపై విధించిన నిషేధాన్ని పొడిగించారు. ఇంటర్నెట్, ఎస్ఎంఎస లపై కూడా నిషేధం అమలు చేస్తున్నారు. రైతులు ఢిల్లీఒకి ఎంటర్ కాకుండా శంభూ బార్డర్ వద్ద పెద్ద ఎత్తున భద్రతా దళాలు మోహరించాయి. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.



మంగళవారం ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి అయోధ్యలోని రామాలయం సందర్శించిన దృశ్యం

# రాజ్యసభకు సోనియా గాంధీ ఏకగ్రీవ ఎన్నిక



**జైపూర్, ఫిబ్రవరి :** కాంగ్రెస్ సీనియర్ నేత సోనియా గాంధీ రాజస్థాన్‌నుంచి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే రాష్ట్రం నుంచి నామినేషన్ వేసిన బిజెపి నేతలు చున్నీలాల్ గరాసియా, మదన్ రాథోడ్ కూడా ఏక్రగ్రీవంగా ఎన్నిక య్యారు. రాజ్యసభ ఎన్నికల నామినేషన్ల ఉపసంభర గడువు మంగళవారం సాయత్రం ముగిసింది. రాష్ట్రంలో మూడు స్థానాలకు బరిలో ముగ్గురు మిగలడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. లోక్‌సభ ఎంపీగా 6పర్యాయాలు పనిచేసిన సోనియా గాంధీ.. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కుచెందిన జైపూర్ నుంచి తొలిసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. కాగా సోనియా సోనియా 2006 నుంచి రాయ్‌బరేలీ నుండి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2019 ఎన్నికల్లో అమెథీలో రాహుల్ ఓడిపోయినప్పటికీ సోనియా రాయబరేలీ స్థానాన్ని గెలుచుకొని ఉత్తరప్రదేవ్‌లో కాంగ్రెస్ గెలుచుకున్న ఏకైక స్థానంగా నిలిచింది.

# నేటినుండి మేడారం మహాజాతర

## గద్దెలకు చేర్చేందుకు పయనమైన పూజారులు



**మేడారం, ప్రభాతవార్త :** మహాజాతర మొదలుకానుంది. కోట్లాదిమంది భక్తులు దేవతల రాకకోసం ఎదురుచూస్తున్నారు. నేడు బుధవారం మహాఘట్టం ప్రారంభం కానుంది. దేవతల దీవెనల కోసం కొలువులో ఉన్న పూజార్లతో ఆగమనమై సాయంత్రానికి మేడారం చేరుకోనున్నారు. గురువారం ఉదయం పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు ఆధ్వర్యంలో మూడు గ్రామాల నుండి మేడారానికి తీసుకురావాల్సిన దేవతలను తీసుకువచ్చేందుకు ఇక్కడి నుండి వేరువేరుగా వెళ్తారు. కొండాయిలోని గోవిందరాజు, కన్నెపెల్లిలోని సారలమ్మ, పూనుగొండ్లలోని పగిడిద్దరాజును సిద్ధం చేసి పెనక వంశస్తులు పయనం చేస్తారు. అక్కడ బయలుదేరి లింగాల మీదుగా గోవిందరావుపేట మండలం లక్ష్మీపురంలో విడిది చేస్తారు. పోలీసుల బందోబస్తు రోప్‌ల్రాడు మధ్యన పెనక వంశస్తులు సాయంత్రం 4 గంటలకు పయనమై పస్ర నుండి పడిగాపురం చేరుకుంటారు. ఇక్కడ పగిడిద్దరాజుకు ఆ గ్రామస్తులు పూర్వకాలం నుండి మొక్కులు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. అక్కడి నుండి 5 -6 గంటల సమయంలో మేడారం చేరుకుని సమ్మక్క గుడికి చేరుతారు. ఎదుర్కోలు జరిగిన తరువాత గద్దెలపై ప్రతిష్ట చేయనున్నారు. ఇదే క్రమంలో కన్నెపెల్లి నుండి సారలమ్మను ప్రత్యేక బందోబస్తు నడుమ సాయంత్రం ఆరు గంటలకు పయమై 8 గంటలకు మేడారం చేరుకుంటుంది. ఈ ముగ్గురు దేవతలు ఆగమనం చేసి గద్దెలపై ప్రతిష్ట జరుగుతుంది. దేవతల కోసం ఎదురుచూసిన లక్షలాది మంది భక్తులు మొక్కులు సమర్పిస్తారు.

**మరుసటి రోజు సమ్మక్క ఆగమనం**

మరుసటి రోజు గురువారం చిలకలగుట్టలో కొలువైన సమ్మక్క దేవతను తీసుకువచ్చేందుకు ప్రభుత్వం తరుపున అధికార యంత్రాంగం సిద్దమవుతుంది. పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు ఆధ్వర్యంలో సమ్మక్క ప్రధాన పూజారి కొక్కెర కృష్ణ, మునేందర్, మిగతా పూజార్లతో కలిసి ఊరిలోని గుడిలో ప్రత్యేక పూజలు చేస్తారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మంత్రి సీతక్క ప్రత్యేక అధికార లాంఛనాలతో అధికారులను పూజార్ల చెంతకు పంపిస్తారు. ప్రభుత్వం తరుపున కలెక్టర్, ఇద్దరు మంత్రులు, జిల్లా ఎస్పీ, చిలకలగుట్ట దగ్గర సమ్మక్క కోసం ఎదురుచూస్తారు.

| SINGAM KUIL GREEN TUESDAY DrawDate on:20/02/24 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:227 | DAY - KUIL SERIES Dr No:227 |
| 1st Prize Rs.100000/- 966820 | 1st Prize Rs.100000/- 215497 |
| 2nd Prize Rs.7000/- 30396 | 2nd Prize Rs.7000/- 42898 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12371 27321 37133 78564 79962 | 00204 03125 05714 10597 22468 |
| 81875 84608 88906 89235 95853 | 23980 35474 85522 88846 91981 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0066 2409 2799 3982 4194 4460 7840 | 1767 2243 2876 3310 3349 3362 4092 |
| 9448 9875 9987 | 4963 6427 7964 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0705 1561 4760 4794 5115 5191 5628 | 0985 1865 2001 2603 4045 4232 5400 |
| 5862 6716 7862 | 6331 7098 8845 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0023 1321 2104 3847 5455 6914 8729 | 0051 1470 2781 4526 5435 6680 8391 |
| 0158 1342 2385 3923 5585 6997 8995 | 0102 1497 2871 4528 5505 6788 8701 |
| 0225 1345 2444 3970 5731 7199 9046 | 0111 1552 2901 4599 5689 6832 8706 |
| 0380 1410 2654 4180 5770 7399 9171 | 0281 1827 3030 4602 5719 6987 8715 |
| 0489 1548 2726 4232 5813 7409 9361 | 0456 2104 3339 4895 5755 7036 8818 |
| 0595 1644 2832 4270 5815 7455 9386 | 0646 2105 3445 5028 5793 7460 8830 |
| 0617 1671 3025 4283 5841 7470 9466 | 0683 2165 3496 5146 6209 7574 9284 |
| 0785 1696 3115 4288 5902 7597 9705 | 0715 2217 3706 5153 6244 7669 9767 |
| 0851 1788 3178 4329 6103 7725 9764 | 0859 2279 3750 5188 6360 7692 9777 |
| 0879 1852 3224 4547 6159 8174 9994 | 1047 2433 3846 5191 6488 7731 9893 |
| 0998 2029 3294 4765 6193 8287 | 1109 2449 3960 5299 6506 7941 |
| 1145 2036 3457 5007 6202 8444 | 1114 2584 3989 5301 6520 7951 |
| 1210 2041 3602 5008 6437 8505 | 1120 2666 4179 5311 6546 8015 |
| 1215 2045 3624 5299 6463 8652 | 1277 2699 4262 5343 6578 8201 |
| 1261 2088 3638 5391 6640 8693 | 1427 2701 4468 5351 6583 8205 |

| ROSA DEAR SUPER TUESDAY DrawDate on:20/02/24 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:227 | DAY - DEAR SERIES Dr No:227 |
| 1st Prize Rs.100000/- 678246 | 1st Prize Rs.100000/- 154573 |
| 2nd Prize Rs.7000/- 18526 | 2nd Prize Rs.7000/- 64835 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16305 21586 30360 50237 59015 | 06444 12008 56163 57191 66141 |
| 62274 66669 80232 97670 98577 | 69759 84370 85597 86097 92225 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2333 3577 4149 6530 6918 7239 8404 | 1387 1620 2868 3230 4450 5900 5981 |
| 9277 9618 9947 | 7518 7639 8816 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0633 2656 2930 4748 6361 6757 7630 | 1734 2873 6000 6040 7010 7471 7649 |
| 8803 9029 9992 | 7817 9428 9652 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0036 1479 2560 4191 6047 7277 8750 | 0193 2077 3502 4715 5686 6909 9000 |
| 0095 1591 2648 4223 6174 7321 8929 | 0235 2099 3505 4745 5798 6924 9082 |
| 0300 1623 2687 4499 6181 7417 8953 | 0258 2173 3524 4756 5855 7154 9199 |
| 0307 1629 3044 4532 6329 7522 9107 | 0426 2333 3676 4775 5917 7531 9315 |
| 0482 1674 3385 4669 6448 7536 9414 | 0567 2340 3695 4792 5982 7631 9461 |
| 0507 1720 3448 4726 6560 7561 9513 | 0611 2366 3716 4821 5997 7914 9518 |
| 0523 1728 3486 4813 6596 7897 9520 | 0808 2540 3829 4986 6005 7943 9585 |
| 0559 1816 3545 4879 6605 7899 9522 | 1151 2659 3991 5101 6053 7946 9670 |
| 0735 1835 3591 4984 6615 7954 9653 | 1269 2724 4092 5191 6310 8180 9710 |
| 0748 1909 3739 4999 6694 8116 9862 | 1377 2903 4197 5267 6458 8270 9969 |
| 0808 2034 3810 5525 6886 8221 | 1384 2910 4258 5364 6464 8345 |
| 1242 2177 3869 5582 6974 8224 | 1417 2978 4451 5368 6550 8455 |
| 1271 2191 3935 5793 6979 8614 | 1462 3250 4551 5469 6657 8657 |
| 1371 2408 4042 5799 6995 8690 | 1551 3310 4571 5484 6682 8798 |
| 1441 2499 4046 5993 7064 8742 | 1652 3431 4649 5536 6877 8885 |

| THANGAM VAIRAM CHANCE TUESDAY DrawDate on:20/02/24 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:227 | DAY - VAIRAM SERIES Dr No:86 |
| 1st Prize Rs.100000/- 333340 | 1st Prize Rs.50000/- 583605 |
| 2nd Prize Rs.7000/- 86161 | 2nd Prize Rs.7000/- 20632 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03229 04306 07176 39862 47763 | 04522 18223 22944 26622 30917 |
| 63100 69137 84762 87006 98995 | 36044 64498 67228 79466 86510 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1172 2526 3150 3741 4562 4966 5326 | 3769 4615 5276 7220 7258 7530 8190 |
| 5411 7792 8230 | 9161 9578 9788 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0061 2597 5026 5156 5468 6048 7290 | 0586 2021 3088 3112 4070 5671 5898 |
| 7496 7621 7756 | 8574 8808 9169 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0066 1218 2969 4134 6281 7925 8875 | 0236 1311 3271 4572 6088 7554 9160 |
| 0073 1360 3017 4456 6284 7953 9046 | 0309 1355 3308 4604 6099 7581 9186 |
| 0268 1471 3134 4478 6306 8046 9078 | 0324 1815 3420 4631 6106 7738 9364 |
| 0342 1649 3233 4543 6418 8123 9116 | 0340 1822 3482 4833 6238 7812 9407 |
| 0444 1846 3291 4768 6520 8175 9291 | 0366 1907 3668 4864 6285 7924 9419 |
| 0501 1915 3366 4812 6702 8259 9540 | 0390 2139 3844 4870 6315 8080 9453 |
| 0559 1967 3396 4832 6753 8346 9597 | 0411 2223 3872 4913 6458 8288 9510 |
| 0803 2034 3425 4838 6799 8380 9627 | 0512 2381 3929 5245 6641 8338 9881 |
| 0825 2134 3491 4909 7217 8391 9645 | 0760 2501 3970 5455 6648 8345 9890 |
| 0919 2235 3531 5229 7271 8413 9650 | 0805 2740 3992 5553 6743 8399 9906 |
| 0962 2289 3584 5252 7282 8414 | 0825 2930 4151 5602 6803 8434 |
| 0978 2333 3656 5706 7368 8427 | 1048 2940 4343 5796 6929 8754 |
| 1040 2549 3728 5908 7403 8455 | 1114 3014 4392 5877 7261 8798 |
| 1054 2640 3872 6256 7477 8712 | 1234 3033 4480 5888 7280 8929 |
| 1056 2834 4125 6266 7865 8738 | 1258 3208 4562 5996 7510 9095 |

| NALLANERAM MANI CHANCE TUESDAY DrawDate on:20/02/24 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:227 | DAY - MANI SERIES Dr No:86 |
| 1st Prize Rs.50000/- 415773 | 1st Prize Rs.50000/- 859276 |
| 2nd Prize Rs.7000/- 76068 | 2nd Prize Rs.7000/- 89715 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02664 11873 25574 33489 41797 | 05452 13038 13323 42258 61275 |
| 54413 70028 85453 92658 93129 | 65690 70760 73135 80053 85675 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1956 2140 3373 3950 6194 8163 8208 | 1716 2980 4242 4396 5855 5935 5970 |
| 9081 9325 9588 | 6572 7729 7954 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0010 0476 1465 3003 3052 3788 5114 | 0826 1446 3265 4042 4361 5878 6509 |
| 6596 8301 9766 | 6855 7321 8546 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0158 2352 3402 4202 6033 7341 9330 | 0031 1276 2318 4061 5582 7180 8988 |
| 0252 2374 3480 4498 6051 7407 9347 | 0107 1302 2381 4115 5660 7351 9010 |
| 0588 2380 3546 4565 6108 7482 9512 | 0231 1421 2394 4121 5666 7387 9013 |
| 0677 2464 3549 5023 6133 7532 9517 | 0308 1510 2399 4185 5778 7396 9229 |
| 0867 2506 3597 5072 6289 7646 9548 | 0318 1600 2426 4261 5838 7477 9328 |
| 0948 2551 3609 5125 6378 7800 9556 | 0335 1612 2608 4446 6009 7530 9334 |
| 1138 2618 3659 5150 6618 7954 9574 | 0403 1715 2628 4580 6132 7561 9488 |
| 1332 2638 3761 5196 6623 7957 9625 | 0574 1724 2892 4604 6156 7845 9547 |
| 1376 2669 3803 5209 6625 8253 9892 | 0608 1838 2942 4704 6359 7914 9826 |
| 1379 2710 3813 5292 6748 8262 9978 | 0631 1887 3034 4719 6551 8129 9912 |
| 1679 2772 3853 5328 6847 8748 | 0835 1896 3150 4976 6770 8253 |
| 1928 3019 3959 5387 6864 8863 | 1003 1981 3212 5160 6838 8456 |
| 2055 3325 4111 5411 6944 8967 | 1064 2072 3442 5280 6907 8576 |
| 2160 3348 4124 5508 7299 9193 | 1158 2209 3589 5323 7000 8740 |
| 2340 3354 4175 5637 7301 9278 | 1198 2315 3919 5415 7066 8749 |

| KUMARAN VISHNU MOON TUESDAY DrawDate on:20/02/24 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:227 | DAY - VISHNU SERIES Dr No:227 |
| 1st Prize Rs.50000/- 743542 | 1st Prize Rs.50000/- 156691 |
| 2nd Prize Rs.7000/- 24322 | 2nd Prize Rs.7000/- 36184 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05687 40847 48992 50566 55359 | 09172 12121 15572 33948 39294 |
| 58130 61262 68527 79326 88006 | 41150 43273 56650 67819 83347 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0589 1078 2926 5085 5779 6596 7606 | 0517 0939 1869 3463 3581 5058 6727 |
| 8576 9638 9686 | 6832 7655 7740 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0111 0244 2072 2519 4047 5401 5777 | 0711 0976 1554 1565 1756 5632 6278 |
| 7710 8012 9928 | 6418 6628 7252 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0011 1499 2484 4043 5373 6923 8597 | 0069 1353 2677 4345 5635 7696 9248 |
| 0108 1615 2509 4164 5389 6991 9132 | 0259 1398 2765 4447 5644 7727 9283 |
| 0162 1618 2566 4368 5577 7003 9323 | 0286 1422 2975 4568 5789 7764 9336 |
| 0261 1713 2735 4371 5787 7030 9378 | 0390 1546 3328 4780 5870 7805 9341 |
| 0279 1804 2774 4602 5791 7092 9401 | 0486 1679 3399 4781 5995 7927 9399 |
| 0367 1856 3016 4650 5802 7145 9643 | 0527 1709 3549 4790 6114 7986 9470 |
| 0378 1959 3083 4886 5878 7205 9712 | 0560 1776 3614 4796 6381 8116 9527 |
| 0460 2079 3467 4970 6172 7459 9722 | 0852 1890 3772 4811 6699 8515 9627 |
| 0578 2088 3499 5110 6258 7611 9760 | 0870 1956 3821 4940 6780 8651 9653 |
| 0618 2208 3706 5184 6279 7711 9867 | 0942 2081 3879 4954 6963 8753 9681 |
| 0793 2256 3737 5235 6435 7840 | 0960 2215 3923 5092 7092 8831 |
| 0830 2351 3773 5238 6483 7977 | 0978 2258 3978 5249 7196 8937 |
| 1008 2373 3800 5249 6576 8045 | 1015 2540 3985 5354 7303 9134 |
| 1205 2459 3942 5351 6669 8162 | 1025 2622 4217 5515 7351 9179 |
| 1378 2474 3977 5361 6763 8315 | 1117 2669 4249 5615 7644 9209 |

| SWARNALAXMI LION CORAL TUESDAY DrawDate on:20/02/24 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:227 | DAY - LION SERIES Dr No:86 |
| 1st Prize Rs.50000/- 638335 | 1st Prize Rs.50000/- 126735 |
| 2nd Prize Rs.7000/- 51111 | 2nd Prize Rs.7000/- 72750 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16322 27731 38916 49531 51684 | 15655 26296 26911 37235 48689 |
| 62343 73325 73944 84365 95382 | 59786 61604 72217 83150 94656 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1145 1222 3053 3453 3669 4584 5678 | 0363 1309 2490 3927 4384 4917 5503 |
| 6451 6962 9545 | 6875 8160 9061 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3698 4108 4857 5271 5584 6676 7100 | 1700 2444 3331 4290 4647 4730 8386 |
| 7991 8828 9408 | 9543 9639 9820 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0077 1394 2516 3926 5169 6843 8971 | 0003 1588 2922 4851 6257 7581 9097 |
| 0191 1422 2547 3952 5364 6888 9364 | 0208 1800 3081 4951 6374 7825 9158 |
| 0379 1508 2548 4132 5417 6913 9375 | 0236 1831 3282 5102 6530 7862 9394 |
| 0683 1526 2559 4271 5593 7028 9376 | 0350 1996 3314 5475 6827 7865 9425 |
| 0734 1528 2643 4285 5754 7206 9419 | 0358 2003 3463 5514 6893 7934 9494 |
| 0746 1596 2661 4497 5842 7366 9458 | 0424 2057 3490 5570 6934 8010 9618 |
| 0769 1674 2840 4501 6111 7537 9463 | 0562 2108 3671 5621 6938 8108 9675 |
| 0858 1685 2947 4614 6129 7936 9615 | 0984 2471 3960 5622 7169 8138 9695 |
| 1019 1842 2951 4637 6222 7959 9825 | 1243 2493 3996 5703 7211 8243 9769 |
| 1152 1943 3270 4685 6262 8025 9865 | 1300 2602 4119 5864 7221 8394 9957 |
| 1241 2124 3271 4693 6331 8189 | 1334 2729 4205 6017 7388 8471 |
| 1248 2128 3399 4760 6497 8262 | 1403 2733 4256 6029 7397 8514 |
| 1306 2144 3484 4806 6757 8297 | 1428 2795 4466 6156 7412 8820 |
| 1328 2219 3618 4841 6766 8826 | 1497 2901 4572 6231 7530 8833 |
| 1380 2471 3732 5086 6817 8865 | 1566 2904 4805 6234 7569 8951 |

# విద్యా సంస్థలు జాతికి అంకితం

>> మాట నిలబెట్టుకున్నాం అని ప్రధాని మోడీ వెల్లడించారు. ప్రధాని మోడీ జమ్మూ పర్యటన విజయవంతమైంది. పలు అభివృద్ధి పనులకు శఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలను చేసిన ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదేళ్లుగా ఉన్నత విద్యలో ఉన్నత ప్రమాణాలకు ఎన్డీయే ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. విద్యార్థులకు ఆధునిక శిక్షణ కోసం ఎంత ఖర్చయినా భరించేందుకు సిద్ధమని ప్రకటించారు. 2024కు ముందు జమ్మూకాశ్మీర్‌లో నాలుగు మెడికల్ కాలేజీలు ఉంటే ఇప్పుడు 12 కాలేజీలకు పెంచామన్నారు. దీనితో 500సీట్ల నుంచి 1300సీట్లకు పెరిగాయన్నారు. జమ్మూ కాశ్మీర్‌ను అభివృద్ధిచేసి తీరుతామన్నారు. ఈ పర్య టనలో ఆయన ప్రధానంగా ఆర్టికల్ 370 గురించి మరోసారి ప్రస్తావన తెచ్చారు. ఆ ప్రాంతంలో చోటుచేసుకున్న అభివృద్ధి, వారసత్వ రాజకీయాల గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో మమేకమయ్యారు. అలాగే మౌలానా ఆజాద్ స్టేడియంలో నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. ఆర్టికల్ 370పై ఈ వారంలో ఒక సినిమా విడుదల కానున్నట్లుగా తాను విన్నట్లుగా పేర్కొన్నారు. ఇది మంచి విషయమని ఆయన తెలిపారు. ప్రజలు వాస్తవాలు తెలుసుకునేందుకు ఈ చిత్రం ఉపయుక్తమవుతుం దన్నారు. జమ్మూకాశ్మీర్ అభివృద్ధికి ఆర్టికల్ 370 ప్రధాన అడ్డుగోడగా ఉండేదని అన్నారు. దీనిని బీజేపి తొలగించడంతో ఈ ప్రాంతం అభివృద్ధి దిశలో పయణిస్తుందన్నారు. దాని రద్దు తర్వాతే ఇక్కడి ప్రజల రాజ్యాంగంలో పేర్కొన్న సామాజిక న్యాయాన్ని పొందుతున్నారని అన్నారు. వారసత్వ రాజకీయాలపై ఆయన మండిపడ్డారు.

# జగన్ గుండె గుబులు

>> కొండనో, ఇక్కడున్న రామతీర్థం కొండనో నువ్వు డిసైడ్ చేయి. చంద్రబాబునాయుడు వస్తారు ఇద్దరిలో ఎవరు ముందుంటారో చూద్దాం. ఎవరు ముసలోడో తేలిపోతుందని ఛాలెంజ్ విసిరారు. ఆయన నాడు-నేడు అంటే చాలా మంది ఆశ్చర్యపోయారు. 32 వేల పాఠశాలల్లో పనులు ప్రారంభించి ఆపేశారని, జగన్ ఓ మెంటలోడని...మనం కట్టిన భవనాలు, పాఠశాలకు రంగులేసి ఏదో ఈయన పొడిచినట్టు బిల్డప్ ఇస్తున్నారన్నారు. మన పిల్లలకు విద్య దూరం చేసారని ఆరోపించారు. అన్ని పాఠశాలలు కలిపి మన దగ్గరకు తీసుకువస్తాడంట. 117 జివొ తీసుకువచ్చి ఉపాధ్యాయులకు పోస్టులు ఇచ్చే పరిస్థితి లేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత స్కూల్స్ డ్రాపౌట్స్‌లో దక్షిణ భారతదేశంలోనే మన రా ష్ట్రం ఒకటో స్థానంలో ఉంది. భారతదేశంలో 12.6 శాతం ఉంటే ఎపిలో 16.3 శాతంఉందన్నారు. గతేడాదిలో లక్షా 73 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లకుండా ఆగిపోయారు. ఆనాడు చంద్రబాబు ముఖ ్యమంత్రిగా ఉన్నప్పుడు పాఠశాలలు కట్టారు. ప్రహరీగోడలు నిర్మించారు, మరుగుదొడ్లుకట్టారు. ఏకంగా డిజిటల్ క్లాస్ రూమ్‌లు కూడా తీసుకువచ్చారు. మేం వస్తే 117జిఒ రద్దుచేసి, విద్యను ప్రతి గడపకు తీసుకువెళ్తాం. అన్న ఎన్టీఆర్, చంద్రబాబుకలిసి లక్షా 75 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీచేసాం. టిడిపి-జనసేన ప్రభుత్వంలో పెండింగ్ పోస్టులన్నీ డిఎస్సీ ద్వారా భర్తీచేస్తామన్నారు.

# మళ్లీ సొంత గూటికి ఆళ్ల

>> కలిగించింది. వ్యక్తిగత కారణాలతో తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెలువరించారు. సిఎం జగన్ తాను ఆశించిన రీతిలో మంగళగిరి అభివృద్ధికి నిధులు ఇవ్వలేని ఆవేదన వ్యక్తం చేసారు. అనంతర పరిణామాల్లో షర్మిల తన కుమారుని వివాహ నిశ్చితార్థానికి తన అన్న సిఎం జగన్ శుభలేఖ ఇవ్వడానికి వచ్చారు. ఆమె వెంట ఆళ్ల సిఎం జగన్ దగ్గరకు వెళ్లారు. అనంతర పరిణామాల్లో షర్మిల నేతృత్వంలో కాంగ్రెస్‌లో చేరారు. ఎందుకనో నెల తిరిగి, తిరిగక ముందే ఆర్కే మళ్లీ తన సొంత గూటికి చేరుకున్నారు. ఆయన పార్టీకి చెందిన ఎంపీ అయోధ్యరెడ్డి తదితరులతో కలిసి సిఎం జగన్‌ను కలిసారు. సిఎం జగన్‌ను కలిసిన తరువాత ఆళ్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో బిసి అభ్యర్ధిని పార్టీ నిలబడెతుందన్నారు. ఆ అభ్యర్ధి విజయానికి శక్తివంచనలేకుండా కృషి చేస్తానన్నారు. నారా లోకేష్‌కు రెండవసారి పరాజయం తప్పదన్నారు. అనుకోని కారణాలు, ఇతరంశాలతో తాను రెండునెలలు పార్టీకి దూరంగా ఉన్నానన్నారు. తనకు వైఎస్ కుటుంబం అంటే అభిమానం అన్నారు. వైఎస్ జగన్ మాత్రమే ముఖ్యమంత్రిగా పేద ప్రజలందరికి న్యాయం చేస్తానన్నారు. అప్పటికి, ఎప్పటికి సిఎం జగన్ తన పట్ల చూపిస్తున్న ఆదరణ మరువలేనిదన్నారు. తాను ఆయనతోనే ఇక ఉంటానన్నారు. ఎపిలో జగన్ తిరిగి సిఎం కావడం ఖాయమన్నారు. వచ్చే ఎన్నికల్లో వైనాట్ 175, వైనాట్ 25 ఎంపీ అనే రీతిలో తమ పార్టీ విజయం సాధిస్తుందన్నారు.

## వారం - వర్జ్యం

తేది: 21-02-2024, బుధవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం
ద్వాదశి ఉ 11:28 , పునర్వసు మ 2:17
వ,రా 11:05 -12:51,
దు:మ 12:06 - 12:53,
శుభసమయం –
రాహుకాలం - మ .12:00-1:30 వరకు

## వార్తాఫలం

**మేషం:** క్రయ విక్రయాల్లో లాభాలు కాంట్రాక్టులు పొడిగింపు సఫలం.

**వృషభ:** చర్చలు సఫలీకృతం. అవసరాలకు ధనం అందుతుంది.

**మిథునం:** సోదరుల నుండి కీలక సమాచారం అందుతుంది. క్రయ జయం.

**కర్కాటకం:** మానసిక ప్రశాంత దూరం అవుతుంది ఆలోచనలు వేధిస్తాయి.

**సింహం:** నూతన ప్రణాళికలు ఫలిస్తాయి. ప్రేమ వివాహాలు కుదురుతాయి.

**కన్య:** ఆరోగ్య విషయం లో మెలకువలు అవసరం. కొత్త స్నేహాలు.

**తుల :** కోర్టు వ్యవహారాలు అనుకూలం, ఆస్తి లాభం. రాజకీయ పైరవీలు లభిస్తాయి.

**వృశ్చికం:** అధికారులతో జాగ్రత్త. చర్చలు సఫలం.

**ధనుస్సు:** ప్రయాణాలు కలిసి వస్తాయి. బంధువులతో ఆనందంగా గడుపుతారు.

**మకరం :** నూతన ప్రణాళికలుతో లాభాలు పొందుతారు. వస్త్ర లాభం

**కుంభం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచన మంచిది. సంతాన పురోగతి.

**మీనం :** కార్య జయం. కొత్త విద్య అవకాశాలు లభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కొం, హైదరాబాద్



# దక్షిణ కైలాసంలో కన్నుల పండువగా భీష్మఏకాదశి

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** దక్షిణకైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో మంగళవారం అంగరగ వైభవంగా భక్తి శ్రద్దలతో భీష్మఏకాదశి పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలోని అలంకార మండపంలో రాజేష్,సూరి గురుకుల్స్ స్వామి అమ్మవార్లతో పాటు వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామని అందంగా ఆలంకరించారు. అక్కడ ఇఒ నాగేశ్వరరావులు పూజలు జరిపి గ్రామోత్సవానికి శ్రీకారం చుట్టారు. స్వామి అమ్మవార్లను పాతాళ వినాయకుని ఆలయం ఎదురుగా ఉన్న గోపురం నుంచి రాజగోపురం ద్వారా ఆలంకార మండపం వద్దకు చేర్చారు. అక్కడ సప్పరాలపై ప్రతిష్టించి ఉభయదారులు వెంటరాగా ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మేళ తాళాలు మంగళవాయిద్యాలతో స్వామి అమ్మవార్లను కన్నుల పండువగా భక్తులు దర్శించుకుంటుండగా గ్రామోత్సవం నిర్వహించారు. తేరువీధిలోని అభిషేక గురుకుల్ డాక్టర్ స్వామినాధన్, ఎస్ఎంకె పరశురాం (అచ్చితా) గురుకుల్ చే హారతులందించారు. అక్కడే గల షణ్ముఖ స్వామి ఆలయం వద్ద హారతులిస్తూ ఊరేగింపు సాగింది. నెహ్రూవీధి, సినిమావీధి, బాబూ అగ్రహారం కోనేరు వద్ద నుంచి స్వామి అమ్మవార్లను విజ్ఞాన గిరి వద్దకు చేర్చారు.అక్కడ ఉదయం నుంచి సాయంత్రం వరకు చుట్టుపక్కల ప్రజల హారతులందుకున్న స్వామి అమ్మవార్లను తరువాత ఆలయానికి చేర్చారు.

**ఏడాదిలో ఒక్కరోజూ . . . భీష్మఏకాదశి నాడు :** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ప్రతి ఉత్సవానికి ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. నెల నెలా ఒక ఉత్సవంతో పాటు ప్రతి పౌర్ణమికి అలయం లోపల ఉయ్యాల సేవ, అలాగే అమావాస్యకు గ్రామోత్సవం నిర్వహించటమే కాకుండా భక్తుల సౌకర్యార్థం నంది సేవను ఏర్పాటు చేశారు. ఇక ఏడాదిలో ఒక్కరోజే లోబావి ఉత్సవం , వైష్ణవ కోనేరులో తెప్పోత్సవం నిర్వహించటం ఆనవాయితి. అలాగే భీష్మఏకాదశి నాడు విజ్ఞానగిరి వద్దకు స్వామిఅ మ్మవార్లను చేర్చి అక్కడ పూజలు, హాజతులిచ్చి చుట్టుపక్కల ప్రజలకు దర్శన భాగ్యం కల్పించటం జరుగుతుంది.ఈ నేపథ్యంలో మంగళవారం స్వామి అమ్మవార్లను ఇక్కడకు చేర్చి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇక్కడ చక్కటి ఏర్పాట్లను చేపట్టారు.ఆర్జి నుంచి మామిడి తోరణాలు, పూల అలంకరణలతో ముస్తాబు చేశారు. నిత్యకళ్యాణం పచ్చతోరణంలా ముస్తాబు చేశారు. ఇక్కడ పండగ వాతావారణం కల్పించారు.సగం పట్టణం భక్తి భావంతో మోకరిల్లి పూజలు జరుపుకున్నారు. ఉత్సవంతో పాటు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, దఫేదార్ రాజా తదితరులు వెంటరాగా ఉత్సవం సాగింది.

# కృష్ణాబోర్డు పరిధిపై విచారణ ఏప్రిల్ 30కి వాయిదా

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా నదీ యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ) పరిధి అంశంపై ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.ఈ పిటిషన్‌పై మంగళవారం సుప్రీం కోర్టు విచారణ జరిపింది.విద్యుత్తు కేంద్రాలను కెఆర్ఎంబీ పరిధిలోకి తీసుకుని రావాలని ఏపీ ప్రభుత్వం తన పిటిషన్‌లో కీలకంగా ప్రస్తావించింది.ఈ అంశాలపూ వచ్చే ఏప్రిల్ 30న తుది వాదనలు వింటామని కేసు విచారణను చేపట్టిన సుప్రీం కోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది.ఈ కేసులో కేఆర్ఎంబీ వ్యవహరించిన విధానాలు,విద్యుత్తు కేంద్రాలకు సంబంధించిన మార్గనిర్దేశకాలు, నిర్లక్ష్యదోరణిని ఏపీ సుప్రీం కోర్టులో సూటిగా ప్రస్తావించింది.ఏపీ ప్రభుత్వ న్యాయవాదులు పలు అంశాల్లో కెఆర్ఎంబీ పొంతనలేని రీతిలో వ్యవహరించిందని అభియోగించింది,అయితే ఏపీ వాదనలకు ప్రతి వాదనలు చేయలేని పరిస్దితుల్లో సుదీర్ఘ వాదనలు కోసం విచారణ వాయిదా వేయాలని తెలంగాణా ప్రభుత్వ తరపు న్యాయవాది కోరారు.దీనిపై ఏపీ ప్రభుత్వ న్యాయవాది తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసారు,తెలంగాణా వాదనలు వినేందుకు సిద్దంగా ఉన్నామన్నారు.ప్రతివాదనలు సిద్ద మన్నారు. రెండు ప్రభుత్వాల న్యాయవాదుల వాదనలు విన్న తరువాత విచారణను సుప్రీం కోర్టు ధర్మాపరం వాయిదా వేసింది.



## నూజివీడు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జిగా కొలుసు పార్థసారధి

**అమరావతి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఏలూరు పార్లమెంట్, నూజివీడు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జిగా కొలుసు పార్థసారథిని నియమించటమైందని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటనలో తెలిపారు.

# తిరుమల సమాచారం

## విష్ణుసహస్రనామ అఖండపారాయణం




**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** భీష్మ ఏకాదశి పర్వదినాన మంగళవారం ఉదయం తిరుమల నాదనీరాజనం వేదికపై విష్ణుసహస్ర నామ స్తోత్ర అఖండ పారాయణం చేపట్టారు. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు విష్ణుసహస్రనామస్తోత్రం 108 శ్లోకాలను మూడుదఫాలు పారాయణం చేశారు. లోక కల్యాణం కోసం తిరుమలలో విష్ణుసహస్రనామ స్తోత్రాన్ని టిటిడి వేదపండితులు పారాయణం చేస్తున్నారు. మంగళవారం అఖండపారాయణం లో భాగంగా తిరుమల వేదవిజ్ఞాన పీఠం ఆచార్యులు కోగంటి రామానుజాచార్యులు, మారుతి, అనంతగోపాలకృష్ణ అఖండ పారాయణం చేశారు. మొదట శ్రీగురు ప్రార్థనతో సంకల్పం చెప్పారు. భీష్మాచార్యులు విష్ణుసహస్రనామాన్ని ధర్మరాజుకు వివరించగా మహావిష్ణువు ఆమోదించారని, ఈ పారాయణం వల్ల విశేష ఫలితాలు సిద్దిస్తాయని పురాణాల ఐతిహ్యం. టిటిడి అన్నమాచార్యప్రాజెక్టు కళాకారులు వందే కృష్ణం నామోచ్చరణ చేశారు.

## రూ.43లక్షలు టిటిడి ట్రస్టులకు విరాళాలు



**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానమ్ నిర్వహిస్తున్న పలు ట్రస్టులు, పథకాలకు దాతలైన భక్తులు విరాళాలు అందిస్తున్నారు. మంగళవారం కర్నాటక బెంగుళూరుకు చెందిన యాక్సిస్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వ్యవస్థాపకుడు వర్ధమాన్‌జైన్ టిటిడి ట్రస్టులకు 43లక్షలు రూపాయలు విరాళాల డిడిలను టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. ఉదయం తిరుమల ఆలయంలోని రంగనాయకుల మండపంలో అందించిన డిడిలలో ఎస్వీఅన్నప్రసాదం ట్రస్టుకు 33.33లక్షలు రూపాయలు, ఎస్వీబిసి ట్రస్ట్‌కు 10.11లక్షలు రూపాయలు వినియోగించాలని కోరారు.

## మార్చి 8నుండి జూబ్లీహిల్స్ వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు



**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణారాష్ట్రం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో మార్చి 8వతేదీ నుండి 16వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు మార్చి 7వతేదీ సాయంత్రం అంకురార్పణతో మొదలవుతాయి. తొమ్మిదిరోజులపాటు అంగరంగవైభవంగా జూబ్లీహిల్స్‌లోని స్వామివారి ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాల్లో ఉదయం 8గంటల నుండి 9గంటల వరకు, రాత్రి 8గంటల నుండి 9 గంటల వరకు వాహనసేవలు నిర్వహిస్తారు. మార్చి 17వతేదీ సాయంత్రం 3గంటల నుండి 5గంటల వరకు పుష్పయాగం జరిపిస్తారు. వార్షిక బ్రహ్మోత్సవాలలో వాహనసేవలు జరిగే వివరాలు... మార్చి 8వతేదీ శుక్రవారం సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి పెద్దశేష వాహనం, మార్చి 09 వతేదీ శనివారం ఉదయం చిన్నశేషవాహనం, రాత్రి హంస వాహనం,10 వతేదీ ఆదివారం ఉదయం సింహ వాహనం ,రాత్రిముత్యపు పందిరి వాహనం, 11న సోమవారం ఉదయం కల్పవృక్షవాహనం ,రాత్రి సర్వభూపాలవాహనం,12న మంగళవారం ఉదయం (పల్లకీఉత్సవం) మోహనీ అవతారం, రాత్రి గరుడసేవ , 13న బుధవారం ఉదయం హనుమంత వాహనం, రాత్రి గజవాహనం,14 గురువారం ఉదయం సూర్యప్రభవాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం, 15 శుక్రవారం ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వవాహనం, 16న శనివారం ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తి అవుతాయి. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, జూబ్లీహిల్స్ ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు బ్రహ్మోత్సవాల గోడపత్రికలను ఆవిష్కరించారు.

## తెలంగాణ ప్రజల విశ్వాసాన్ని చూరగొనేలా పాలన

### అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తాం - తెలంగాణ మంత్రి పొంగులేటి



**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణారాష్ట్ర ప్రజలు నమ్మకంతో కాంగ్రెస్‌పార్టీని గెలిపించి అధికారం ఇచ్చారని, వారి విశ్వాసాన్ని చూరగొనేలా ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందని తెలంగాణా మంత్రి పొంగులేటి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. తెలంగాణారాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నామని, అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ,మంత్రులు ప్రజల సంక్షేమాన్ని ఆకాంక్షించి మంచి పరిపాలన సాగిస్తామన్నారు. ప్రజలు ఇచ్చిన మంచి నిర్ణయాన్ని వారికి అన్ని విధాలా ఆదుకునేలా అభివృద్ధి చేయడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. తెలంగాణా రాష్ట్రప్రజలతో బాటు తెలుగుప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, అందరికీ శ్రీవారి ఆశీస్సులు కలగాలని వేడుకున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు.కుటుంబసభ్యులతో కలసి మంగళవారం ఉదయం తిరుమలకు వచ్చిన ఆయన విఐపి బ్రేక్ దర్శనంలో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## నంది గోశాలను సందర్శించిన భువనేశ్వరి

**అమరావతి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి మంగళవారంఉదయం కర్ణాటక రాష్ట్రం, కోలార్ జిల్లా బేటరాయణహళ్లి గ్రామంలోని నంది గోశాలను సందర్శించారు.. ఈసందర్భంగా గోమాతలకు పూజలు చేశారు.. గోసేవ అనంతరం, గోశాల నిర్వహణపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.. గోమాతలకు అందుతున్న ఆహారం, సౌకర్యాలపై ఆరా తీశారు.. ఈసందర్భంగా గోశాల నిర్వాహకులను భువనేశ్వరి అభినందించారు.

# కుటుంబకలహాలతో విజయవాడ భక్తుడు ఆత్మహత్యాప్రయత్నం

### - సకాలంలో స్పందించిన తిరుమల సిఐ సత్యనారాయణ

**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** తమ కష్టాలు స్వామితో మొరపెట్టుకుని సంతోషజీవితం గడుపుదామని వచ్చిన ఓ భక్త బృందంలోని దంపతులు చివరకు స్వామివారి చెంత విబేధాలతో, భర్త ఆత్మహత్యాప్రయత్నానికి పాల్పడేందుకు సిద్దమయ్యాడు. అయితే విషయం తెలుసుకున్న తిరుమల 2టౌన్ సిఐ ఎ.సత్యనారాయణ తమ సిబ్బందితో సకాలంలో అక్కడకు చేరుకుని ఈ ప్రయత్నాన్ని అడ్డుకుని కాపాడారు. వివరాలిలా....విజయవాడకు చెందిన సాయిహర్ష(32) కుటుంబసభ్యులతో కలసి సోమవారం ఉదయం తిరుమలకు వచ్చాడు. తిరుమలలో సప్తగిరి రెస్ట్‌హౌస్‌లో గదిని తీసుకున్నారు. రాత్రి కుటుంబసభ్యులతో కలసి ఏడుకొండలవాని దర్శనం చేసుకున్నారు. తిరిగి గదికి వచ్చారు. ఆ సమయంలో భార్యభర్తల మధ్య చిన్నపాటి విషయంగా ఘర్షణలు చోటుచేసుకున్నాయి. అదే సమయంలో అతని భార్య గదినుండి వెళ్ళిపోయింది. దీంతో మనస్థాపం చెందిన హర్ష జీవితంపై విరక్తితో కాలినడకదారిలో తిరుపతికి చేరుకునేందుకు బయలుదేరాడు. తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో అవ్వాచారికోన వద్దకు చేరుకున్నాడు.అప్పటికీ భార్య ఆచూకీ సమాచారం లేకపోవడంతో ఇక జీవితం వద్దని నిర్ణయించుకుని లోయలో దూకి ఆత్మహత్యా ప్రయత్నానికి ప్రయత్నించాడు. దానికంటే ముందుగా అక్కడ ఉన్న టిటిడి సూచనల బోర్డుల్లోని తిరుమల 2 టౌన్ సిఐ సత్యనారాయణ ఫోన్‌నంబర్‌కు విషయం చెప్పాడు. లోయలో దూకేస్తున్నానని చెప్పడంతో వెంటనే అప్రమత్తమైన సిఐ సత్యనారాయణ సమాచారాన్ని సిబ్బందికి, విజిలెన్స్ సిబ్బందికి అందజేసి విజయవాడ వ్యక్తి ఆత్మహత్యా ప్రయత్నాన్ని అడ్డుకోగలిగారు. అవ్వాచారి కోన వద్దకు చేరుకున్న పోలీసులు హర్షను పట్టుకుని తిరుమలకు తీసుకెళ్ళారు. అక్కడ అతని కుటుంబసభ్యులకు అప్పగించడంతో పోలీసుల సమయస్ఫూర్తిని, కుమారుడి ఆత్మహత్యా ప్రయత్నాన్ని అడ్డుకోవడంతో ఒకింత ఆనందం వ్యక్తం చేశారు.

# మతతత్వ రాజకీయాలకు పెట్టింది పేరు జగన్‌రెడ్డి

### - సిటిజన్‌షిప్ ఎమెండ్‌మెంట్ యాక్ట్‌కు బేషరుతుగా పార్లమెంట్‌లో మద్దతు పలికింది నిజం కాదా?

### -ఎన్నికల వేళ మైనారిటీల ఓట్లకోసం మతతత్వ పార్టీలంటూ జగన్నాటకాలు -'మండలి' మాజీ చైర్మన్ ఎం.ఏ.షరీఫ్ ధ్వజం




**అమరావతి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** సెక్యులర్ భావాలకు వ్యతిరేకంగా ఉన్న బిల్లులకు పార్లమెంట్‌లో సపోర్టు చేశామని విజయసాయిరెడ్డి మాట్లాడటం అబద్ధమని, మతతత్వ పార్టీతో పొత్తు పెట్టుకునేది లేదని, టిడిపిని నమ్మొద్దు అని విజయసాయిరెడ్డి మాట్లాడటం అందని ద్రాక్ష పుల్లన అన్న చందంగా ఉందని శాసన మండలి మాజీ చైర్మన్ ఎం.ఏ.షరీఫ్ అన్నారు.. భాజపాతో పొత్తు కోసం జగన్ చేయని ప్రయత్నం లేదన్నారు. అవినీతి నేరాల్లో పీకల్లోతు కూరుకుపోయిన వైకపాతో పొత్తుఉ భాజపాతో సహా అన్ని పార్టీలు విముఖత చూపుతున్నాయనేది నిజం అని అన్నారు.. భాజపా ఏ బిల్లు ప్రవేశపెట్టినా వ్యతిరేకించమని సాక్షాత్తూ విజయసాయిరెడ్డి 2019 డిసెంబర్20న పార్లమెంట్‌లో వ్యాఖ్యలు చేశారని షరీఫ్ గుర్తు చేశారు. గడచిన అయదేళ్లలో భాజపా ప్రవేశ పెట్టిన అన్ని బిల్లులను జగన్‌రెడ్డి సమర్థించారని అన్నారు.. ఎన్డీఏ ప్రభుత్వం మైనారిటీలకు వ్యతిరేకంగా సిఏఏ (జాతీయ పౌరసత్వ సవరణ) బిల్లు ప్రవేశపెట్టినపుడు ముస్లింల మనోభావాలను పట్టించుకోకుండా స్వార్థప్రయోజనాల కోసం విప్ జారీ చేసి మరీ బేషరతుగా మద్దతు తెలిపారని అన్నారు.. ఎన్నికల సమయంలో మైనారిటీల ఓట్ల కోసం మతతత్వ పార్టీలంటూ జగన్నాటకాలకు తెర తీస్తున్నారని షరీఫ్ ధ్వజమెత్తారు. గడచిన అయిదేళ్లుగా రాష్ట్రంలో మైనారిటీలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని, మైనారిటీ సబ్‌ప్లాన్‌ను నీరుగార్చారని అన్నారు. షాదీతోఫా పథకానిన అటకెక్కించారని ధ్వజమెత్తారు. రంజాన్ తోఫాను రద్దుచేశారని ఆయన గురుచేశారు. హజ్ హౌస్‌ల నిర్మాణాలను నిలిపివేశారని అన్నారు. మసీదుల, షాదీఖానాలకు నిధులు విడుదల చేయలేదన్నారు మైనారిటీలపై దాడులు పెరిగిపోయాయని తెలిపారు.. వైకాపా నాయకుల ఒత్తిడితో నంద్యాల అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకునేలా చేశారని అన్నారు. చిత్తూరు జిల్లా పలమనేరులో పదవతరగతి చదువుతున్న మిస్బా ఆత్మహత్య చేసుకునేలా ఒత్తిడి తెచ్చారన్నారు. లౌకిక విధానంలో మత సామరస్యం, శాంతియుత సోదర భావంతో కూడుకున్న కుల ాలకు, మతాలకు అతీతంగా శాంతిని కాపాడింది తెలుగుదేశం పార్టీనే అని, 1983కు ముందు మత ఘర్షణలుకు మారుపేరుగా నిలిచిన హైదరాబాద్ పాతబస్తీలో శాంతియుత వాతా వరణం నెలకొల్పి, మతసామరస్యాన్ని కాపాడిన చరిత్ర తెలుగుదేశం పార్టీదే అని షరీఫ్ పేర్కొన్నారు.

## టిడిపికి గుడ్‌బై చెప్పిన మాజీ ఎమ్మెల్యే ముద్రబోయిన

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** ఒకప్పుడు ఉమ్మడి కృష్ణాజిల్లాలో టీడీపీకి బలమైన బీసీ నాయకుడిగా ఉన్న మాజీ ఎంఎల్ఏ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ఆ పార్టీకి గుడ్‌బై చెప్పేసారు.మాజీ ఎంఎల్ఏకు రాజకీయాల్లో మంచిపట్టే ఉంది.ఆయన స్వతంత్ర అభ్యర్థిగాను తన సత్తా చాపిన పరిస్థితులున్నాయి.దీర్ఘకాలికంగా ఆయన టీడీపీని నమ్ముకున్నారు.ఆయన నిన్న.మొన్నటి వరకు టీడీపీ ఇన్‌చార్జ్‌గా ఉన్న నూజీవీడు నియోజకవర్గం ప్రస్తుతం ఏలూరు జిల్లా పరిదిలో ఉంది.ఈ నియోజకవర్గం నుంచి ఎంఎల్ఏగా పోటీ చేసేందుకు ముద్దరబోయిన పూర్వరంగం సిద్ధం చేసుకున్నారు.ఈ క్రమంలో వైకాంగ్రెస్‌కు చెందిన కృష్ణాజిల్లా పెనమలూరు ఎంఎల్ఏ కొలసు పార్ధసారధి టీడీపీలో చేరారు.దాంతో ఆయనను ఇక్కడి టీడీపీ ఇన్‌చార్జ్‌గా నియమించింది టీడీపీ అధిష్టానం,అప్పటికే టీడీపీ అదిష్టానంపై గుర్రుగా ఉన్న ముద్దరబోయిన టీడీపీని వదిలిపెట్టాలని నిర్ణయించుకున్నారు.ఆయన ఇప్పటికే సీఎంవో కార్యాలయానికి వెళ్ళి సీఎం జగన్‌ను కలిసినట్లు ప్రచారం జరుగుతుంది .ఆయన ఒక్కటి ,రెండు రోజుల్లో టీడీపీని వీడి సీఎం జగన్ సమక్షంలో వైకాంగ్రెస్‌లో చేరే అవకాశాలు ఉన్నాయంటున్నారు. నూజీవీడు సిట్టింగ్ ఎంఎల్ఏకే వైకాంగ్రెస్ టిక్కెట్టును తిరిగి ఇచ్చే పక్షంలో ముద్దరబోయినను కృష్ణాజిల్లాలో మరో నియోజకవర్గానికి పంపుతామని వైకాంగ్రెస్ అధిష్టానం వాగ్దానం చేసినట్లు సమాచారం, టీడీపీకి రాజీనామా చేసిన విషయాన్ని ముద్రబోయిన మీడియాకు ధృవీకరించారు. రాజీనామా లేఖను ప్రదర్శించారు.

# భక్తుల రద్దీ క్రమబద్ధీకరణ, భద్రత చర్యలు భేష్

### -టిటిడిపై హోం వ్యవహారాల పార్లమెంటరీ కమిటీ ప్రశంసలు



**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం దేశం నలుమూలల నుండి విచ్చేస్తున్న భక్తులకు టిటిడి కల్పిస్తున్న సౌకర్యాలు, సదుపాయాలు భేష్‌గా ఉన్నాయని భారత హోం వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ అభినందించింది. తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు స్వామివారి దర్శనంతో బాటు అన్నప్రసాదాలు, వసతి కోసం గదుల కేటాయింపు, భద్రత తదితర అంశాలపై టిటిడి అనుసరిస్తున్న విధానం బావుందని ప్రశంసించారు. హోం వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ బ్రిజ్‌లాల్, కమిటీ సభ్యులు బిప్లవ్‌కుమార్‌దేవ్, నీరజ్‌శేఖర్, దిలీఫ్‌ఘోష్, దులాల్‌చంద్రగోస్వామి, రాజా అమరేశ్వర్‌నాయక్, డాక్టర్ సత్యపాల్‌సింగ్, డాక్టర్ నిషికాంత్‌దూబే, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుపతి జిల్లా సంయుక్తకలెక్టర్ శుభంబన్సల్, జిల్లా ఎస్‌పి మల్లికా గార్గ్,ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, విఎస్ఒ నందకిశోర్ తదితరులతో కలసి మంగళవారం మధ్యాహ్నం తిరుమల అన్నమయ్యభవనంలో సమీక్షించారు. శ్రీవారి దర్శనానికి దేశం నలుమూలల నుండి విచ్చేస్తున్న భక్తులకు నిత్యం కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. తిరుమలకు వస్తున్న యాత్రికులను దృష్టిలో ఉంచుకుని పర్యావరణ పరిరక్షణతోబాటు భక్తుల రద్దీ క్రమబద్దీకరణ చర్యలు, విపత్తుల నిర్వహణ ప్రణాళికలను ప్రశంసించారు. అనంతరం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి టిటిడి ఆవిర్భావం నుండి చేపడుతున్న వివిధ సామాజిక, ధార్మిక, సంక్షేమ కార్యకలాపాలను 40నిమిషాలు ఆడియో విజువల్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

## తెలుగు రాష్ట్రాల్లో రైల్వే అదనపు డిఆర్‌ఎంలకు స్థాన చలనం

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో పనిచేస్తున్న అదనపు డిఆర్‌ఎంలకు స్థాన చలనం కల్పిస్తూ సంబంధిత ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గుంతకల్లు ఆపరేషన్స్ అదనపు డిఆర్‌ఎంగా పని చేస్తున్న కె.సూర్యనారాయణను జోనల్ ప్రధాన కేంద్రంలో ప్లానింగ్, డిజైనింగ్ విభాగం చీఫ్ ఇంజినీరింగ్‌గా నియమించారు. ప్రస్తుతం ఇక్కడ మౌలిక సదుపాయాల కల్పన విభాగం అదనపు డిఆర్‌ఎంగా పని చేస్తున్న యు.సుధాకర్‌ను గుంతకల్లులోనే పూర్తిస్థాయిలో అదనపు డిఆర్‌ఎంగా సర్దుబాటు చేశారు. అలాగే హైదరాబాద్ ఆపరేషన్స్ విభాగం అదనపు డిఆర్‌ఎంగా పని చేస్తున్న యం.కోటేశ్వరరావును అదే డివిజన్‌లో అదనపు డిఆర్‌ఎంగాను, అక్కడ మౌలిక సదుపాయాల కల్పన విభాగం అదనపు డిఆర్‌ఎంగా పని చేస్తున్న యస్.ఆదీల్ ఉర్ రహీమాన్‌ను హైదరాబాద్ పూర్తి స్థాయి అదనపు డిఆర్‌ఎంగాను,

గుంటూరు డివిజన్‌లో మౌలిక సదుపాయాల కల్పన అదనపు డిఆర్‌ఎంగా పని చేస్తున్న ఆర్.శ్రీనివాస్‌ను సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వేకు బదిలీ చేశారు. గుంటూరు డివిజనల్‌లో ఆపరేషన్స్ విభాగం అదనపు డిఆర్‌ఎంగా పని చేస్తున్న కె.సైమన్‌ను అక్కడే పూర్తి స్థాయిలో అదనపు డిఆర్‌ఎంగా నియమించారు.

## సెకండరీ హెల్త్ డైరెక్టరేట్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టు డాక్టర్ల నియామకం

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** సెకండరీ హెల్త్ డైరెక్టరేట్(గతంలో ఎపీవీవీపీ) పరిధిలో 185 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టు డాక్టర్ల నియామకానికి ఈ నెల28, మార్చి 1వ తేదిలో వాకిన్ రిక్రూట్‌మెంట్‌ను నిర్వహించనున్నట్లు వైద్యసర్వీసుల నియామక సంస్థ సభ్య,కార్యదర్శి ఎం శ్రీనివాపరావు మంగళవారం మీడియాకు వెల్లడించారు.ఈ నెల 21,23,26 తేదిల్లో నిర్వహించాల్సిన ఈ వాకిన్ రిక్రూట్మెంట్‌ను అనివార్య కారణాలతో ఈ నెల 28,మార్చి1 నిర్వహిస్తున్నామన్నారు. రెగ్యూలర్ కాంట్రాక్ట్ కోటేషన్ పద్దతిలో పోస్టుల్ని భర్తీ చేస్తామన్నారు.ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు తాడేపల్లిలోని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ భవనంలో నిర్వహిస్తామన్నారు.ఈ నెల 21,23.26 తేదీల్లో నిర్వహించాలనుకున్న వాకిన్ రిక్రూట్‌మెంట్‌కు బదులు 28, మార్చి1 తేదీల్లో నిర్వహిస్తామన్నారు. అనివార్య కారణాల వల్ల వాకిన్ రిక్రూట్‌మెంట్ తేదీల్ని రీషెడ్యూల్ చేయాల్సి వచ్చిందన్నారు.జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ,, డెర్మటాలజీ, ఆర్థోపెడిక్స్ ,రేడియాలజీ, ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగాలకు ఈ నెల 28న,గైనకాలజీ, పిడియాట్రిక్స్, ఎనస్టీసియా, ఇఎన్‌టీ,అప్తాల్మరాజీ, పథాలజీ విభాగాలకు వాకిన్ రిక్రూట్మెంట్ ఉంటుందన్నారు.

# డిఎస్సీలో ఎస్జీటి పోస్టులపై నేడు హైకోర్టులో విచారణ

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్త ప్రతినిధి:** డీఎస్సీలో ఎస్జీటీ పోస్టులకు బీఇడీ అభ్యర్థుల అనుమతించడంపై ఏపీ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది.ఎస్జీటీ పోస్టులకు బీఎడ్ అభ్యర్థులను అనుమతించడం సుప్రీం కోర్టు నిబంధనలకు విరుద్ధమని ఈ కేసులో పిటీషనర్ బొల్లా సురేష్,మరి కొందరు దాఖలు చేసిన పిటిషనర్లు తమ న్యాయవాదుల ద్వారా హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం వల్ల డీఎడ్ అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతున్నారని కోర్టుకు తెలిపారు. ఎన్‌సీఈటీ నిబంధనలకు ఇది పూర్తి వ్యతిరేకమన్నారు.ఈ వాస్తవాన్ని పక్కన పెట్టి రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌సీఈటీ నిబంధనల పట్టించుకోకుండా ఉపాధ్యాయ ఖాళీల భర్తీ ప్రక్రియ చేపట్టిందన్నారు.ఎస్జీటీ అభ్యర్థులు తక్కువగా ఉన్న కారణంగానే బీఈడీ అభ్యర్థులను అనుమతించాల్సి వస్తోందని ప్రభుత్వ తరపున అడ్వోకేట్ జనరల్ శ్రీరామ్ వాదనలు విన్పించారు.అర్హత సాధించిన బీయిడీ అభ్యర్థులు రెండేళ్ళ బ్రిడ్జి కోర్సు చేసిన తరువాతే ,బోధనకు అనుమతిస్తామన్నారు. సుప్రీం కోర్టు నిబంధనలకు వ్యతిరేకంగా నోటిఫికేషన్ ఎలా ఇస్తారు,బ్రిడ్జి కోర్సుకు చట్టబద్ధ ఏముందని ఏజీని న్యాయస్దానం ప్రశ్నించింది.ఈ కేసులో నోటిఫికేషన్ నిలుపుదల ఉత్తర్వులు ఇచ్చేందుకు ఉన్న అవకాశాలను వినియోగించుకోమంటారా ? అని ధర్మాసనం ప్రశ్నించింది,ఈ అంశంపై ,ప్రభుత్వ వివరణ తీసుకునేందుకు ఒక్క రోజు సమయం కావాలని ఏజీ కోర్టును అభ్యర్దించారు.దానిపై విచారణకు బుధవారానికి హైకోర్టు వాయిదా వేసింది.

వార్త

మనం సాధించాలి అనుకున్న విషయాలు మర్చిపోవడమే మనం చేసే అతిపెద్ద నేరం.

-పాల్

# తెలుగుకు అన్యాయం చేయొద్దు

తెలుగు భాష విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు కదుపుచించుకుంటే కాళ్లమీద పడ్డట్టుగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లోనే తెలుగు భాషకు జరుగుతున్న అన్యాయం,అందువల్ల సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుంటే ఆవేదన కలగక తప్పదు.తెలుగు ప్రజలప్రతినిధులమని గొప్పలు చెప్పుకుంటున్న నేతలు, మరొకపక్క తెలుగు భాష నిరాదరణకు గురవుతున్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరం.ఎక్కడో ఉన్న పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తెలుగు భాషను గుర్తించింది. ఆ రాష్ట్రంలో తెలుగువారిని భాషాపరమైన మైనార్టీలుగా గుర్తిస్తున్నట్లు ఆ ప్రభుత్వంమూడేళ్ల క్రితమే ప్రకటించి ప్రోత్సహిస్తున్నది.ఇలా చేయడం వెనుక రాజకీయ ప్రయోజనాలున్నాయనే విమర్శల వెనుక తెలుగుభాషకు అలాగుర్తింపు ఇవ్వడం ప్రతితెలుగువారు సంతోషించదగ్గ పరిణామం.దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తేప్రపంచ వ్యాప్తంగా కూడా ఎంతోమంది తెలుగువారు ఉన్నారు. కానీ తెలుగు భాష ప్రాముఖ్యత, మాట్లాడేవారి సంఖ్య రానురాను తగ్గిపోతున్నదేమోననిపిస్తున్నది. దేశ భాషల్లో ప్రథమస్థానం హిందీదే. రెండోస్థానంలో బెంగాల్ ఉంది. 2001లో 8.1శాతం ప్రజలు బెంగాలీ మాట్లాడుతుండగా 2011 నాటికి 8.3శాతానికి చేరి దేశంలో రెండోస్థానాన్ని ప్రకటించుకున్నది. అప్పట్లో 7.19శాతం మంది ప్రజలు మాట్లాడే తెలుగు భాష మూడోస్థానంలో ఉండేది.కానీ 2011నాటికి తెలుగు మాట్లాడేవారి సంఖ్య6.93శాతానికి పడిపోవడంతో మూడోస్థానాన్ని మరాఠిభాష దక్కించుకున్నది. 2001లో 6.99శాతంతో ఉన్న మరాఠి భాష 2011 నాటికి 7.09శాతానికి పెరిగింది. తెలుగు నాలుగో స్థానానికి చేరుకున్నది.ఇక ఇలా ఇతర భాషలు పెరుగుతుంటే తెలుగు మాత్రం తగ్గుతున్నదేమో ననిపిస్తున్నది. తెలుగుభాషకు పుట్టినిల్లు అయిన తెలుగు రాష్ట్రాల్లోనే తెలుగును ఏమాత్రం అమలు చేస్తున్నారో పరిశీలిస్తే నేతల త్రికరణశుద్ధి స్పష్టమవుతుంది. ప్రపంచమే గ్లోబల్ విలేజ్‌గా మారిందని, సాంకేతికంగా ఎంతో అభివృద్ధిచెందుతుంటే తెలుగు, తెలుగు అంటూ పరిమితులు గీసుకుంటే ఎలాఅని ప్రశ్నించేవారున్నారు. అభివృద్ధివైపు పరుగులీడాల్సిందే.అందుకు అనుకూలమైన అవసరమైన భాష నేర్చుకోవచ్చు.అన్యభాషలను ద్వేషించమనిచెప్పడం లేదు. కానీ మాతృభాషపై అభిమానం చంపుకోవడం ఏమాత్రం మంచిదికాదు.మాతృభాషగా విశేషస్థానం కలిగిన తెలుగును బలిపెట్టి మరో భాషకు అగ్రతాంబూలం ఇవ్వడం మాత్రం నిజంగా క్షమించరాని నేరం.తెలుగురాష్ట్రాల్లో ఇదే జరుగుతున్నది. ఇంగ్లీషులో చదివించడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. తెలుగుమాట్లాడే వారిని ప్రభుత్వ కార్యాలయాల్లో సైతంచిన్నచూపు చూడడం పరిపాటి అయింది. కొందరు తెలుగులో తమ భావాలను స్పష్టంగా వ్యక్తం చేయగలిగినా ఆంగ్లం వ్యక్తం చేసే పరిజ్ఞానం లేకపోయినా వచ్చీరాని మాటలతో ప్రయత్నిస్తున్నారేతప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడటానికి నామూషిగాభావించే దురదృష్టపు రోజులు దాపురించాయి. తెలుగుభాష అమలుకు ఎన్నో చట్టాలుచేశారు. మరెన్నో నిబంధనలు విధించారు.వాటి అమలు గూర్చి పట్టించుకోవడం లేదు. పేరుకు అధి కార సంఘాన్ని ఏర్పాటుచేశారు. విభజన తర్వాత రెండురాష్ట్రాల్లోనూ రెండు అధికార భాషాసంఘాలు ఏర్పడ్డాయి. తెలుగు రాష్ట్రాల్లో తెలుగును నిబంధనల ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో అమలుచేయని అధికారులపై చర్యలుతీసుకునే అధికారం కట్టబెట్టలేదు. తెలుగు భాషకు ఎంతో సుదీర్ఘమైన చరిత్రఉంది.క్రీ.పూ.నాటికి తెలుగుభాష ఉన్నట్లు స్పష్టమైన ఆధారాలున్నాయి.క్రీ.పూ 200సంవత్సరాల నుంచి తెలుగు ఉనికినిచాటే శాసనాలు ఎన్నో ఉన్నాయి. కడపజిల్లా కులమల్ల ఎర్రగూడి పాడు వద్ద లభించిన శాసనాలు క్రీ.శ575కు సంబంధించినవి. వీటిని రేనాటి చోళవంశానికి చెందిన రాజుఎరికల్ ముతురాజ్ ధనుంజేయుడు చెక్కించడాన్ని చరిత్ర చెబుతున్నది. అంతకుముందు కూడా శాతవాహనరాజు హాలుడు క్రీ.శ ఒకటో శతాబ్దంలో సేకరించిన గాథాసప్తశదిలో ఎన్నో తెలుగు పదాలు ఉన్నట్లు చరిత్రకారులు వివరిస్తున్నారు. ఏకోణంలో చూసినా తెలుగు భాషకు రెండువేల ఏళ్లకు పైగా చరిత్రఉన్నట్లు వెల్లడవుతున్నది. భారతదేశం నుంచి అరబ్‌లు, అఫ్ఘాన్ లు, ఫ్రెంచ్, డచ్, బ్రిటిష్ తదితర విదేశీయుల ద్వారా అనంతమైన భారతీయ సంపద విదేశాలకు తరలిపోయింది.ఈ సంపదతోపాటు సాహిత్యానికి సంబంధించినఅనేక విషయాలు మరుగునపడిపోయాయి. స్వాతంత్ర్యం వచ్చినతర్వాత కూడా తెలుగుభాషకు సముచిత ప్రాధాన్యత ఇవ్వలేదనే చెప్పొచ్చు.అలాని ఏమీ చేయడంలేదని చెప్పడం లేదు. తెలుగు భాషాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నామని చెప్పుకుంటూనే ఉన్నారు.సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తూనే ఉన్నారు. ప్రపంచ తెలుగు మహా సభల్లో కూడా ఎంతోఘనంగా జరుపుకుంటున్నాం. కానీ తెలుగు రాష్ట్రాల్లో తెలుగు అమలులో జరుగుతున్న నిర్లక్ష్యానికి సామాన్యులు సైతం ఎంతటి ఇబ్బందులకు గురవుతున్నారో పట్టించుకోవడంలేదు. అటు అభివృద్ధి పైన,ఇటు శాంతిభద్రతలపైన ఈ ప్రభావంపడుతుందంటే ఆశ్చర్యం కలగక తప్పదు. పోలీసు స్టేషన్‌ల్లో నమోదు అవుతున్నకేసులు, న్యాయస్థానంలో వాదన ప్రతివాదనలు చివరకు తీర్పులు కూడా ఆంగ్లంలోనే ఉండడంతో బాధితులకు అర్థంకాకఎన్నో కేసులు వీగిపోతున్నాయి. ప్రభుత్వ విభాగాల్లో ఇంగ్లీషువాడడంవల్ల ఎన్నో వైఫల్యాలు జరుగుతున్నాయి. కనీసం ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ తెలుగు అమలుకు చిత్తశుద్ధి తో కృషి చేస్తే సామాన్యులకు ఎంతో మేలు చేసినవారవుతారు.సదస్సులు,ప్రపంచ మహాసభలు అంటూ పెద్దఎత్తున కార్యక్రమాలుచేయడమేకాదు త్రికరణ శుద్ధిగా తెలుగు అమలుకు పాలకులు కృషి చేయాలి.



మనిషి అన్నవాడు ముందు ఆత్మాభిమానం కలిగి ఉండాలి. ఆత్మాభిమానం లేనివాడు అసలు మనిషిగా ఎదగలేడు.

జేన్ పోర్టర్



మాటలకే పరిమితమయ్యే మిత్రుడెవ్వడూ నీ మిత్రుడిగా ఉండలేడు. మానవ సంక్షేమానికి అసలు మూలం పనే.

లియో టాల్‌స్టాయ్

# బీటలు వారుతున్న మాతృభాషా సౌధాలు

**ఆంగ్లభాషావ్యాప్తితో ప్రపంచవ్యాప్తంగా అనేక భాషలు తమ అస్థిత్వాన్ని కోల్పోతున్న మాట వాస్తవం. వివిధ రాష్ట్రాల్లోని ప్రజలు మాట్లాడే భాషలను చులకన చేయడం క్షంతవ్యం కాదు. ఆయా ప్రాంతాల ప్రజల మనోభీష్టానికి అనుగుణంగా వారివారి మాతృభాషలను పరిరక్షించాలి. పాఠశాల స్థాయిలో కొంతవరకైనా మాతృభాషలో విద్యాబోధన కొనసాగాలి. మాతృభాషలు మనుగడ సాగించకపోతే, మన చారిత్రక, సాంఘిక, సాంస్కృతిక వారసత్వ సంపద కూడా పరభాషా పదాల పాదాల క్రింద నలిగిపోక తప్పదు. మాతృభాషల మనుగడ అత్యంత అవశ్యకమనే భావన ఏర్పడింది. ఈ వాస్తవాన్ని ప్రపంచం గుర్తించే సరికి చాలా భాషలు అదృశ్యమైపోయాయి.**



సుంకవల్లి సత్తిరాజు

నాగరికత లేని మానవ ప్రపంచ అస్థిత్వాన్ని, మానవ సంబంధాలకు దూరమైన జీవితాలను, భాషలు లేనిప్రపంచాన్ని ఊహించలేం. వర్ణించలేం. వ్యక్తుల, వ్యవస్థల, దేశాల మధ్య వివిధ ప్రాంతాల ప్రజల మధ్య సంబంధాలు నెలకొల్పడంలో 'భాష' ప్రధాన పాత్ర వహిస్తున్న మాట కాదనలేని సత్యం. గతంలో ప్రస్తుతం జీవిస్తున్న మనం లేము. అయినప్పటికీ గతం మనకు తెలియకుండా పోలేదు. దానికి కారణం గతానికి సంబంధించిన జ్ఞాపకాలను చరిత్ర పుస్తకాల్లో పదిలంగా భద్రపరచుకోవడమే. శతాబ్దాల ప్రపంచ జీవనప్రస్థానంలో చోటు చేసుకున్న అనేక పరిణామాలను,మానవ ప్రపంచం రాతియుగం నుండి ఆధునిక యుగంవరకు సాగించిన సుదీర్ఘ పయనంలో ఎదురైన అనుభవాలను క్రోడీకరించి తరతరాలకు అందించడంలో తోడ్పాటునందించిన భాషల విలువను విస్మరించలేం.భాషల వలనే చరిత్రను గ్రంథస్తం చేసి తరతరాల వారసత్వ సంపదను సుస్థిరం చేయగలిగాం. భాషలు లేని కాలంలో అభివృద్ధి జరగలేదు. ఏ భాషలైతే మూగసైగల నుండి ఆధునిక నాగరితక వైపు మనిషిని పయనింప చేసాయో, ఆ భాషలన్నీ క్రమక్రమంగా అంతర్థానమైపోతున్నాయి. చరిత్ర గర్భంలో కలిసిపోతున్నాయి. వేలాది భాషలు అంతరించిపోయి,వేళ్ల సంఖ్యలో లెక్కించే విధంగా పరిమిత సంఖ్యకు కుదించబడుతున్నాయి. భవిషత్తులో కేవలం ఆంగ్ల భాష మాత్రమే ఏకైక ప్రపంచ భాషగా మిగిలే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.సంకేతాలు, సాంకేతిక భాషలే ప్రపంచాన్ని శాసించే రోజులు ఏర్పడుతున్నాయి.ఈ నేపథ్యంలోప్రపంచంలోని వివిధ ప్రాంతాల ప్రజల మనోభావాలకు అనుగుణంగా వారి వారి మాతృభాషలను పరిరక్షించుకోవడం,ఆయా ప్రాంతాల సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగాభావిస్తున్న మాతృభాషల ప్రాశస్త్యాన్ని పరిగణలోకి తీసుకుని ఆయా ప్రాంతాల ప్రజల మాతృభాషల్లోనే వారి చారిత్రక ఆనవాళ్లను పరిరక్షించాలి. 'హస్తినకు రాజైనా అమ్మకు బిడ్డే' అన్నట్టుగా ప్రపంచంలో ఎన్ని భాషలున్నా, ఎవరెన్ని భాషలు నేర్చుకున్నా, ఎంతగా ఆంగ్ల భాషా ప్రావీణ్యమున్నా ప్రతీ ఒక్కరూ వారి మాతృభాషతో ఒక విడదీయరాని అనిర్వచనీయమైన ఆత్మీయబంధాన్ని కలిగి ఉండడం సహజం. మాతృభాషల పట్ల మమకారం ప్రదర్శించడం కూడా సమంజసం, సముచితంగానే భావించాలి. ప్రపంచంలోను, భారతదేశంలోను తమ తమ భాషల మనుగడ కోసం తీవ్రస్థాయిలో ఉద్యమాలు జరిగాయి.అయినప్పటికీ కొన్నిభాషల పట్ల వివక్షత కొనసాగడం, బలవంతంగా ప్రజలపై రుద్దే కార్యక్రమాలు కొనసాగడం భావ్యం కాదు.ప్రపంచంలో సుమారు 7వేల భాషలకు పైగా మాట్లాడే ప్రజలున్నారు. స్పెయిన్‌లో ఏడు అధికార భాషలున్నాయి. పాపువా న్యూగినియాలో 800 భాషలకు పైగా మాట్లాడే ప్రజలున్నారు. ఆంగ్లా భాష మాట్లాడే వారి సంఖ్య సుమారు 1452 మిలియన్లు, చైనీస్(మాండరిన్)లో 1118 మిలియన్ల మంది ప్రజలు మాట్లాడతారు.పాపువా న్యూగినియా అత్యధికభాషలు గలదేశంగా పిలవబడుతున్నది. ఇంగ్లీష్, చైనీస్ మాండరిన్, హిందీ, స్పానిష్ ఫ్రెంచ్ వంటి భాషలను ప్రపంచవ్యాప్తంగా సుమారు తొమ్మిదికోట్లకు పైగా ప్రజలు మాట్లాడు భాషగాప్రపంచంలో 16వ స్థానంలో ఉన్నట్టుగా తాజానివేదికలు సూచిస్తున్నాయి. భారతదేశంలో అధికార భాషగా ఉన్న హిందీని సుమారు 60కోట్ల మంది ప్రజలు మాట్లాడతారు. హిందీ భాష ప్రపంచంలో మూడవ స్థానంలోఉంది.ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషల్లో మరాఠా 15వ స్థానంలోను, తమిళం 18వ స్థానంలోను, బెంగాలీ 7వ స్థానంలోను ఉంది. ప్రపంచలో వేలాది భాషలున్నా ప్రపంచ జనాభాలో సగం మందికేవలం 23 భాషలను మాత్రమే మాట్లాడతారు. కేవలం 40 భాషలను మాత్రమే ఎక్కువ మంది ప్రజలు మాట్లతారు. 28 రాష్ట్రాలు, 8కేంద్ర పాలిత ప్రాంతాలున్న




నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

భారతదేశంలో అత్యధికులు హిందీ మాట్లాడతారు.బెంగాలీ, మరాఠీ, తెలుగు, తమిళం, గుజరాతీ, ఉర్దూ, కన్నడ భాషలు తర్వాత స్థానాల్లో ఉన్నాయి.'పీపుల్స్ లింగ్విస్టిక్ సర్వే ఆఫ్ ఇండియా' నివేదిక ప్రకారం భారత దేశంలో సుమారు 780భాషలు ఉన్నాయని, పావునా న్యూగినియా తర్వాత భారతదేశంలోనే అత్యధిక భాషలున్నాయని తెలుస్తున్నది. భారతదేశం 22 అధికార భాషలున్నాయి. భారతదేశంలో 41శాతం పైగా హిందీ మాట్లాడే ప్రజలున్నారు. భారతదేశంలో సుమారు 121 భాషలు,19 వేలకు పైగా మాండలికాలు ఉన్నట్టు అంచనా. అందుకే భారత దేశాన్ని బహుభాషా సంపద దేశంగా పిలుస్తారు.భావ వ్యక్తీకరణకు సులువైన మార్గం'భాష'.వివిధదేశాల్లోని విభిన్నమైన సంస్కృతులను, జీవన విధానాలను,ఆచార వ్యవహారాలను, ఆయా దేశాల చారిత్రక,సాంస్కృతిక నేపథ్యాన్ని మిగతా ప్రపంచానికి తెలియచెప్పడానికి 'భాష' ఒక వారధి లాంటిది. భాషల వలన గ్రంథసౌలభ్యం ఏర్పడింది. వివిధ దేశాలకు సంబంధించిన సాంఘిక, రాజకీయ, ఆర్థిక సాంస్కృతిక అంశాలను గ్రంథస్తం చేయడంలో భాష అంత్యంత కీలకపాత్ర వహిస్తున్నది. ఒక్కోదేశంలో ఒక్కోభాష వ్యాప్తిలో ఉండడం, భారత దేశం వంటి కొన్ని దేశాల్లోనూ బహుభాషలు వాడుకలో ఉండడం విదితమే. అందరూ అన్ని భాషలు నేర్చుకోవడం, సాధ్యం కాదు. అన్ని భాషలను అవగతం చేసుకోవడం కష్టసాధ్యం. అందుకే ప్రపంచ ప్రజలందరికీ అనుసంధాన కర్తగా ఏదోఒక భాష ఉండాలని ఆలోచన ఏర్పడిన కారణంగా, అప్పటికి చాలా మంది ఆంగ్ల భాషను అభ్యసిస్తూ, ఆంగ్లంలో విద్యాబోధన కొనసాగుతున్న నేపథ్యంలో అంతర్జాతీయ భాషగా ఆంగ్ల భాషను ప్రకటించడం జరిగింది.ఆంగ్ల భాషాధిక్యతను వ్యాప్తిచేయడంలో ఆంగ్లేయుల స్వార్థచింతన, కుటిల ప్రయత్నాలు కారణమున్న వాదన తోసి పుచ్చలేం. మెకాలే విద్యా విధానం భారతదేశంలో ఆంగ్ల భాషా విస్తరణకు తోడ్పడింది.ఆంగ్లభాషా వ్యాప్తితో ప్రపంచవ్యాప్తంగా అనేక భాషలు తమ అస్థిత్వాన్ని కోల్పోతున్నమాట వాస్తవం. వివిధ రాష్ట్రాల్లోని ప్రజలు మాట్లాడే భాషలను చులకన చేయడం క్షంతవ్యం కాదు. ఆయా ప్రాంతాల ప్రజల మనోభీష్టానికి అనుగుణంగా వారివారి మాతృభాషలను పరిరక్షించాలి.పాఠశాల స్థాయిలో కొంతవరకైనా మాతృభాషలో విద్యాబోధన కొనసాగాలి. మాతృభాషలు మనుగడ సాగించకపోతే, మన చారిత్రక, సాంఘిక,సాంస్కృతిక వారసత్వ సంపద కూడా పరభాషా పదాల పాదాల క్రింద నలిగిపోక తప్పదు. మాతృభాషల మనుగడ అత్యంత అవశ్యకమనే భావన ఏర్పడింది. ఈ వాస్తవాన్ని ప్రపంచం గుర్తించే సరికి చాలా భాషలు అదృశ్యమైపోయాయి.తమఅస్థిత్వాన్ని, భాషను పరిరక్షించుకోవడానికి జరిగిన ప్రయత్నమే'బంగ్లాదేశ్ భాషోద్యమం' తమ భాషను నిర్లక్ష్యం చేస్తూ, తమను ద్వితీయ శ్రేణిపౌరులుగా దిగజార్చడం పట్ల బంగ్లా ప్రజల్లో పెల్లుబికిన ఆవేశం మహోగ్రరూపం దాల్చింది. తత్ఫలితంగానే బంగ్లాదేశ్ పాక్ నుండి విడిపోవడానికి కారణమైనది. 1952వ సంవత్సరం ఫిబ్రవరి 21వ తేదీన పాకిస్థాన్ ప్రభుత్వంపై అప్పటి తూర్పు బెంగాల్ ప్రజలు (ప్రస్తుతం బంగ్లాదేశ్) సాగించిన మహోధృతమైన భాషా పోరాటం రక్తపాతానికి దారి తీసింది. పాక్ పాలకుల భాషా వివక్షతకు వ్యతిరేకంగా జరిగిన భాషోద్యమం ప్రపంచం వ్యాప్తంగా మాతృభాషలను పరిరక్షించవలసిన ఆవశ్యకతను చాటిచెప్పింది. ఆలస్యంగానైనా ఐక్యరాజ్య సమితి మాతృభాషల అస్థిత్వాన్ని గుర్తించింది. అంతరిస్తున్న వేలాది భాషలను పునర్జీవింప చేయాలి. అంతరిస్తున్న భాషల పునః ప్రతిష్ఠాపన కోసం యునెస్కో ప్రతీ ఏటా ఫిబ్రవరి 21వ తేదీన అంతర్జాతీయమాతృభాషా దినోత్సవంగా పాటించాలని నిర్ణయించింది.తెలుగునాట జీవిస్తున్న మనం తెలుగు భాషా పునాదులు కదిలిపోకుండా చూడాలి.మాతృభాష మనసులోనుండి పెల్లుబికితే పరభాషలు ఉదర పోషణార్థం పనికొస్తున్నాయి. పరభాషలను నేర్చుకుంటూ,మాతృభాషను కాపాడుకోవాలి.తెలుగు భాష మాతృభాషను కాపాడుకోవాలి.తెలుగు భాషకు తెగులు పుట్టించడం భావ దారిద్ర్యం నుండి మొలకెత్తిన ఆలోచన తెలుగు పదానికి ఎన్నో అర్థాలు. తెలుగు శబ్దానికి ఎన్నో నర్మగర్భితమైన భావాలు. తెలుగు అక్షరం రీవికి దర్పణం. కావ్య,చిత్ర,శిల్ప కళా సౌందర్యంలో తెలుగు భాష వికసిస్తుంది. సాహితీ వనంలో తెలుగు భాషా పరిమళం గుబాళిస్తుంది. తెలుగు మాటలు ముత్యాల సరాలు,తెలుగుఅక్షరాలు,తెలుగు నాలుకలకు పవిత్రమైన బీజాక్షరాలు,మాటలు కావవి కోటి వీణల సుస్వరాల సమామారాలు. తెలుగు భాషా హిమశిఖరం తీక్షణమైన ఆంగ్లభాషా వేడిమిలో కరిగిపోయి, కూలిపోయి కన్నీటి ప్రవాహమై కదలిపోతున్నది. ఇకనైనా తెలుగు భాషా ఔన్నత్యాన్ని కాపాడుకోవాలి.ఇదే సందర్భంలో ప్రపంచ వ్యాప్తంగాను, దేశవ్యాప్తంగాను అనేక మంది ప్రజలు మాట్లాడుతున్న భాషలను కాపాడుకోవాలి. మాతృభాషల పరిరక్షణ కోసం అంతర్జాతీయంగా విశేష కృషి జరగాలి. ●

# పథకాలు కాదు,పన్నుల భారం తగ్గించాలి

తిరుమలశెట్టి సాంబశివరావు

మన రాజకీయ పార్టీలు రాబోవు ఎన్నికల కోసం ఎన్నో ప్రజాకర్షక పథకాలను ప్రకటిస్తున్నాయి. కాని, విద్యావంతులు, ఆలోచనాపరులైన ప్రజలు మొదట ప్రభుత్వ నేతల పనితీరు, ప్రభుత్వ లోటుపాట్లను దృష్టిలో పెట్టుకొని ఓటేస్తారు గాని, అవినీతి, అక్రమాలను సహించరు. ఈ సైలెంట్ ఓటర్ల ఓట్లు ప్రభావం కూడా ఎక్కువే. ఉదా తాజాగా తెలంగాణా, కర్ణాటక ఎన్నికలు. అవసరమైన వరకే సంక్షేమ పథకాలు, నిరాడంబర పాలన, కేంద్ర రాజకీయాలతో సంబంధం లేకుండా 20 సంవత్సరాలపైగా పరిపాలన సాగిస్తున్న ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ వంటి వారి విజయాలు కూడా తెలిసిందే. ఇక మన తెలుగు రాష్ట్రాల్లో పెరుగుతున్న జనాకర్షక పథకాలతో అడ్డగోలు పన్నుపోట్లు, అవినీతి, అక్రమాలు పెరిగిపోతున్నాయి. అసలు ఉచిత విద్యుత్, ఉచిత గ్యాస్‌సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం (ఛార్జీలభారం తగ్గిస్తే అందరికీ ప్రయోజనమే గాక ప్రజారవాణా పెరిగి ట్రాఫిక్, పొల్యూషన్, చమురు దిగుమతి వంటి సమస్యలు కూడా తగ్గుతాయి) వంటి పథకాలను ఏ ప్రజలు డిమాండ్ చేశారు? ఎన్నిక పథకాలు ప్రవేశపెట్టినా, ఆ భారం మళ్లీ పన్నుల రూపంలో




ప్రజలపై పడేదేగానీ ఈ నాయకుల సొంత సొమ్ముకాదు. వీటి వలన కొందరు అనుచిత లబ్ధిపొందుతుంటే, పన్నులభారం, జీవన వ్యయం మాత్రం అందరికి పెరుగుతూ ముఖ్యంగా సామాన్య, మధ్యతరగతి ప్రజల స్థితి దిగజారుతుంది. పరిపాలన గాడి తప్పుతూ సమాజం నేరమయమైపోతుంది. కనుక ప్రజలు పట్టించుకోని, మేనిఫెస్టోల్లో ఎన్ని పథకాలను ప్రకటించినా, అవసరమైన సంక్షేమ పథకాలను మాత్రం ఎటువంటి ఆసరా లేని పేదలకి మాత్రమే అందించడం, పన్నుల భారం తగ్గింపు, నిరుద్యోగ నిర్మూలన, సుపరిపాలన వంటి వాటికే మొదటి ప్రాధాన్యతనిస్తే వారుహర్షిస్తారు. ఇక సమాజంలో నేరాలు, వాహన ప్రమాదాలు, ముఖ్యంగా హత్యలు, మహిళలపై అత్యాచారాల పెరుగుదలకు కారణమవుతున్నసారా నియంత్రణకి కేరళ, బీహార్ రాష్ట్రాల్లో వలె మద్యపాన నిషేధం కూడా కచ్చితంగా అమలుచేస్తామని హామీఇస్తే అత్యధిక ప్రజానీకం, ముఖ్యంగా మహిళలు సమర్థిస్తారు. మన నాయకులు తరతరాలకు సరిపోయే కోట్లరూపాయలు కూడబెట్టినా జల్సాగా తిరగనిస్తే పాడవుతారని తమ పిల్లలను, క్రమశిక్షణకోసం విదేశాల్లో సైతం చదివిస్తారు కదా! అలానే ఇకనైనా పిల్లల వంటి అమాయక ప్రజలనికూడా బాధ్యతగల పౌరులుగా, చైతన్యవంతులుగా మార్చడానికి మన నేతలు కృషి చేయాలి. ●



# ప్రజావాక్కు

## త్వరగా ఏర్పాటు చేయాలి

**శాసనసభ** ఎన్నికలకుముందు తెలంగాణరాష్ట్రంలో జాతీయ పసుపు బోర్డును ఏర్పాటుచేస్తామని ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించి ఇప్పటికీ నాలుగు నెలలు దాటినా ఇంతవరకు క్షేత్రస్థాయిలో పనులు మొదలు పెట్టలేదు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా కాలయాపన చేస్తోందని కర్షకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పసుపు బోర్డు ఏర్పాటు అయితే పసుపు పంట సాగు విస్తీర్ణం పెరిగే అవకాశముంది. అలాగే మంచి మద్దతు ధర రైతులకి లభించడంతోపాటు పసుపు ఎగుమతి అవకాశాలు, అంతర్జాతీయంగా మార్కెటింగ్ ఉత్పత్తులపై పరిజ్ఞానం పెంచడంతోపాటుకొత్తపరిశోధనలు చేయడానికి ఆస్కారం ఉంటుంది. తెలంగాణలో ప్రత్యేక పసుపు బోర్డు ఉండాలని కొన్ని సంవత్సరాల నుంచి కర్షకులు ధర్నాలు చేస్తూ వచ్చారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండా త్వరగా పసుపు బోర్డు ఏర్పాటు చేయాలి.

-కె.శ్రావణ్, హైదరాబాద్

## పంచ సూత్రాల ఫార్ములా

**భారత్‌కు** ఈ మధ్యకాలంలో అంతర్జాతీయంగా చాలా పేరు ప్రఖ్యాతి సంపాదించింది. అది క్వాడ్ రూపంలో కావొచ్చు. ఇంటర్నేషనల్ జీవ ఇంధన కూటమి ద్వారా కానీ అంతర్జాతీయ సౌర కూటమి ద్వారా కావొచ్చు. ఒక రకంగా వీటి కర్మ క్రియగా భారత్‌నిలుస్తుంది.అంతేకాదు పారిస్‌లో వాతావరణ ఒప్పందానికి కట్టుబడి వాతావరణ పరిరక్షణ కోసం పంచసూత్రాల ఫార్ములా చేపట్టింది. ఆ మాటకు కట్టుబడి ఒక కోటి కుటుంబాలకు సౌర విద్యుత్‌ను అంది వ్వాలి అని లక్ష్యంగా పెట్టుకుంది.

-భారత అవినాష్, జనగామ

## బతుకమ్మ పేరు పెట్టాలి

**రాష్ట్రంలో** కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యమిస్తుంది.ఇందుకు నిదర్శనం ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం. 1924లో అప్పటి నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ నాంపల్లి గోల్డెన్ త్రెషోల్డ్ భవనం లోనిబాలికల పాఠశాల ప్రాంగణంలో పీయూసీ హ్యూమానిటీస్ కోర్సులతో ప్రారంభించారు.గతప్రభుత్వం ఈ కాలేజీనితొలి తెలంగాణ మహిళా యూనివర్సిటీగా మార్చినది. ఈ భవనానికి బతుకమ్మ పేరు పెట్టాలి.

-దండంరాజు రాంచందర్ రావు, హైదరాబాద్

## సిరిధాన్యాలకు మద్దతేది?

**దేశంలో** జీవనశైలి వ్యాధులు విజృంభిస్తున్నాయి. 25శాతం భారతీయులు మధుమేహం,బి.పి వంటి వాటితో బాధపడు తున్నారు.పాతికశాతం భారతీయులు పోషకాహార లోపంతో బాధ పడుతున్నారు.వీటికి పరిష్కారం ప్రజల ఆహారపు అలవాట్లలో సిరిధాన్యాలను తగినంత పెంచడం.గత సంవత్సరం చిరుధాన్యాలు సంవత్సరంగా ప్రపంచమంతా పాటించినప్పటికీ పూజలలో వీటి వినియోగంపై ఆశించిన గుణాత్మక మార్పు రాలేదు. ప్రభుత్వంవైపు నుంచి కూడా చిరుధాన్యాలు పండించే రైతులకు తగిన సహకారం అందడం లేదు. చిరుధాన్యాలలో ఎనిమిది రకాలున్నప్పటికీ కేవలం సజ్జలు, రాగులకే మద్దతు ధరలు అందుతున్నాయి. వీటి విత్తనాలను కూడా రైతులకు రాయితీపై ప్రభుత్వం సమకూర్చడం లేదు. ఆరోగ్యకర సమాజం ఏర్పడడానికి ప్రభుత్వం చిరుధాన్యాలు పండించే రైతులను ప్రోత్సహించడంతోపాటు ప్రజల ఆహారపు అలవాట్లలో అభిలషణీయమార్పులు తీసుకురావడానికి తగినప్రచారం కల్పించాలి.

-శాగ శ్రీనివాస్, చిన్నపెండ్యాల, జనగామ జిల్లా

## పథకం అమలులో విఫలం

**ఆంధ్రప్రదేశ్** ముఖ్యమంత్రి అధికారంలోకి రాకముందు రైతులకు ఇచ్చినటువంటి ముఖ్యమైన హామీ వైఎస్సార్ జలకళ. ఈ పథకం అమల్లో ఈ ప్రభుత్వంఎంతో దారుణంగా విఫలమైంది. రాష్ట్ర రైతాంగం ఈ ప్రభుత్వంపై ఎన్నో ఆశలతోటి వైఎస్సార్ జలకళలో బోర్ల కోసం రాష్ట్రవ్యాప్తంగా 233149 మంది పైచిలుక రైతులు ప్రాథమికంగా అభ్యర్థన పెట్టుకోగా వాటిని గ్రామ విఆర్ఓ స్థాయిలోనే సుమారు నలభైవేల అభ్యర్థులను తిరస్కరించారు.అనగా సుమారు 20శాతానికి ప్రాథమిక స్థాయిలోనే కుదించారు. రాష్ట్రప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలలో రైతుల పొలాల్లో బోర్ల కోసం ఈ పథకానికి గరిష్ఠంగా ఖర్చుపెట్టింది సుమారు 66 కోట్ల రూపాయలు మాత్రమే.

–డి. మహేశ్వర్ రెడ్డి, తూర్పు ఎర్రబల్లి

## ప్రాణాలు కాపాడుకోవాలి

**భారత్‌లో** హృదయ సంబంధిత, శ్వాసకోశ వ్యాధుల తరువాత అత్యధికులు కేన్సర్ వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. వ్యాధి లక్షణాలు బయటపడగానే నిర్లక్ష్యం చేయక పరీక్షలు చేయించుకోవడంద్వారా ప్రాణాలు కాపాడుకోవచ్చు. వాధ్యుల విషయంలోనిర్లక్ష్యం తగదు. ఒక్కోసారి ఆ నిర్లక్ష్యమే ప్రాణాలు తీస్తుంది.

-మా.శ్రీ రాజు, పాల్వంచ

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఆచరణ దిశగా బాల్య వివాహాల నిర్మూలన!

భువన్ రిభు

బాల్య వివాహం అనేది బాల్యఅత్యాచారం.ఈ నేరాన్ని కేవలం సామాజిక అన్యాయంగా కప్పిపుచ్చడానికి ఎటువంటి సభ్యోక్తి లేదు. బాల్యవివాహాల సమస్యపై దేశం మొత్తం పేలవంగా వ్యవహరిస్తుండగా, ప్రపంచంలోని ప్రతి ముగ్గురు బాల్యవధువుల్లో ఒకరు భారతదేశంలో నివసిస్తున్నారు.బాల్య వివాహాలలో భారతీయ రాష్ట్రాలమధ్య కూడా భారీ అసమానతలున్నాయి. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే 2019-21 ప్రకారం బాల్య వివాహాల జాతీయ సగటు 23.3 శాతం కాగా, కొన్ని ఇతర రాష్ట్రాలతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో బాల్య వివాహాలు అతిఎక్కువ 29.3శాతంగా ఉన్నాయి. సామాజింగా ఆమోదయోగ్యమైన ఆచారాలు, పరిమిత విద్యావకాశాలు, వరకట్నం, యుక్తవయస్సులో ఉన్న బాలికలు ఇంటి నుండి పారిపోతారనే తల్లిదండ్రుల భయాలు, యుక్తవయసులో ఉన్న బాలికల అభద్రతా భావం, సామాజిక, ఆర్థిక పరిస్థితులు వంటి సవాళ్లు బాల్య వివాహాలను అనుమతించడమే కాకుండా బాల్య వివాహాలను ప్రోత్సహించే పర్యావరణ వ్యవస్థకు దోహదం చేస్తున్నాయి.అయితే బాల్య వివాహాల నిర్మూలనలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన కార్యక్రమాలు చాలాఅభినందనీయం.ఈ యేడాది అక్టోబరు 16న ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రభుత్వ శాఖలు ఏకీకృతమై, విభిన్న విధానాలతో వ్యూహాన్ని రూపొందించాయి. తద్వారా పిల్లలను చదివించాలని విద్యాశాఖ చూస్తుంటే ప్రతి గ్రామ పంచాయతీలో తల్లిదండ్రులు ప్రతిజ్ఞలతో అవగాహన కల్పించే బాధ్యతని పంచాయతీరాజ్ శాఖ నిర్వర్తించింది. ఒక మార్గదర్శక చర్యలో పోలీసు, డిపార్ట్‌మెంట్ కూడా ఈ ప్రచారంలో భాగమై, ప్రతిజ్ఞ చేసి, ప్రపంచానికి దిశా నిర్దేశకంగా ఒక మార్గదర్శిగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ ఆథారిటీ, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమం శాఖ కూడా ప్రతిజ్ఞలు లాంటిచర్యలు తీసుకోవడంతో ఈ ప్రక్రియ మరింత ఊపందుకోవడంలో ప్రభుత్వ సంస్థ, పర్యవేక్షణ సంస్థలు, స్వచ్ఛంద సంస్థల ద్వారా తీసుకున్న సమిష్టి చర్యను మరింత ఉధృతం చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో,పిల్లల భాగస్వామ్యం, అవగాహన పెంపొందించడం, తల్లిదండ్రుల భాగస్వామ్యం, సమాజంలో న్యాయపరమైన ప్రతిఘటన, బాధ్యతాయుతమైన ఏజెన్సీల సామర్థ్యాలను పెంపొందించడం, జవాబుదారీతనాన్ని నిర్ధారించడానికి పర్యవేక్షక ఏజెన్సీల పనితీరు, ఈ సూచికలు బాల్యవివాహాలకు వ్యతిరేకంగా నమూనాలో మంచి నిర్మాణ పటిష్టతను సూచిస్తాయి.ఈ అంశాలను అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పుష్కలంగా రాజకీయ సంకల్పాన్ని ప్రదర్శించడం అనేది ఈ దిశలో ముందడుగుగా చెప్పొచ్చు. ఈ సమ్మిళిత విధానం వెన్ చిల్డ్రన్ హావ్ చిల్డ్రన్, టిప్పింగ్ పాయింట్ టు ఎండ్ చైల్డ్ మ్యారేజ్' అనే పుస్తకంలో



సూచించిన పికెట్ వ్యూహానికి చాలా పోలికలున్నాయి.బాల్య వివాహాలను నిరోధించే ప్రక్రియను అనేక రెట్లు వేగవంతం చేసే పికెట్ వ్యూహం అవసరం. బాల్యవివాహాలను అరికట్టడంలో విద్యను కీలకసాధనంగా గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం కొన్ని వ్యూహాత్మక పథకాలను ప్రవేశపెట్టింది. ముఖ్యంగా వైఎస్ఆర్ కళ్యాణమస్తు పథకం,షాదీ తోఫా పథకం ద్వారా 141.60కోట్ల రూపాయల గణనీయమైన కేటాయింపుతో, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, ఇతర బలహీనవర్గాలకు చెందిన ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం గమనార్హం. విశేషమేమిటంటే ఈపథకాలకు అర్హత సాధించేందుకు బాలికలు కనీసం 10వ తరగతి పూర్తిచేసి ఉండాలనే నిబంధన కేంద్రీకృతవిధానాన్ని నిర్ధారిస్తుంది. మరో ఎత్తుగడగా, బాల్యవివాహాలకు పాల్పడుతున్న కుటుంబాలపై రాష్ట్ర ప్రభుత్వం కూడా కఠినంగా వ్యవహరిస్తోంది. అలాంటి వివాహాలు జరిపించిన వారు ఎలాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలనుండి ప్రయోజనం పొందేందుకు అనర్హులుగా పరిగణించబడతారు, తద్వారా బాల్యవివాహాల నేరానికి వ్యతిరేకంగా బలమైన సందేశాన్ని ఇవ్వడం జరిగింది. కఠినమైన చట్టాన్ని అమలు చేయకపోవడం అనేది బాల్య వివాహాల నిలకడకు మూల కారణాలలో ఒకటి.బాల్యవివాహ నిర్మూలనలో తిప్పికొట్టడానికి కఠినమైన చట్టాన్ని అమలు చేయడం, నేరస్తులపై విచారణ చేయడం, కీలకమైన నిరోధక యంత్రాలు. లైంగిక వేధింపులు, లైంగిక నేరాల నుండి పిల్లలను రక్షించే చట్టం (పోక్సో) 2012, మహిళల బాధితులకు సత్వర న్యాయం అందించడానికి ఉద్దేశించిన మోడల్ స్టేషన్‌లు దిశా పోలీసు స్టేషన్‌లు ఈ దిశలో చాలా ముఖ్యమైన అడుగు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో గత రెండునెలల్లో దిశ పోలీసులు34 బాల్య వివాహాలను అడ్డుకున్నారు.ఇప్పుడు అతిపెద్ద ప్రశ్నఏమిటంటే, బాల్యవివాహం నేరం అని దానిలో ఎవరైనా పాల్గొంటే విచారణ చేయవలసిఉంటుంది.రాష్ట్రవ్యాప్త డ్రైవ్‌లుండాలి అనే స్పష్టమైన సందేశం ఇవ్వడం లేకుంటే అవగాహన ప్రతిఫలం ఆశించినంతగా ఉండదు. రెండవది, ప్రవర్తన మార్పును నిర్ధారించడానికి ఈ కారణంలో అన్నిమతాలకు చెందిన మతపెద్దలను, అన్ని మతాల వారిని చేర్చుకోవడం తక్షణ అవసరం. ఈ రెండు అంశాలు, రాష్ట్రంలో ఇప్పటికే జరుగుతున్న పనితో కలిపి, రాష్ట్రంలో బాల్య వివాహాలను తొలగించడానికి మరింత పదును పెట్టే బడ్జెట్‌కార్యాచరణ ప్రణాళిక అవసరం. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాటంలో ఆంధ్రప్రదేశ్ గణనీయమైన పురగోతిని సాధించింది. అయితే యుద్ధం ఇంకా ముగియలేదు. పోరాటం ప్రశంసల కంటే ఎక్కువ డిమాండ్ చేస్తుంది.ఇది అన్నిస్థాయిలు,వర్గాలలో చురుకైన భాగస్వామ్యం, సమిష్టి నిర్ణయం తీసుకోవడానికి పిలుపునిస్తుంది. ఈ చర్య ప్రతిధ్వనించేలా మనమంతా ముక్తకంఠంతో పిలుపునిద్దాం. కఠినమైన చట్టాలు, వాటి సుస్థిరమైన అమలు కోసం న్యాయపూరిత చర్యతో మనం ఏకం చేద్దాం. బాల్య వివాహాలను సామాజిక రుగ్మతగా కాకుండా నేరంగా గుర్తించాలని ప్రకటించుదాం. విద్య, ఆర్థిక సహాయం ద్వారా యువతులకు సాధికారత కల్పించే సహాయ కార్యక్రమాలకు చేయూతనివ్వాలని కోరుదాం. ఇది కేవలం ఆంధ్రప్రదేశ్ పోరాటం మాత్రమే కాదు. ఇది యావత్ భారతావని కలిసి పోరాడేందుకు పిలుపు. అచెంచలమైన సంకల్పంతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా నిలబడండి. ●

# చండీఘర్ మేయర్ పదవి ఆప్‌కే!



## • సుప్రీం కోర్టు సంచలన తీర్పు • మేయర్ ఎన్నికలో అక్రమాలపై సుదీర్ఘ విచారణ • రిటర్నింగ్ అధికారిపై ఆగ్రహం • బిజెపికి షాక్

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** కేంద్రపాలిత ప్రాంతం చండీగఢ్ మేయర్ ఎన్నికపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. మేయర్ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ దాఖలైన పిటీషన్‌ను విచారణకు స్వీకరించిన సుప్రీం ధర్మాసనం మంగళవారం మరోసారి విచారణ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. ఆ ఎన్నిక చెల్లదని తీర్పులో పేర్కొంది. రిటర్నింగ్ అధికారి ఉద్దేశపూర్వకంగా వ్యవహరించారని తెలుస్తోందని తీవ్రంగా పేర్కొంది. రిటర్నింగ్ అధికారి బిజెపికి అనుకూలంగా వ్యవహరించడంపై సుప్రీంకోర్టు గుర్రుగా ఉండగా తాజాగా తీర్పులో అసలైన విజేతను ప్రకటించి సస్పెన్స్‌కు తెరవేసింది. ఆప్ అభ్యర్థి కుల్‌దీప్ కుమార్ మేయర్‌గా ఎన్నికైనట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది. ఈ సందర్భంగా సంచలనాత్మక తీర్పునిస్తూ ఆప్ అభ్యర్థిని విజేతగా ప్రకటించింది. సదరు ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ దాఖలైన పిటీషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు ఆ ఎన్నిక చెల్లుబాటు కాదని పేర్కొంది. రిటర్నింగ్ అధికారి అనిల్ మసీహ్ వ్యవహారం సరిగా లేదని తప్పుపట్టింది. జనవరి 30న నిర్వహించిన చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో తగిన సంఖ్యా బలం అయిన 16 లేకపోయినా బిజెపి మేయర్ అభ్యర్థి మనోజ్ సోంకర్ అనూహ్యంగా విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో మెజార్టీకి అవసరమైన కౌన్సిలర్ల బలం 20 ఉన్నప్పటికీ ఆప్ కాంగ్రెస్ కూటమి అభ్యర్థి కుల్దీప్ కుమార్ ఓటమి పాలయ్యారు. ఈ ఎన్నికల్లో పట్టపగలే మోసం జరిగిందని, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ పలుమార్లు విమర్శలు గుప్పించారు.

ఎన్నికల అధికారి బ్యాలెట్ పేపర్లపై పెన్నుతో రాసి వాటిలో కొన్నింటిని చెల్లకుండా చేశారని కాంగ్రెస్, ఆప్‌లు ఆరోపణలుచేశాయి. ఈ నేపథ్యంలో ఆప్ సుప్రీంకోర్టు గడప తొక్కింది. ఆప్ కౌన్సిలర్ దాఖలు చేసిన పిటీషన్‌ను విచారణకు స్వీకరించిన భారత ప్రధానన్యాయమూర్తి (సిజెఐ) జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాల ధర్మాసనం తాజా తీర్పును వెల్లడించింది. విచారణ సందర్భంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న రిటర్నింగ్ అధికారి కొట్టివేత గుర్తులను పెట్టిన బ్యాలెట్ పేపర్లను పరిశీలించింది. ఈ బ్యాలెట్ పత్రాలను చూపి మసీహ్‌ను పలు ప్రశ్నలు వేసింది. ఎక్కడ పాడయిపోయాయో చెప్పాలనికోరింది. ఈ సందర్భంగా సిజెఐ మాట్లాడుతూ అవి ఆప్ అభ్యర్థి పేరిట వచ్చాయి. వీడియోలో కనిపిస్తున్నట్లు వాటిపై ఆ అధికారి గీత గీశారు. అంటూ ఆయా పేపర్లను కోర్టులోని రెండు పక్షాలకు చెందిన న్యాయవాదులకు చూపారు. ఓట్ల లెక్కింపుకు సంబంధించిన వీడియో ఫుటేజీని వీక్షించారు. మసీహ్ చర్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన సిజెఐ లెక్కింపు వీడియోను మరోసారి ప్లే చేసి మరీ చూశారు. ఈసందర్భంగా సిజెఐ కీలక వ్యాఖ్యలు చేశారు. అందరినీ ఈ వీడియో చూడనివ్వండి. జీవితంలో వినోదం మంచిదే. అయితే కౌంటింగ్ వీడియో మొత్తం అవసరం లేదు. అంతా వేస్తే సాయంత్రం 5.45 గంటల వరకు ఇక్కడే ఉంటాం అంటూ చమత్కరించారు. దీంతో గత కొంతకాలంగా తీవ్ర ఉత్కంఠ చెలరేగిన చండీగఢ్ మేయర్ ఉదంతం ముగిసింది. రిటర్నింగ్ అధికారి చర్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు కౌన్సిలర్ల బ్యాలెట్ పేపర్లపై ఎక్స్ మార్కు పెట్టిన ఓట్లను చెల్లనివిగా పరిగణించడాన్ని తప్పుపట్టింది. ఆ ఓట్లను కూడా కలిపి లెక్కించి విజేతను ప్రకటించాలని ఆదేశాలు జారీ చేసింది.



## మరాఠా రిజర్వేషన్ బిల్లులకు ఆమోదం!

**ముంబై, ఫిబ్రవరి 20:** మరాఠా రిజర్వేషన్ బిల్లుకు మహారాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమెదం తెలిపింది. మరాఠా సామాజిక వర్గానికి విద్యా, ప్రభుత్వ ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం అసెంబ్లీలో సంబంధిత బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపచేసింది. సామాజిక, విద్యాపరంగా వెనుకబడిన వారికి రిజర్వేషన్ కల్పించే బిల్లు-2024 అమలులోకి వస్తే.. దశాబ్దం తర్వాత సమీక్షించబడుతుంది. దీనికి సంబంధించిన పూర్తి నివేదిక మహారాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ శుక్రవారమే ప్రభుత్వానికిఅందజేసింది. సుమారు 2.5 కోట్ల కుటుంబాలను సర్వేచేసి ఈ నివేదికను తయారు చేసింది. సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన వెనుకబడిన మరాఠా సామజిక వర్గానికి సంబంధించిన పూర్తి నివేదిక మహారాష్ట్ర వెనకబడిన తరగతుల కమిషన్ శుక్రవారమే. ప్రభుత్వానికి అందజేసింది. సుమారు 2.5 కోట్ల కుటుంబాలను సర్వేచేసి ఈ నివేదికను తయారు చేసింది. సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన వెనుకబడిన మరాఠా సామాజిక వర్గానికి సంబంధించిన పూర్తి సమచారాన్ని ఆ నివేదికలో పొందుపరిచింది.

మహారాష్ట్రం మొత్తం జనా భాలో సుమారు 28 శాతం మరాఠాలు ఉన్నా రని సీఎం ఎక్‌నాథ్ షిండే పేర్కొన్నారు. 'సుమారు 2.5 కోట్ల మంది మరాఠాలపై సర్వే జరిపించాం. మరాఠా రిజర్వేషన్ బిల్లు కోసమే నేడు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశాం. అసెంబ్లీలో ఆమోదం పొందిన బిల్లును చట్టప్రకారం మరాఠా రిజర్వేషన్ కల్పిస్తాం' అని సీఎం ఎకనాథ్ షిండే స్పష్టం చేశారు.



## బెంగాల్ ప్రభుత్వానికి చుక్కెదురు..

### 'సందేశ్‌ఖాలీ'లో సువేందు పర్యటనకు కోర్టు ఓకే

**కోల్‌కతా, ఫిబ్రవరి 20:** 'సందేశ్‌ఖాలీ' వ్యవహారం పశ్చిమ బెంగాల్‌ను రాజకీయంగా కుదిపేస్తోంది. ఆ ప్రాంతంలో పర్యటించేందుకు విపక్ష బిజెపి నేత సువేందు అధికారికి మంగళవారం కోల్‌కతా హైకోర్టు అనుమతి ఇచ్చింది. సందేశ్‌ఖాలీ ప్రాంతంలో తృణమూల్ కాంగ్రెస్ మద్దతుదారులు మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారంటూ బిజెపి ఆరోపించిన సంగతి విదితమే. దాంతో అక్కడ నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. అక్కడ పర్యటించేందుకు వెళ్తున్న రాజకీయ నేతలను పోలీసులు మధ్యలోనే ఆపేస్తున్నారు. అక్కడకు వెళ్లేందుకు సువేందు అధికారి కోర్టు నుంచి అనుమతి తెచ్చుకున్నారు. కానీ మంగళవారం ఉదయం ఆయనతో పాటు, సిపిఎం నాయకురాలు బృందాకారత్‌కు ధమఖాలీ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దాంతో మరోసారి కోర్టును ఆశ్రయించారు. వెంట పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు లేకుండా ఘటనా ప్రాంతానికి వెళ్లొచ్చంటూ తాజాగా పర్మిషన్ లభించింది. సువేందుతో పాటు బిజెపి ఎమ్మెల్యే శంకర్ ఘోష్ ప్రస్తుతం ఆ ప్రాంతంలో పర్యటిస్తున్నారు. కొద్దిరోజులుగా సందేశ్‌ఖాలీలో మహిళలపై లైంగిక వేధింపులఅంశం పశ్చిమబెంగాల్‌లో చర్చనీయాంశంగా మారింది. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని సందేశ్‌ఖాలీలో టిఎంసి నేత షాజహాన్ షేక్, అతడి అనుచరులు ఇక్కడి మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై ఫిర్యాదులు చేయగా పోలీసు యంత్రాంగం కూడా టిఎంసి నేతకే అనుకూలంగా వ్యవహరించినట్లు బాధితులు వాపోయారు. ఇడి అధికారులపై దాడి కేసులో నిందితుడైన షేక్ షాజహాన్ ఇప్పటికే పరారీలో ఉన్నాడు. ప్రస్తుతం సందేశ్‌ఖాలీ కేసును కోల్‌కతా హైకోర్టు సుమోటోగా తీసుకొని విచారిస్తోంది.

### నకిలీ పత్రాలు సృష్టించిన నలుగురు

## బంగ్లాదేశీయుల అరెస్టు

### జైలుకు పంపించిన పోలీసులు

**కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త:** అక్రమంగా భారతదేశంలోకి చొరబడి నకిలీ ధృవపత్రాలను సృష్టించిన నలుగురు బంగ్లాదేశీయులను త్రీటౌన్ పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపించారు. ఈ నెల 19వ తేదీన మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో కొత్తగూడెం త్రీటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని సఫాయిబస్తీలో ఒక ఇంటి నిర్మాణ పనులను చేస్తూ అనుమానాస్పదంగా కనిపించిన నలుగురు వ్యక్తులను కొత్తగూడెం త్రీటౌన్ ఎస్సై విజయ అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. పట్టుబడిన వారినివిచారించగా బంగ్లాదేశ్ దేశానికి చెందిన వారని, అక్రమంగా మన దేశంలోకి చొరబడి ఇక్కడ నకిలీ ధృవ పత్రాలను సృష్టించుకొని ఎవరికీ అనుమానం రాకుండా జీవిస్తున్నారని తేలిందని సిఐ మురళి వెల్లడించారు. పట్టుబడిన వారిలో మహ్మద్ ఆజాద్ అలియాజ్ షేక్‌ఆజాద్, మహ్మద్ రాబిన్ మియా, అలామిన్ హుస్సేన్, మోహిన్‌లు ఉన్నారు. నకిలీ ధృవపత్రాలను, బ్యాంకు పాస్‌బుక్‌లను, ఏటీఎం కార్డులను, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి కోర్టుకు తరలించారు. ఎవరైనా ఇతర దేశస్తులు తమ చుట్టుపక్కల ప్రాంతాల్లో అనుమానాస్పదంగా కనిపిస్తే సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## ఆరు ట్రంకు పెట్టెలు తెచ్చుకోండి..

### జయలలిత ఆభరణాలు తీసుకెళ్లండి: బెంగళూరు కోర్టు



**చెన్నై, ఫిబ్రవరి 20:** తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత అక్రమాస్తుల్లో భాగమైన బంగారు, వజ్రాభరణాలను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించేందుకు బెంగళూరులోని సివిల్ అండ్ సెషన్స్ కోర్టు తేదీలను నిర్ణయించింది. మార్చి 6,7 తేదీల్లో వచ్చి బంగారు, వజ్రాభరణాలను తీసుకెళ్లాలని తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశించింది. వీటిని తీసుకెళ్లడానికి 6 ట్రంకు పెట్టెలతో రావాలని సూచించింది. ఆ రెండు రోజుల్లో ఇతర కేసులను వాదించకూడదని కోర్టు నిర్ణయించింది. బంగారు ఆభరణాలను తీసుకెళ్లడానికి తాము ఒక అధికారిని నియమించామని, తమిళనాడు హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఐజిసి ఆ అధికారితో సమన్వయం చేసుకోవాలని న్యాయమూర్తి తెలిపారు. ఆరు పెద్ద ట్రంకు పెట్టెలతో పాటు అవసరమైన సిబ్బంది, ఫోటోగ్రాఫర్స్, విడియోగ్రాఫర్స్‌తోరావాలని చెప్పారు. ఆ రోజుల్లో భద్రతకు స్థానిక పోలీసులను తీసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్రమార్జన కేసులో 1996లో చెన్నైలోని జయలలిత నివాసం నుంచి స్వాధీనం చేసుకున్న ఆభరణాలన్నీ కర్ణాటక ప్రభుత్వం ఆధీనంలో ఉన్నాయి. వీటిలో 468 రకాల బంగారు, వజ్రాభరణాలు, 700 కిలోల వెండి వస్తువులు, 740 ఖరీదైన చెప్పులు, 11,344 పట్టు చీరలు, 250 శాలువాలు, 12 రిఫ్రిజిరేటర్లు, 10 టివి సెట్లు, 4 సిడి ప్లేయర్లు, ఒక విడియో కెమెరా, 24 టూ ఇన్ వన్ టేప్‌రికార్డర్లు, 1,040 విడియోక్యాసెట్లు, 3 ఐరన్ లాకర్లు, రూ.1,93,202 నగదు ఉన్నాయి. జయలలితకు అక్రమాస్తుల కేసులో 2014లో బెంగళూరు కోర్టు నాలుగేళ్ల జైలు శిక్ష, రూ.100 కోట్ల జరిమానా విధించింది. స్వాధీనం చేసుకున్న వస్తువులను ఆర్‌బిఐ లేదా ఎస్‌బిఐ లేదా బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని తెలిపింది. అయితే ఇంతలోనే జయ మరణించారు. ఈ నేపథ్యంలో మరోసారి విచారణ జరిపిన ప్రత్యేక కోర్టు ఆ ఆభరణాలను తమిళనాడు ప్రభుత్వానికి అందించాలని ఆదేశించింది. మరోవైపు ఈ కేసు విచారణ కోసం కర్ణాటక ప్రభుత్వం రూ.5 కోట్లు ఖర్చు చేసిందని ఆ రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. దీనికి సంబంధించిన రూ.5 కోట్ల డిడిని కర్ణాటక ప్రభుత్వానికి తమిళనాడు ప్రభుత్వం ఇంతకు ముందే అందించదని అయితే ఆ మొత్తం ఇంకా కర్ణాటక ఖాజానాలో జమ కాలేదని చెప్పారు.

## అంతఃపుర కుట్ర..అధ్యక్షుడి హత్యలో భార్య హస్తం!



**హైతీ, ఫిబ్రవరి 20:** కరీబియన్ దేశం హైతీ మాజీ అధ్యక్షుడు జొవెనెల్ మోయిస్ హత్య కేసులో ఆయన సతీమణిపైనే నేరాభియోగాలు నమోదయ్యాయి. ఆమెతో పాటు మాజీ ప్రధాని, హైతీ నేషనల్ పోలీస్ మాజీ చీఫ్‌పై అభియోగాలు మోపుతూ విచారణాధికారి నివేదిక విడుదల చేశారు. 2021లో మోయిస్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో తన వ్యక్తిగత నివాసంలోనే హత్యకు గురికావడం సంచలనం సృష్టించింది. జొవెనెల్ సతీమణి మార్టిన్ మోయిస్, మాజీ ప్రధాని క్లాడె జోసెఫ్ ఈ హత్యకు సహకరించారని పేర్కొన్న అధికారులు, అప్పటి పోలీస్ చీఫ్ లియోన్ చార్లెస్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. హత్య, హత్యాయత్నం, అంతర్గత భద్రతకు వ్యతిరేకంగా కుట్ర వంటి అభియోగాలు నమోదయ్యాయి. పదుల సంఖ్యలో ఉన్నతస్థాయి వ్యక్తుల్ని నిందితులుగా చేర్చుతూ విడుదలైన ఈ నివేదికతో దేశం మరింత అస్థిరతలోకి జారిపోనుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

ఇదిలా ఉండగా, న్యాయమూర్తి హోదాలో ఉన్న అధికారి ఈ కేసును విచారిస్తున్నారు. ఈ దర్యాప్తునకు నేతృత్వం వహిస్తోన్న ఐదో వ్యక్తి ఆయన. హత్యకు గురవుతామనే భయం, ఇతర కారణాలు చెప్పి, మిగతా నలుగురు అధికారులు విచారణ మధ్యలోనే వైదొలగడం విశేషం. 2021లో హైతీ అధ్యక్షుడిగా ఉన్న జొవెనెల్ మోయిస్ (53) హత్యకు గురయ్యారు. అర్ధరాత్రి సమయంలో కొందరు దుండగులు కాల్చి చంపారు. అధ్యక్షుడి ప్రైవేట్ నివాసంలోనే ఈ ఘటన చోటు చేసుకోగా, ఆయన సతీమణి మార్టిన్ మోయిస్ తీవ్రంగా గాయపడ్డారు. 'సాయుధ కమాండో గ్రూపు' సభ్యులే అందుకు కారణమని అప్పటి ప్రధాని జోసెఫ్ ఆరోపించారు. కరీబియన్ దేశాల్లో ఒకటైన హైతీ దుర్భరమైన పేదరికాన్ని అనుభవిస్తోంది. అక్కడ రాజకీయ అస్థిరత, సాయుధ ముఠాల దాడులు సర్వసాధారణం.

## ఉక్రెయిన్‌కు పారిపోయిన రష్యా పైలట్ హత్య!



**మాస్కో, ఫిబ్రవరి 20:** రష్యా నుంచి హెలికాప్టర్‌తో సహా ఉక్రెయిన్‌కు పారిపోయిన ఓపైలట్ స్పెయిన్‌లో హత్యకు గురయ్యాడు. అతడి మృతదేహాన్ని ఫిబ్రవరి 13న దక్షిణ స్పెయిన్‌లోని విల్లాజాయిసా వద్ద గుర్తించినట్లు పేర్కొంది. అది రష్యా పైలట్ మ్యాక్సిమ్ కుజ్‌మినోవ్‌దిగా ప్రభుత్వవర్గాలు వెల్లడించాయి. గతేడాది ఆగస్టులో అతడు ఎంఐ-8 హెలికాప్టర్‌తో సహా పారిపోయి కీవ్ పంచన చేరాడు. ఈ విషయం రష్యాకు అవమానకరంగా మారింది. ఆ తర్వాత ఉక్రెయిన్ పాస్‌పోర్టు లభించింది. దీంతో స్పెయిన్ వెళ్లి జీవిస్తున్నాడు. మ్యాక్సిమ్‌పై గత వారం కాల్పులు జరిగాయి. ఇద్దరు దుండగులు ఒక వాహనంలో వచ్చి దాడి చేశారు. పోలీసులు గాలింపు చేపట్టగా, దగ్ధమైన వాహనం దొరికింది. ఆ కాల్పుల్లో మరణించిన వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. మృతుడు నకిలీ గుర్తింపు పత్రాలతో దేశంలో నివసిస్తున్నట్లు వెల్లడించారు. అతడు రష్యా పైలట్ మ్యాక్సిమ్ అని ఉక్రెయిన్ నిఘా సంస్థ జీయుఆర్ అధికారులు వెల్లడించారు. గతంలో కూడా దేశాన్ని మోసం చేసి ఇతర దేశాల్లో స్థిరపడిన రష్యా సైనిక, గూఢచారులపై ప్రాణాంతక దాడులు జరిగాయి.

2018లో రష్యా గూఢచారి సెర్గీ స్క్రిపాల్, అతడి కుమార్తె యూలియాపై నొవిచోక్ అనే విషపదార్థంతో దాడి జరిగింది. అతడు రష్యా నుంచి పారిపోయి యుకెలో ఉండగా, ఈ హత్యాయత్నం చోటు చేసుకొంది. రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను విమర్శించిన మాజీ సైనికాధికారి అలెగ్జాండర్ లుత్వింకోపై కూడా పోలోనియం అనే విషపదార్థంతో దాడి చేశారు. అతడు చాలా రోజులు ఆసుపత్రిలో చికిత్స పొంది చివరికి ప్రాణాలు విడిచాడు.

## రాహుల్ గాంధీకి అసోం సిఐడి సమన్లు!

**గువహటి, ఫిబ్రవరి 20:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి అసోం సిఐడి త్వరలో సమన్లు జారీ చేయనున్నట్లు తెలిసింది. ఆయన సారథ్యంలోని 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' గత నెల గువహటిలోకి ప్రవేశించిన వేళ పార్టీ కార్యకర్తలు, పోలీసులకు మధ్య ఘర్షణ చోటు చేసుకొంది. దీనిపై రాహుల్‌ను సిఐడి విచారించనుంది. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో రాహుల్‌తో పాటు సీనియర్ నేతలు కెసి వేణుగోపాల్, జితేంద్ర సింగ్, జైరాం రమేశ్, శ్రీనివాస్ బివి, కన్హయ్య కుమార్, గౌరవ్ గొగొయ్, భూపేన్ కుమార్ బోరా, దేబబ్రత సైకియా పేర్లు కూడా ఉన్నాయి. ఈ కేసుకు సంబంధించి పలువురు నేతలకు ఇప్పటికే సమన్లు జారీఅయ్యాయి. ఎమ్మెల్యే జాకీర్ హుస్సేన్ సిక్దార్‌తో పాటు మరో పార్టీ నేతకు అస్సాం పోలీసులు నోటీసులిచ్చారు. ఫిబ్రవరి 23న ఉదయం 11.30 గంటలకు గువహటి నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామన్ కుమార్ శర్మను అధికారులు ప్రశ్నించనున్నారు. కాగా జనవరి 23న రాహుల్ యాత్ర తొలుత గువహటిలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించగా, ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. ట్రాఫిక్ కారణాల దృష్ట్యా నగరంలో దీనికి ప్రభుత్వం అనుమతి నిరాకరించి, బైపాస్ నుంచి వెళ్లాలని సూచించింది. అయితే కాంగ్రెస్ కార్యకర్తలు బారికేడ్లను తోసుకుని ముందుకు దూసుకెళ్లారు. కార్యకర్తలను రాహుల్ రెచ్చగొట్టారని ఆరోపిస్తూ ఆయనపై కేసు నమోదు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఆదేశించారు. ఈ కేసును ఇటీవల సిఐడికి బదిలీ చేశారు.

## 'నారీశక్తి' ఇంతేనా?

### కేంద్రానికి 'సుప్రీం' చురకలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** మహిళా సాధికారికత గురించి మాట్లాడే మీరు ఇక్కడ చూపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సర్వోన్నత న్యాయస్థానం నిలదీసింది. ఇండియన్ కోస్ట్‌గార్డ్‌లో మహిళా అధికారులకు శాశ్వత కమిషన్‌ను నిరాకరించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ సందర్భంగా కేంద్రానికి సుప్రీంకోర్టు అక్షింతలు వేసింది. అర్హులైన షార్ట్ సర్వీస్ కమిషన్డ్ అధికారిణులతో పర్మినెంట్ కమిషన్ ఏర్పాటు చేయడానికి అనుమతి లభించకపోవడంతో ప్రియాంక త్యాగి అనే అధికారిణి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్‌డివై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాల ధర్మాసనం ఆ పిటిషన్‌పై విచారణ జరిపింది. మాట్లాడితే నారీశక్తి, నారీశక్తి అంటారు. దానిని ఇక్కడ చూపించండి. ఆర్మీ, నేవీలో సాధ్యమైనప్పుడు కోస్ట్‌గార్డ్‌లో ఎందుకు వివక్ష మీరు ఎందుకు పితృస్వామ్య విధానం కలిగి ఉన్నారు? కోస్ట్‌గార్డ్ పట్ల ఎందుకు ఉదాసీన వైఖరి. ఈ విషయంలో మీరు అగాధంలో ఉన్నారు. మహిళలను సముచితంగా పరిగణించే విధానాన్ని మీరు రూపొందించాల్సిందే అని కేంద్రాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించింది. త్రివిధ దళాల్లో మహిళలకు శాశ్వత కమిషన్ల ఏర్పాటుపై ఈ న్యాయస్థానం తీర్పులిచ్చినా ఇంకా పాతకాలపు ఆలోచనలతోనే ఉన్నారా? అని ప్రశ్నించింది. అధికారిణులకు 10 శాతం శాశ్వత కమిషన్ మంజూరు చేయవచ్చని కేంద్ర తరఫున వాదనలు వినిపించిన అదనపు సొలిసిటర్ జనరల్ విక్రమ్‌జీత్ బెనర్జీ చెప్పారు. దీంతో 10 శాతమే ఎందుకు మహిళలంటే ఏమైనా తక్కువా? అని ధర్మాసనం ప్రశ్నించింది. నేవీలో మహిళలకు శాశ్వత కమిషన్ ఉన్నప్పుడు కోస్ట్‌గార్డ్ అలా ఎందుకు చేయడం లేదని నిలదీసింది. మహిళలకు శాశ్వత కమిషన్‌పై పితృస్వామ్య విధానాన్ని అవలంభిస్తున్నారని మండిపడింది. అలాగే, స్త్రీ పురుష సమానత్వం ఉన్న విధానాన్ని రూపొందించాలని కేంద్రాన్ని ఆదేశించింది. మహిళలు సరిహద్దులను కాపాడుకోగలిగితే తీర ప్రాంతాలనుకూడా రక్షించుకోగలరని పేర్కొంది. ఆర్మీలో మహిళా అధికారులకు శాశ్వత కమిషన్‌ను మంజూరు చేయాలని 2020లో సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. శారీరక పరిమితులు, సామాజిక నిబంధనలు అనే ప్రభుత్వ వాదనను ఇది తిరస్కరించింది. ఇది సమానత్వ భావనకు విరుద్ధమని, లింగ సమానత్వాన్ని దెబ్బతీసిందని పేర్కొంది.


## అనుచిత వ్యాఖ్యల కేసులో రాహుల్‌కు బెయిల్



**లక్నో, ఫిబ్రవరి 20:** కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన పరువు నష్టం కేసులో కాంగ్రెస్‌అగ్రనేత రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఆరేళ్ల క్రితం నాటి ఈ కేసులో ఉత్తరప్రదేశ్‌లోని సుల్తాన్‌పుర్ జిల్లా కోర్టు తాజాగా బెయిల్ మంజూరు చేసింది. భారత్ జోడో న్యాయయాత్రలో భాగంగా యుపిలోనే ఉన్న రాహుల్ కేసు విచారణ నిమిత్తం మంగళవారం కోర్టు ఎదుట హాజరయ్యారు. 2018 మే నెలలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వెళ్లిన రాహుల్, కేంద్రమంత్రి అమిత్ షాపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. మంగళవారం బెంగళూరులో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, 'రాజకీయాల్లో స్వచ్ఛంగా, నిజాయతీగా ఉంటామని చెప్పే బిజెపి ఓ హత్య కేసులో నిందితుడిని పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకుంది' అని ఆరోపించారు. ఆ సమయంలో అమిత్ షా, బిజెపి జాతీయాధ్యక్షుడిగా ఉన్నారు. ఈ వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర దుమారం రేపాయి. ఈ క్రమంలోనే యుపికి చెందిన బిజెపి నేత విజయ్ మిశ్రా అదే యేడాది ఆగస్టులో రాహుల్‌పై ప్రత్యేక ఎంపి-ఎమ్మెల్యే కోర్టులో ఫిర్యాదు చేశారు. దీనిపై గతంలో పలుమార్లు న్యాయస్థానం ఆయనకు సమన్లు జారీచేయగా రాహుల్ స్పందించలేదు. తాజాగా విచారణకు హాజరవ్వగా, కోర్టు బెయిల్ మంజూరు చేసింది.

## హరియానా ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

### ఫిబ్రవరి 22న చర్చ



**చండీగఢ్,ఫిబ్రవరి 20:** హరియా అసెంబ్లీ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని స్పీకర్ జియన్‌చంద్ గుప్తా అంగీకరించారు. హరియాణా ప్రభుత్వంపై అసెంబ్లీ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని స్పీకర్ జియాన్ చంద్ గుప్తా అంగీకరించారు. మనోహర్ లాల్ ఖట్టర్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానానికి సంబంధిం చిన చర్చను 22న నిర్వహిస్తామని తెలిపారు. ఇటీవ ప్రతిపక్ష నాయకుడు భూపిందర్ సింగ్ హుడా ఖట్టర్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ఆరోపించారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ అవిశ్వాస తీర్మానం తీసుకువస్తుందని ఆయన చెప్పారు. మూడేళ్ల క్రితం బిజెపి,జనతా పార్టీపై కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానం తెచ్చినా అది వీగిపోయింది. కొద్దిరోజుల క్రితం మనోహర్ ఖట్టర్ గతంలో అవిశ్వాస తీర్మానం గురించి ప్రస్తావించారు. ప్రతి సేషన్‌లో తన ప్రభుత్వం పని గురించి తెలుసుకోవడానికి ప్రతిపక్షాలు అలాంటి తీర్మానం ప్రవేశపెట్టాలని సవాల్ విసిరాడు. 90మంది సభ్యుల సభలో బిజెపి 41మంది ఎమ్మెల్యేలు ఉండగా, జననాయక్ జనతాపార్టీకి 10 మంది ఉన్నారు. ఇండియ్‌నేషనల్ లోక్‌దళ్‌కి ఒకరు ఉన్నారు.

## అఖిలేష్ పార్టీని వీడిన ప్రసాద్ మౌర్య

**లక్నో,ఫిబ్రవరి20:** లోక్‌సభ ఎన్నికలకు ముందు స్వామి ప్రసాద్ మౌర్యయ సమాజ్‌వాదీ పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని రాజీనామ చేశారు. అనంతరం ఉత్తరప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు రాజీనామా చేశారు. ఆయన పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ కురాసిన లేఖలో 'మీతో కలసి పనిచేసే అవకాశం వచ్చింది. కానీ నేను జాతీయ ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామాచేసి అనంతరం నాతోచర్చలుజరపడానికి పార్టీ ప్రయత్నించలేదు.

పెద్దలు నాపై వివక్ష చూపిస్తున్నారు. అందుకే నేను నా ప్రాథమిక సభ్యత్వానికి రాజీ నామా చేస్తున్నాను' అంటూ రాసిన లేఖను సోషల్ మీడియాలో షేర్ చేశారు.



# తూర్పుగోదావరి, కాకినాడ
# డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త




## శ్రీ భావనారాయణ స్వామి ఆలయంలో విష్ణు సహస్రనామ పారాయణం

**కాకినాడ రూరల్, ఫిబ్రవరి 20(ప్రభాతవార్త):**



మండలంలో ఎంతో మహిమ కలిగిన పురాతన దేవాలయం స్వయంభు శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ భావనారాయణ స్వామి ఆలయం లో భీష్మ ఏకాదశి పురస్కరించుకుని విష్ణు సహస్రనామ పారాయణాన్ని భక్తులు ఏకాహం 24 గంటలు నిర్విరామంగా నిర్వహించారు. మాఘమాసం శుక్లపక్షంలో వచ్చే ఏకాదశిని భీష్మ ఏకాదశి గా పిలుస్తారు. స్వామివారికి మిక్కిలి ప్రీతికరమైన భీష్మ ఏకాదశి పర్వదినాన ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని ఆలయ చైర్మన్ పుల్ల నారాయణరావు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగుకుండా ఆలయ కార్య నిర్వహణ అధికారి జొన్నాడ భీమశంకరం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు పుల్ల వీర వెంకట సత్యనారాయణ, జోకా సత్తిబాబు, ఘంటసాల బద్రి నారాయణ, పారాయణం భక్తులు శ్రీమన్నారాయణ, భావనారాయణ, పుషయ్య, అన్నదానం కమిటీ సభ్యులు పుల్ల ధర్మరాజు, పుల్ల స్వాములు, కొమర్తి శ్రీను,దేవస్థానం సిబ్బంది ,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ కొండాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం.

**మామిడికుదురు.ఫిబ్రవరి 20 ప్రభాతవార్త.**



మండలం లోని పాశర్లపూడిసెంటర్లో కొలువై ఉన్న శ్రీ కొండాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది.డప్పు వాయిద్యాలు,గరగ నృత్యాలు, బాణాసంచా కాల్పులు,చిత్ర విచిత్ర వేష ధారణలు,భక్తుల కోలాహలం నడుమ జాతర మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది.జాతర సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని పుష్పాలతో,రంగు రంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.ఈసందర్భంగా అమ్మవారిని అత్యధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని ముడుపులు, మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ జాతర మహోత్సవం 25 వ.తేదీ ఆదివారం వరకు జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం నాడు తీర్థం జరిగింది.ఆఖరి రోజైన ఆదివారం ఆలయం వద్ద జరుగనున్న అన్నసమారాధనతో జాతర మహోత్సవాలు ముగుస్తాయని ఆలయ కమిటీ పేర్కొంది.

## గోకవరం లో సినీ పక్కీలో యువతిని కిడ్నాప్

### 30 నిమిషంలో కిడ్నాప్ కేసును సేదించిన ఎస్ఐ కె నాగరాజు

**గోకవరం ఫిబ్రవరి 20 ప్రభాత వార్త**




గోకవరం యువతిని ముగ్గురు మహిళలు ఐ20 కారులో బలవంతంగా కిడ్నాప్ చేసి తీసుకు వెళు తుండగా గోకవరం పోలీసులకు కిడ్నాప్ అయినా బాధితురాలు తల్లి సమాచారం రావడంతో సిరి పక్కిలో ఆగమేగాల మీద కిడ్నాపర్లను పట్టుకొని కారు స్వాధీనం పరుచుకొని ముగ్గురు మహిళలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. వివరాల్లోకి వెళితే గోకవరంలో యువతి ఇంస్టాగ్రామ్ లో కొంతకాలంగా ఒక వ్యక్తితో పరిచయం పెంచుకుంది. ఆ వ్యక్తికి తరచూ మెసేజ్లు పెడుతూ చాటింగ్ చేసుకునేవారు. కొవ్వూరు గ్రామానికి చెందిన మహిళ తన బాయ్ ఫ్రెండ్ కు మెసేజ్లు పెట్టొద్దని వార్నింగ్ ఇచ్చింది. అయినా వినిపించుకోకుండా మెసేజ్లు పెడుతూనే ఉండడంతో. కొవ్వూరు కి చెందిన యువతి మరో ఇద్దరు మహిళలతో ఐ20 కార్ లో గోకవారానికి వచ్చి గోకవరం లో ఉన్న యువతిని తీసుకు వెళుతుండగా కిడ్నాప్ అయిన యువత తల్లి పోలీసువారికి సమాచారం అందించడంతో 30 నిమిషాలలో పోలీసులు కిడ్నాప్ కేసును సేదించారు. కిడ్నాపర్ని పై కేసు నమోదు చేసి కోర్టుకి తరలించారు. కిడ్నాప్ అయినా అమ్మాయిని తల్లిదండ్రులకు అప్పగించడంతో గ్రామస్తులు పోలీస్ వారికి అభినందనలు తెలిపారు




# వైభవంగా అంతర్వేది కళ్యాణం, రథోత్సవం

**అమలాపురం,పిబ్రవరి20,ప్రభాతవార్త**





పురాతన దేవాలయాల్లో ప్రసిద్ధి గాంచిన అంతర్వేది లక్ష్మీనరసింహా స్వామి వారి కళ్యాణం రంగ రంగ వైభవంగా జరిగింది.సాగర సంగంమం చెంతన అలా వైకుంఠం దిగివచ్చిందా అనే విధంగా కల్యాణోత్సవానికి చేసిన ఏర్పాట్లతో భక్తజనం పులకరించింది.స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను కళ్యాణ వేదికపై ఉంచి నిర్వహించిన వేడుకను అశేషంగా తరలివచ్చిన భక్తుల గోవింద నామ స్మరణలతో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య రంగురంగుల సుగంధ భరిత పుష్పాలతో శోభాయమానంగా విద్యుత్ దీప కాంతులు మధ్య లక్ష్మీ నరసింహా స్వామి శ్రీదేవి భూదేవి కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. రాత్రి 10 గంటలకు ఎదురు సన్నాహాలతో ప్రారంభమై కాగా పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు కు చెందిన రాజా కలిదిండి కుమార రామ గోపాల్ రాజా బహుదూర్ స్వామి వారి తరపున, అర్చక స్వాములు అమ్మవారి తరుపున వివాహకర్తలుగా వ్యవహరించారు. అర్ధరాత్రి 12 గంటల 29 నిమిషాలకు ఆరుద్ర నక్షత్ర యుక్త వృశ్చిక లగ్న పుష్కరాశిలో కల్యాణోత్సవం వైష్ణవ సాంప్రదాయ ప్రకారం పాణింగపల్లి శ్రీనివాస్ కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వివిధ రకాల ఆభరణాలను అలంకరించారు. ఆనవాయితీ ప్రకారం టిటిడి, అన్నవరం దేవస్థానం ల నుండి స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, ఎమ్మెల్యేలు రాపాక వరప్రసాద్, పొన్నాడ సతీష్ ,కొండేటి చిట్టిబాబు, కలెక్టర్ హిమాన్ శుక్లా, ఎస్ పి ఎస్ శ్రీధర్ ఇతర అధికార యంత్రాంగం కళ్యాణోత్సవంకి హాజరయ్యారు. అలాగే ఈ కళ్యాణోత్సవంలో మరో విశేషమైన రథోత్సవం మంగళవారం అంతర్వేదిలో ఘనంగా నిర్వహించారు. నూతన దంపతులుగా మూర్తీభవించిన స్వామి అమ్మవార్లను రదంపై ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు.వేలాది మంది భక్తులు రథోత్సవంలో పాల్గొన్నారు.

## జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థులు విజయానికి కృషి చేయాలి

### -రాజమండ్రి రూరల్, అనపర్తి ,రాజమండ్రి సిటీ , రాజనగరం జనసేన ఇన్చార్జిలతో సమీక్షలు

### -జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో,ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త):**

జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థులు విజయానికి కృషి చేయాలని రాజమండ్రి రూరల్, అనపర్తి ,రాజమండ్రి సిటీ , రాజనగరం జనసేన ఇన్చార్జిలతో నిర్వహించిన సమీక్షలో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు.తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి షెల్టన్ హోటల్ లో సోమవారం రాత్రి బసచేసిన పవన్ కళ్యాణ్ ఏవీ అప్పారావు రోడ్ లోని జనసేన పార్టీ కార్యాలయానికి మధ్యాహ్నం 12 గంటలకు పవన్ కళ్యాణ్ చేరుకున్నారు. కార్యాలయం వద్ద ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన అధ్యక్షులు కందుల దుర్గేష్, రాజానగరం జనసేన ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ, రాజమండ్రి సిటీ ఇంచార్జ్ అత్తి సత్యనారాయణ, అనపర్తి జనసేన ఇంచార్జ్ మల్లిడి శ్రీనివాస్, రాజమండ్రి నగర జనసేన అధ్యక్షులు వై శ్రీను తదితరులు పవన్ కు స్వాగతం పలికారు.జనసేన తూర్పుగోదావరి జిల్లా కార్యాలయంలో రాజమండ్రి సిటీ, రాజమండ్రి రూరల్ , రాజానగరం, అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గాల జనసేన ఇన్చార్జిలతో ముఖ్య నాయకులతో పవన్ కళ్యాణ్ ఎన్నికల వ్యూహం, టిడిపి జనసేన సమన్వయం వంటి అంశాలపై నియోజక వర్గాలుగా సమీక్షించారు. ఒక్కో నియోజవర్గం నుంచి ఇంఛార్జి తో పాటు 15 మంది ముఖ్యనాయకులను సమావేశానికి ఆహ్వానించారు. పార్టీ కార్యాలయం వద్దకు పెద్ద సంఖ్యలో జనసైనికులు పార్టీ నాయకులు జిల్లాలోని వివిధ వర్గాల జనసేన ఇన్చార్జిలు తరలివచ్చారు.ముందుగా షెల్టన్ హొటల్ లో పవన్ కళ్యాణ్ ముఖ్య నేతలతో విడివిడిగా చర్చలు జరిపారు.



## జగనన్న సురక్ష అందరికీ శ్రీరామరక్ష

### -మాజీ మంత్రి తోట నరసింహం

**కిర్లంపూడి/గండేపల్లి ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త):**



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందరికీ ఆరోగ్యాన్ని కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష పథకం ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని జగ్గంపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మాజీ మంత్రి, మాజీ పార్లమెంటు సభ్యులు తోట నరసింహం అన్నారు. కిర్లంపూడి మండలం తామరాడ లో గ్రామ సర్పంచ్ తోట అయ్యన్న ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు నిర్వహించిన గ్రామస్తులకు జగనన్న సురక్ష కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## వీరబ్రహ్మేంద్ర స్వామివారి 44 వ వార్షిక మహోత్సవములు

**గోకవరం ఫిబ్రవరి 20 ప్రభాత వార్త**

గోకవరం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గుడి వద్ద ఉదయం 11.03 ని”లకు శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి కళ్యాణం మరియు కలసస్థాపన మహోత్సవములు అత్యంత వైభవంగా జరిగాయి స్వామి వారి భక్తులందరూ వచ్చి స్వామివారి కళ్యాణం తిలకించి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అలాగే మధ్యాహ్నం 12.00 గంటల నుండి అన్నసమరాధన జరిగింది.సాయంత్రం 04.00 గంటలకు స్వామివారి ని రథం లో ఉరేగిస్తూ కోలాటం, బాణసంచాకాల్పులు, తీన్ మార్ బృందం,అమ్మవారి వేషధారణ, కాంతారా, కాళికా మాత, నల్లమరు వేషధారణలతో అత్యంత వైభవముగా ఊరేగింపు చేశారు.ఈ కార్యక్రమంలో మండలం లోని స్వామివారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# పెట్రోల్ బంకుల డీలర్లతో సమావేశం

**యానం ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానంలోని పెట్రోల్ బంకుల డీలర్లతో పరిపాలన అధికారి మునిస్వామి సమావేశం నిర్వహించారు. పెట్రోల్ బంకుల యజమానులు నిర్వహణకు సంబంధించి రికార్డులను సక్రమంగా నిర్వహించేలా పరిపాలనఅధికారి పలు సూచనలు చేశారు. సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పరిపాలన అధికారికి కాలా అనుగుణంగా నివేదికలు సమర్పించాలని బంక్కుల యజమానులకు సూచించారు. బంక్కుల డీలర్లు అందరూ ఖచ్చితమైన నిబంధనలు పాటించాలన్నారు.



# అగ్ని ప్రమాదంలో దగ్ధమైన తాటకిల్లు..

**అంబాజీపేట,ఫిబ్రవరి 20, ప్రభాతవార్త..**

మండలంలోని పుల్లేటికుర్రు శివారు గొల్లగుంట గుబ్బలవారిపాలెంలో మంగళవారం మధ్యాహ్నం తాటాకింటికి నిప్పంటుకుని రూ.1.50 లక్షలు ఆస్థి నష్టం సంభవించింది. దీనికి సంబందించి స్థానికులు, బాధితుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గుబ్బల రామకృష్ణకు చెందిన తాటాకిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా కాలి బూడిదైంది. ఈ ఇంటిలో శ్రీకాకుళంకు చెందిన కొబ్బరి దింపు కార్మికులు అద్దెకు ఉంటున్నారన్నారు. ఈ అగ్నిప్రమాదంలో దింపు కార్మికుల వస్తువులు, రామకృష్ణకు చెందిన గృహోపకర వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. అమలాపురం అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున మంటలను అదుపు చేశారు.



# నామినేటెడ్ పదవులకు ప్రాధాన్యత ఇవ్వరా?

## శిలాఫలకంపై పేరు లేకపోవడంతో అభ్యంతరం..

## గంగలకుర్రు అగ్రహారంలో ప్రోటోకాల్ లొల్లి..

**అంబాజీపేట,ఫిబ్రవరి 20, ప్రభాతవార్త..**



ప్రభుత్వం ద్వారా గుర్తించబడి నామినేటెడ్ పదవులు పొందిన వ్యక్తులకు ప్రాధాన్యత లేదని, రైతు భరోసా కార్యాలయ భవనం ప్రారంభోత్సవ శిలాఫలకంపై తమ పేర్లు ఎందుకు వేయలేదని మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఎం.ఎం.శెట్టి,ఆర్ బి కే చైర్మన్ రాయుడు చంటిలు అభ్యంతరం వ్యక్తం చేశారు. గంగలకుర్రు అగ్రహారంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రంను ప్రారంభించేందుకు పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు మంగళవారం విచ్చేశారు. ప్రారంభోత్సవం శిలాఫలకం ముద్రించడంలో ప్రోటోకాల్ పాటించకపోవడంతో నిరసన వ్యక్తం చేసి, ప్రారంభోత్సవం చేయనీయమని వ్యవసాయ సలహా మండల చైర్మన్,ఆర్బికే చైర్మన్లు, కొంతమంది వైసిపి శ్రేణులు భీష్మించారు. రైతు ప్రతినిధులకు కనీసం మర్యాదనివ్వరా? అంటూ అధికారులపై మండిపడ్డారు. దీంతో ఎమ్మెల్యే చిట్టిబాబు అధికారులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసారు. రైతు ప్రతినిధులకు, వైసీపీ నాయకులకు సర్ది చెప్పి రైతు భరోసా కేంద్రంను ప్రారంభించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించకుండా వెళ్లిపోయారు. తక్షణమే శిలాఫలకాన్ని మార్చాలని అధికారులకు సూచించారు. దీంతో వివాదం కాస్త సద్దుమణిగింది. గంగలకుర్రు అగ్రహారం, గంగలకుర్రు, కె. పెదపూడి, ముక్కామల సర్పంచ్లు దొంగ నాగేశ్వరరావు, కాండ్రేగుల శ్రీనివాసరావు, బండారు వెంకటలక్ష్మి ల అధ్యక్షతన నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాలు, రహదారుల నిర్మాణానికి భూమి పూజలను ఎమ్మెల్యే చిట్టిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ గంగలకుర్రులో నూతనంగా నిర్మించిన వెల్నెసెంటర్ భవనాన్ని రూ.17లక్షలతోను, గంగలకర్రు అగ్రహారంలో ఆర్బీకేను రూ.22.50 లక్షలతోను, ముక్కామలలో గ్రామ సచావాలయ భవనాన్ని రూ.47లక్షలతోను నిర్మించామన్నారు. కె. పెదపూడి శివారు కుడుపూడివారిపాలెంలో ఓఎన్జీసీ నిధులు రూ.8 లక్షలతో 130 మీటర్ల సీసీ రోడ్డు నిర్మించనున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, ఎంపీటీసీలు విత్తనాల దుర్గాభవాని,నెల్లి ఏడుకొండలు, సొసైటీ అధ్యక్షులు దొమ్మేటి సత్యమోహన్, మట్టపర్తి చంద్రశేఖర్,బొంతు శ్రీనివాసరావు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు, వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, ఎంపిటిసిల సమైక్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, వైసీపీ మండల శాఖ అధ్యక్షుడు విత్తనాల శేఖర్, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఎం.ఎం.శెట్టి, నాయకులు పేరి శ్రీను, దొమ్మేటి నాగన్న, రాయుడు కృష్ణ మహేష్, రాయుడు షణ్ముఖ్, బండారు మల్లిబాబు, వాసంశెట్టి పెదబాబు,కాండ్రేగుల గోపి, దొమ్మేటి నాగన్న, పితాని కాళీ, వాసర్ల మరిడి,అంబటి శ్రీను, మంద రాజేష్, ఉందుర్తి ఆనంద బాబు, చింతపల్లి వెంకటేశ్వరరావు,మట్టపర్తి హరి, నేదునూరి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



# గోవింద నామ జపంతో మారుమ్రోగిన పోతుకుర్రు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**



భీష్మ ఏకాదశి పర్వదిన సందర్భంగా సుమారు 30 సంవత్సరాలుగా మానే వెంకన్న బాబు స్వగృహంలో పీఠం పూజింపబడుతున్న శ్రీశ్రీశ్రీ వేంకటేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవాల్లో భాగంగా అఖండ దీపారాధన,శ్రీ రమా సహిత శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి వారి వ్రతం స్వామివారి విశేష అభిషేకాలు అమ్మవార్లకు కుంకుమార్చనలు అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నసమారాధన ఏర్పాటు చేశారు.సుదూర ప్రాంతాలనుండి వచ్చిన వెంకన్న బాబు పీఠం భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# రంపచోడవరం కేంద్రంగా కారం తమ్మన్నదొర జిల్లా ప్రకటించాలి..

## -తమ్మన్న దొర జిల్లా సాధన కమిటీ డిమాండ్

**రాజమహేంద్రవరం రూరల్ ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

1840 లోనే బ్రిటిషు వారికి వ్యతిరేకంగా పోరాటం చేసిన రంపచోడవరం మండలం బందపల్లి గ్రామానికి చెందిన తొలి గిరిజన వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు కారం తమ్మన్నదొర పేరుతో రంపచోడవరం కేంద్రంగా నూతన జిల్లా ప్రకటించాలని కారం తమ్మన్నదొర జిల్లా సాధన కమిటీ డిమాండ్ చేసింది. ఆయన అనుచరుల వివరాలను ప్రభుత్వం సేకరించాలని కమిటీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆదివాసీ మహాసభ న్యాయ సలహాదారు అయినాపురపు సూర్యనారాయణ, కారం తమ్మన్నదొర జిల్లా సాధన కమిటీ తెల్లం శేఖర్ మాట్లాడారు. 1840లోనే కారం తమ్మన్నదొర ఆంగ్లేయులపై తిరుగుబాటు లేవదీసి గెరిల్లా పోరాటం ద్వారా రంప వద్ద క్యాంప్ లో వున్న 12 మంది సైనికులను హతమార్చి తెల్లదొరలకు సవాల్ విసిరారని తెలిపారు. భారత దేశ తొలి గిరిజన వీరునిగా నిలిచారన్నారు. ద్వార బంధాల చంద్రయ్య వంటి పోరాట యోధుడు 1879లో కారం తమ్మన్నదొరను కలిసినట్లు చరిత్రలో ఉందని, తమ్మన్నదొర 1880 వరకు సుదీర్ఘ పోరాటాన్ని కొనసాగించారని ప్రజల విశ్వసిస్తున్నారన్నారు. కారం తమ్మన్నదొర తల నరికి 1880 జూలై 25న కార్బొలిక్ ఆయిల్ లో వుంచి తెల్లదొరలు రాజమండ్రి కోటగుమ్మం వద్ద ప్రదర్శనకు ఉంచారని, తొలితరం తమ్మన్నదొర ఈ కారం తమ్మన్నదొర ఒకరు కాదని, 40 సంవత్సరాలుగా తాము తమ్మన్నదొరను పట్టుకోలేమన్న వాదన సరికాదని వివరణ ఇచ్చారు. అయితే ప్రజలు ఈయనే బందపల్లికి చెందిన కారం తమ్మన్నదొరగా విశ్వసించారని, బ్రిటిషు వారి మాటలను విశ్వసించలేదని అన్నారు. ఇంతటి చరిత్ర కలిగిన స్వాతంత్ర్య సమరయోధుడు కారం తమ్మన్నదొర పేరుతో రంపచోడవరం కేంద్రంగా జిల్లా ప్రకటించాలని, అల్లూరి సీతారామరాజు జిల్లాను రెండుగా విభజించాలని ప్రజల తరపున కోరుతున్నామన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల రెండు ఐ.టి.డి.ఎ.ల పరిధిలో ఉన్న 11 మండలాలకు రంపచోడవరం కేంద్రంగా జిల్లా ప్రకటించాలని కారం తమ్మన్నదొర జిల్లా సాధన కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుందన్నారు. మడకం బంగారుబాబు, పలివెల పోశమ్మ, ఆల్ ఇండియా ట్రైబల్ మంచ్ అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి మద్దిపాటి సతీష్, యలగాడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందించండి.

## .. జడ్పి చైర్మన్... విప్పర్తి.

**మామిడికుదురు.ఫిబ్రవరి 20 ప్రభాతవార్త.**

రాబోయే ఎన్నికల్లో మన అందరి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రతీ ఒక్కరూ సంపూర్ణ సహకారం అందించాలని జడ్పి చైర్మన్, పి.గన్నవరం నియోజకవర్గ ఇంచార్జ్ విప్పర్తి వేణుగోపాలరావు కోరారు.మంగళవారం ఆయన మామిడికుదురు మండలం లోని పాశర్లపూడిలంక గ్రామంలో పర్యటించి స్థానికులను కలుసుకున్నారు.ఎన్నికల సమయంలో పలు పార్టీల వారు వచ్చి అమలుచేయలేని ఎన్నో వాగ్దానాలు చేస్తారని వాటిని నమ్మవద్దని సూచించారు.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని,సంక్షేమ పథకాలు ఏవిధంగా అందుతున్నాయో మీకు తెలుసు అన్నారు.గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్న తేడాను గుర్తించి మరిన్ని సంక్షేమ పథకాలు,అభివృద్ధి కోసం జగన్ సర్కారుకు మద్దతుగా నిలవాలన్నారు.గ్రామంలో ఉన్న బిఆర్.అంబేద్కర్,పూలే విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొమ్ముల రాము, జేసిఎస్ కన్వీనర్ జక్కంపూడి వాసు,పార్టీ నాయకులు జక్కంపూడి తాతాజీ, బాలం రమేష్,బొరుసు నరసింహమూర్తి,ముత్యాల నరసింహారావు,కుడుపూడి రామకృష్ణ,పొలమూరి గోపాల్,ముత్యాల సత్యనారాయణ,పెదమల్లు ప్రతీక్,రొక్కాల వెంకటరావు, కుడుపూడి సత్యనారాయణ, భూపతి రమేష్,అడ్డగళ్ళ సాయిరాం,కొమ్ముల చిన్న,అడ్డగళ్ళ శ్రీను, పిల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ముస్లింల సంక్షేమాని వైఎస్ జగన్ ప్రభుత్వం పెద్దపీట

## ..అబ్దుల్ ఖాదర్

**మామిడికుదురు.ఫిబ్రవరి20 ప్రభాతవార్త.**

ముస్లింల సంక్షేమానికి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్ పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రూ.23 లక్షలతో ముస్లింల స్మశానవాటికల అభివృద్ధి పనుల కార్యక్రమానికి ఛైర్మన్ శ్రీకారం చుట్టారు.దీనిలో భాగంగా మామిడికుదురు గ్రామంలో ఉన్న జన్నతుల్ ఫిర్దోస్ స్మశానవాటిక చుట్టూ నిర్మించే గోడ పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు.అమలాపురం పార్లమెంటు సభ్యురాలు చింతా అనూరాధ తన నిధుల నుంచి స్మశాన వాటికల అభివృద్ధికి రూ.23 లక్షల నిధులు మంజూరు చేశారన్నారు.దీనిలో మామిడికుదురు,అంబాజీపేట, కొత్తపేట,తాండవపల్లి స్మశానవాటికలకు రూ.5లక్షల చొప్పున అల్లవరం స్మశానవాటికకు రూ.3 లక్షలు మంజూరు చేశారన్నారు.దీనిపై ఐదు గ్రామాల ముస్లింలు ఎంపీ అనూరాధ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు.వైసీపీ ప్రభుత్వం ముస్లింలకు చేస్తున్న అభివృద్ధిని గమనించి ప్రభుత్వానికి అండగా నిలవాలని చైర్మన్ అబ్దుల్ ఖాదర్ కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సజ్జాద్ హుస్సేన్,కార్యదర్శి జాఫర్ హుస్సేన్,డైరెక్టర్లు ఎండివై షరీఫ్,ఎండి.రబ్బాని,కర్రార్ హుస్సేన్,సర్పంచ్ గౌస్ మొహిద్దీన్, కమిటీ అధ్యక్షుడు అన్వర్ తాహెర్ హుస్సేన్,అమీర్ హసన్,సులేమాన్ హుస్సేన్, కో.ఆప్షన్ సభ్యుడు నూరైన్ అబ్బాస్,మజహార్ అలీ,అబ్బాస్ అలీ, సరి?ల్ ముస్తఫా హైదర్,ఆబేద్ అలీ, నైనాల సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులపై దాడులు అమానుసం

## -దోషులను శిక్షించాలంటూ నిరసన...

## తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పణ.

**ప్రత్తిపాడు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**

అనంతపురం జిల్లా రాప్తాడులో ఆదివారం జరిగిన సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫోటో జర్నలిస్ట్ శ్రీకృష్ణపై దాడిని ఖండిస్తూ ప్రత్తిపాడులో ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ల జర్నలిస్టుల ఆధ్వర్యంలో మంగళవారం నిరసన చేపట్టారు.జర్నలిస్ట్ శ్రీకృష్ణపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలంటూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేసి అనంతరం తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు.రాప్తాడు ఘటనపై డీజీపీ నిందితులను తక్షణమే అరెస్టు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



# బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

## ఐసిడిఎస్ సిడిపిఓ పూర్ణిమ

**గండేపల్లి ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త):**

జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా అదేశానుసారం జిల్లా స్త్రీ శిశు అభివృద్ధి సంస్థ,డిఆర్.డిఏ సంయుక్తంగా విఓ,విఏ లకు బాల్య వివాహాలు నిర్మూలనా చట్టం బాల బాలికలు యొక్క హక్కులు చట్టాలపై విస్తృత అవగాహన కల్పించుట లో భాగంగా జగ్గంపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ ఎమ్ పూర్ణిమ అధ్యక్షతన గండేపల్లి మండల మహిళా సమాఖ్య హాలు లో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశంలో లీగల్ ఆఫీసర్ ఎమ్.సుధాకర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్ట రీత్యా నేరం అని అలా చేసిన వారికి లక్ష రూపాయలు జరిమానా, రెండు సంవత్సరాలు జైలు శిక్ష విధించబడునని ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు అయితే వారికీ తెలియ జేయాలని లేక 1098 చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నంబర్కి ఫోన్ చేసి చెప్పాలన్నారు.కౌన్సిలర్ దుర్గారాణి మాట్లాడుతూ సమాజంలో బాల బాలికలు ఎదుర్కుంటున్న సమస్యలు గురించి వాటికి గల చట్టాలు గురించి బాలికల విషయంలో సురక్షిత స్పర్శ అసురక్షితం స్పర్శ గురించి, వేధింపులకు గురి అయిన బాలిక యొక్క లక్షణాలు ఏవిధంగా ఉంటాయి వారిని ఏ విధంగా గుర్తించాలి అనే విషయాలు తెలిపారు. సిడిపిఓ పూర్ణిమ మాట్లాడుతూ అంగన్ వాడి సెంటర్ నందు అందిస్తున్న పౌష్టికాహారం అందరు సద్వినియోగం చేసుకోవాలని టీనేజ్ ప్రెగ్నెన్సీలు వల్ల పుట్టబోయే బిడ్డకు తల్లికి ప్రమాదమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎపిఎం సన్యాసి రావు, ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ కరినున్నిష ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# పనులు చేస్తుండగా ఉపాధి హామీ కూలీ మృతి..

**అంబాజీపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త..**



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు చేస్తుండగా మహిళా కూలీ ఆకస్మికంగా మృతి చెందింది. ఉపాధి ఎపీఓ బొంతు చంద్రమోహన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గంగలకుర్రు అగ్రహారంలో మంగళవారం ఉపాధి పనులు చేస్తుండగా గ్రామానికి చెందిన గోసంగి వెంకట నర్సమ్మ (67) కళ్లు తిరుగుతున్నాయంటూ ఒక్కసారిగా కుప్పకూలిపోయిందన్నారు. దాంతో అక్కడు ఉన్న తోటి ఉపాధి కూలీలు 108కు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది వెంకటనర్సమ్మ అప్పటికే మృతి చెందినట్లు చెప్పారన్నారు. మృతురాలికి ముగ్గురు కుమార్తెలు, ఇరువురు కుమారులు ఉన్నారు.

# దీర్ఘకాల సమస్యకు పరిష్కారం

## రోడ్డు పనులు ప్రారంభించిన. హెూం మంత్రి వనిత.

**గోపాలపురం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**

. ఏజెన్సీ మైదాన ప్రాంతాలకు ప్రధాన రహదారి అయిన గోపాలపురం దొండపూడి ఆర్ అండ్ బి రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం దొరికింది దీర్ఘకాల సమస్యగా ఉన్న ఈ రోడ్డు పునర్నిర్మాణ పనులను మంగళవారం రాష్ట్ర హెూం శాఖ మంత్రి తానేటి వనిత శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించి పనులను ప్రారంభించారు 12 కిలోమీటర్ల దూరం ఉన్న ఈ రోడ్డు పునర్నిర్మాణ పనులకు రెండు కోట్ల యాభై లక్షల రూపాయలు నిధులు అయ్యాయని మంత్రి వనత ఈ సందర్భంగా తెలిపారు గత కొన్నేళ్లుగా ఈ రోడ్డు గురించి ఎవరూ పట్టించుకోకపోవడంతో పెద్ద పెద్ద గోతుల పడి వాహన చోదకులు ప్రత్యక్ష నరకాని చూశారు దీంతోట ఎమ్మెల్యే . తలారి వెంకట్రావు రోడ్డు సమస్యను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్లి .నిధులు మంజూరు చేయించారు అయితే పెట్టకేలకు ఎట్టకేలకు మంత్రి తానేటి వనిత గోపాలపురంలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు .అనంతరం మండలంలోని . భీమోలు గ్రామంలో జరుగుతున్న అక్కదేవతల ఉత్సవాలకు మంత్రి వనిత తో పాటు నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు గోపాలపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో మంత్రి వనిత పాల్గొని మంచి సేవలందించిన వాలంటీర్లకు బహుమతులు అందజేసి ప్రోత్సాహకుహుమతులను కూడా మంత్రి చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్ర మాల లో రాష్ట్రఅతిరాస కార్పొరేషన్ చైర్మన్ ఇళ్ల భాస్కరరావు నియోజకవర్గ పరిశీలకులు ఘనమని వెంకటేశ్వరరావు గోపాలపురం ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ సొసైటీ చైర్మన్ కె రామ్మోహన్ రెడ్డి ప్రభుత్వ కళాశాల చైర్మన్ శ్రీరామమూర్తి కప్పల వరలక్ష్మి స్థానిక ప్రజాప్రతినిధులు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు నాయకులు కార్యకర్తలు వాలంటీర్లు పాల్గొన్నారు



# ఓటర్ల జాబితా సవరణలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

## ఎలక్ట్రోరల్ రెజిస్ట్రేషన్ అధికారి కృష్ణమూర్తి

**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**

ఓటర్ల జాబితా సవరణలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎలక్ట్రోరల్ రెజిస్ట్రేషన్ అధికారి పి. కృష్ణమూర్తి అన్నారు. తహశీల్దారు కార్యాలయంలో ఓటర్ల జాబితా సవరణ పై తహశీల్దారు రాజ్ కుమార్ సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్ఓ మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గంలో 2,30,370 ఓటర్లు ఉన్నారని, కొత్తపల్లి మండలంలో 64, 966 మంది ఓటర్లు ఉండగా పురుష ఓటర్లు 32, 445, మహిళా ఓటర్లు 32,551మంది ఉన్నారన్నారు. ఎన్నికల సమయం వరకూ ఓటర్ల నమోదుకు అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా జాబితాలో చేర్పులు, మార్పులు, నమోదు, తొలగింపుకు సంబంధించి సిబ్బంది ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. జాబితా లో తప్పులు ఉంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# ప్రధాని విశ్వకర్మ యోజనపై అవగాహన

**అమలాపురం,ఫిబ్రవరి20,ప్రభాతవార్త.**

ప్రధాని విశ్వకర్మ యోజన పథకంపై అవగాహన కార్యక్రమం కలెక్టరేట్ స్పందన భవనంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఎస్ఎంఈ డైరెక్టర్ చంద్రమౌళి ఆధ్వర్యం వహించగా ది అమలాపురం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోణం సత్య వర ప్రసాద్ అతిథిగా హాజరయ్యారు. చాంబర్ లోఉన్న స్వర్ణకార సంఘం,టైలరింగ్ అసోసియేషన్ సభ్యులు,చేతి వృత్తుల వారు హాజరయ్యారు. ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం గురించి అవగాహన కల్పించారు. ప్రతి సభ్యుడికి పిఎం విశ్వకర్మ సర్టిఫికెట్ కలిగి ఉండాలని, ప్రతి చేతి వృత్తుల వారికి లక్ష రూపాయలు ప్రభుత్వ రాయితీ పై ఋణం ఇచ్చి ప్రోత్సహిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు తాళాబత్తుల అప్పలా చార్యులు (చినబాబు),టైలరింగ్ అసోసియేషన్ అధ్యక్షులు విత్తనాల కృష్ణారావు,తిక్కా త్రిమూర్తులు,స్వర్ణకార సంఘం అధ్యక్షులు భరణి కాని బాబు, కోసూరి చిన్న,పుల్లేటికుర్తి భాస్కరరావు,ఇంజివరపు జేజే తదితరులు పాల్గొన్నారు

# రానున్న ఎన్నికల్లో స్థానికులకే టిడిపి టికెట్టు కేటాయించాలి.

**మామిడికుదురు,ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త).**



రానున్న ఎన్నికల్లో పి .గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా స్థానికులకే టికెట్ కేటాయించాలని నియోజకవర్గ ఎస్సీ సెల్ కమిటీ సమావేశం తీర్మానించింది. మంగళవారం నగరం గ్రామంలోని నియోజకవర్గస్థాయి ఎస్సీ సెల్ కమిటీ అత్యవసర సమావేశం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జాలెం సుబ్బారావు అధ్యక్షతన జరిగింది.. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉన్న పి. గన్నవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా స్థానికులకే అవకాశం కల్పించాలని కోరారు . పార్టీలో కష్టపడి పనిచేసే వారిని గుర్తించి వారికి టికెట్ కేటాయిస్తే అభ్యర్థి విజయం సునాయాసం అని పేర్కొన్నారు.. అదేవిధంగా పి. గన్నవరం నియోజకవర్గం అధ్యక్షులుగా ఉన్న గుమ్మడి వెంకటేశ్వరరావు పనితీరు పట్ల పార్టీ శ్రేణులు అసంతృప్తితో ఉన్నారని, గుమ్మడి ఒంటెద్దు పోకడను అవలంబిచడం వల్ల వ్యతిరేకత ఉందని ,కేవలం కొంతమందితో మాత్రమే ఆయన ప్రయాణం చేస్తున్నారని, నియోజకవర్గంలో ఉన్న కార్యకర్తలను కలుపుకోవడంలో విఫలం చెందారని, తక్షణమే గుమ్మడిని పదవి నుంచి తొలగించి కష్టపడి పని చేసే వారికి అవకాశం కల్పించాలని కోరారు. గత నాలుగు దశాబ్దాలుగా టిడిపిలో సీనియర్ నాయకులుగా ఉన్న జాలెం సుబ్బారావు పి.గన్నవరం నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుగా ఉన్నారని ఆయనకి అధ్యక్ష పదవికి కేటాయించాలని కోరుతూ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ తీర్మానాన్ని నియోజకవర్గ టూ మెన్ కమిటీకి, జిల్లా కమిటీకి ,రాష్ట్ర కార్యాలయానికి కూడా పంపిస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటినుండి దళితులపై దాడులు పెరిగిపోయాయని కీలక పదవిలో ఉన్న గుమ్మడి దాడులను ఖండించడం లేదన్నారు. ప్రభుత్వం సలహాదారుడు జూపూడి ప్రభాకర్ ఇటీవలే మాట్లాడుతూ విదేశీ విద్యకు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు తొలగించినా పర్వాలేదని వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం దారుణమని ,తన వ్యాఖ్యలు ఉపసంహరించుకొని ,తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పలు పార్టీ సభలలో రాష్ట్ర అభివృద్ధి కోసం వివరించకుండా కేవలం ప్రతిపక్ష పార్టీల నేతలపై వ్యంగ్యంగా వివాదాలు తలెత్తే విధంగా వ్యాఖ్యలు చేయడం దౌర్భాగ్యమని, ప్రతిపక్ష నేతలపై పెట్టే శ్రద్ధలో కనీసం ఒక వంతు అయినా పెట్టుబడులు ,ఉద్యోగ కల్పనలో పెడితే రాష్ట్రం అభివృద్ధి చెందేదని ఏద్దేవ చేశారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి హెచ్ ఆర్ డి కమిటీ సభ్యులు నేదురి వీర్రాజు, మామిడి కుదురు,పి. గన్నవరం ,అయినవిల్లి మండలాల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొంతు ఏడుకొండలు, ఉంద్రాజవరపు ప్రభుదాస్, మోర్తా సత్తిబాబు, తోత్తరమూడి సర్పంచ్ వారా లక్ష్మీ నరసింహ రామ్, ఆదుర్రు సర్పంచ్ బళ్ల శ్రీనివాస్ ,నగరం సర్పంచ్ జాలెం రమణ కుమారి ,ఎస్సీ సెల్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి పెదపూడి రాము, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెదపూడి శ్రీనివాస్ ,జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మోర్తా వెంకటేశ్వరరావు ,పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యదర్శి గోగి రమేష్ , పి నియోజకవర్గం లీగల్ సెల్ అధ్యక్షులు బడుగు జోగేష్, జిల్లా కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి నక్కా సత్యనారాయణ ,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు నేదునూరి వెంకటరమణ బాబు, బూతు కమిటీ కన్వీనర్ నేదునూరి బాబులు ,మాజీ ఎంపిటిసి పాలమూరి సత్తిబాబు ,తాడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యానాం లయన్స్ క్లబ్ పిల్లారాయకు 4 అవార్డులు ..

**యానం ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో రీజియన్-1 నిర్వహించిన కాన్ఫరెన్స్లో యానాం లయన్స్ క్లబ్ పిల్లారాయకు 4 అవార్డులు వచ్చినట్లు మంగళవారం లయన్స్ అధ్యక్షుడు పులవర్తి శ్రీను తెలిపారు. బిఆర్కె కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డులను కార్యవర్గ సభ్యులు అందుకున్నారన్నారు. వివిధ రంగాలైన బెస్ట్ ప్రెసిడెంట్, బెస్ట్ విజన్ ప్రోగ్రామ్, ఎప్రియేషన్ క్లబ్, బెస్ట్ నీడిప్రోగ్రామ్స్కు ఈ అవార్డులు వచ్చాయన్నారు. రీజియన్ చైర్మన్ ముదునూరి శ్రీరామరాజు, డిస్ట్రిక్ట్ గవర్నర్ వేలూరి సూర్యనారాయణ, యానాం లయన్స్ క్లబ్ పిల్లారాయకు చెందిన పన్నెండు మంది సభ్యులు పాల్గొన్నారు.




# శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం

**యానం ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**




యానం నియోజకవర్గం యానంలోని విద్యుత్ వినియోగదారులకు శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ లంక కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ శాఖ( ఏపీ ట్రాన్స్కో) అదనపు హై టెన్షన్( ఈ హెచ్ టి) విద్యుత్ వైర్ల మరమత్తులు మరియు నిర్వహణ చేయుటకు 23-02-2024 శుక్రవారం ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు యానాం నియోజకవర్గం అంతటికీ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. కావున వినియోగదారులు అందరూ సహకరించాలని కోరారు.




# క్రైస్తవుల సమస్యలను పరిష్కరించే ఘనత చంద్రబాబుది.

## తెదేపా గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ మద్దిపాటి..

**గోపాలపురం, ఫిబ్రవరి 20.( ప్రభాత వార్త)**



తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో క్రైస్తవుల సమస్యలను పరిష్కరించిన ఘనత చంద్రబాబుది, గెలుపు కోసం ప్రార్థించాలని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జి మద్దిపాటి వెంకటరాజు కోరారు. మంగళవారం స్థానిక గోపాలపురంలో తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు జేష్ఠ. శ్రీధర్ నివాసము వద్ద మండల పరిధిలోని దైవ సేవకుల ఆత్మీయ సమావేశము మండల పార్టీ అధ్యక్షుడు రొంగల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలపురం మండల పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు దైవజనులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. అనంతరం వారి ఉద్దేశించి మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ అధికారుల కొరకును పాలకుల కొరకును ప్రజలందరి కొరకును ప్రార్థించమని పరిశుద్ధ గ్రంథము తెలుపుతుందని ఆ పాలకులు ప్రజాప్రతినిధులు అధికారులు నమ్మకమైన వారుగా ఉంటే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు ముఖ్యంగా సంఘాలలోని మీకు అప్పగించబడిన కుటుంబాలను గూర్చి వారి పిల్లల భవిష్యత్తును గూర్చి ఆలోచించి ఉత్తమమైన భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే క్రమంలో సరైన పాలకులను గెలుపు కోసం గూర్చి కూడా ప్రార్థించాలన్నారు. ప్రస్తుత సమాజంలో రుగ్మతలు హత్యా రాజకీయాల వైపు పయనిస్తున్నాయని ఇది చెడ్డ సంస్కృతికి కారణమన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి వారి విద్య వైద్య ఆర్థిక అభివృద్ధికి విశేష కృషి చేసిందని గుర్తు చేశారు. నేను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి విదేశాలలో ఉద్యోగం చేస్తూ పలు సామాజిక వర్గాల పిల్లల విద్యాభివృద్ధి కొరకు పాటుపడ్డానని ప్రస్తుతం తెదేపా ప్రభుత్వంలో మీ ఆశీర్వాదాన్ని బట్టి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.అనంతరం దైవజనులకు నాయకుల చేతుల మీదుగా నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొర్లపాటి రాము, వడ్లమూడి రమేష్, జ్యేష్ఠ శ్రీధర్, గద్దె. హరిబాబు, నూతంగి.దొరబాబు, య%శీ%ట్రప్రగడ. మంగారావు, పాస్టర్ ఫెలోషిప్ తానేటి రాజు, గల్లా ఎలీషా, జకరయ్య, సామ్యూల్ రాజు, యేసు రాజు, 150 మంది పాస్టర్లు పాల్గొన్నారు.

# ఓఎన్జీసీ ప్లాంట్ ఎదుట నిరసన

## గ్రామాన్ని దత్తత తీసుకోవాలని డిమాండ్

**అల్లవరం, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త) :**

బోడసకుర్రు గ్రామాన్ని ఓఎన్జీసీ దత్తత తీసుకుని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు గ్రామ సర్పంచి రొక్కాల విజయలక్ష్మి. ఈమేరకు గ్రామంలోని జి.సి.ఎస్ ఎదుట గ్రామస్తులతో కలసి ప్లేకార్డులను ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. అనంతరం ఓఎన్జీసీ అధికారులకు వినతిపత్రాన్ని అందించారు. గ్రామ పరిధిలో విస్తృతంగా కార్యకలాపాలు చేపడుతున్న ఓఎన్జీసీ ఆ స్థాయిలో తమ గ్రామానికి సి.ఎస్.ఆర్ కింద నిధులు విడుదలచేయటం లేదని విమర్శించారు. గ్రామంలో రోడ్లు, త్రాగునీరు, విద్య, వైద్యం వంటి ప్రాథమిక మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. గ్రామస్తులు ముఖ్యంగా తెల్లకార్డుదారులకు పండుగల సందర్భంగా నిత్యావసరాలతో కూడిన కిట్లను అందచేయాలని, మత్స్యకార ప్రాంతాలలో తుఫాను షెల్టర్లను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఓఎన్జీసీ కార్యకలాపాల కారణంగా మత్స్యకారులు తమ వృత్తికి దూరమవుతున్నారని వారిని ఓఎన్జీసీ అన్ని విధాల ఆదుకోవాలన్నారు. ఇక ఆ సంస్థ కార్యకలాపాల వల్ల దెబ్బతిన్న, భావిష్యత్తులో దెబ్బతినే అవకాశం వున్న ఇళ్ళను సంస్థ తమ నిధులతో కొత్త ఇళ్ళను నిర్మించి ఇవ్వాలని, బోడసకుర్రు గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు తదితర వాటిని పంపిణీ చేయాలని కోరారు. గ్రామంలో ఉన్న నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు అందించి స్వయం ఉపాధి కొరుకు చేయూతను అందించాలని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని స్థానికులకే ఓఎన్జీసీ ప్లాంటులో అవకాశం కల్పించి స్థానికేతరుల ప్రాధాన్యతను తగ్గించాలని డిమాండ్ చేశారు. లింకు రోడ్లు నిర్మించేందుకు, హెల్త్ సెంటర్ నిర్మాణాలకు సి.ఎస్.ఆర్ నిధులను మంజూరు చేయాలని కోరారు. స్మశాన వాటికలు లేక ఇబ్బంది పడుతున్న గ్రామస్తులకు స్మశాన వాటికల కొరకు స్థలం ఏర్పాటు కొరకు నిధులు కేటాయించి, అభివృద్ధి చేయాలని వ్యక్తి గత మరుగు దొడ్ల నిర్మాణం కొరకు నిధులు కేటాయించాలని వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు వాటర్ టాంకర్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతాశ్రీనివాస్, ఉప సర్పంచి అడపా వెంకటేశ్వరరావు, ముత్యాల బాబి, దొమ్మేటి బావన, మల్లిపూడి నవీన్, రోల్ల అంజి బాబు, మోసుగంటి దుర్గారావు, నేరేడుమిల్లి శ్రీను, రొక్కాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



# ఆ యానిమేటర్ ను విధుల్లో కొనసాగిస్తే ఆందోళన తప్పదు

## మండలపరిషత్ లో వాడీవేడిగా గూడాల అంశం

**అల్లవరం, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త) :**



గూడాల మూడో గ్రామైఖ్య సంఘం వివో అక్రమాలకు పాల్పడ్డ అభియోగాలపై విధుల నుండి దూరంగా ఉంచిన ఆ యానిమేటర్ ను తిరిగి విధుల్లోకి తీసుకునేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఆమెను విధుల్లోకి తీసుకుంటే ఆందోళన తప్పదన్నారు గూడాల సర్పంచి దాకారపు చిరంజీవి మండలపరిషత్ సర్వసభ్యసమావేశం మండలాధ్యక్షుడు యిళ్ల శేషారావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో గూడాల యానిమేటర్ జి.వెంకటరమణ అంశంపై ఎపిఎం షేక్ సయ్యద్ ను ఆయన నిలదీశారు. ఓ దశలో ఎపిఎం సైతం నిస్సాహకతను వ్యక్తం చేశారు. దీనిపై ఇప్పటికే అమరావతి స్థాయిలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామని అవసరమైతే చట్టపరంగా కోర్టును సైతం ఆశ్రయిస్తామని సర్పంచి హెచ్చరించారు. ఇదే అంశంపై మండలపరిషత్ లో పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు మాట్లాడారు. డ్వాక్రా సంఘాల వద్ద బ్యాంకులు ఇచ్చే రుణాలలోసైతం లక్షకి ఇంత అని మామూళ్లు వసూళ్లుచేస్తున్నా అధికారులు పట్టించుకోవటంలేదని విమర్శించారు కొమరగిరిపట్నం ఎంపీటీసీ సభ్యుడు పెశ్చెట్టి వెంకటేశ్వరావు, కోఆప్షన్ సభ్యుడు తుమ్మలపల్లికి చెందిన జెమ్స్ సైతం కొందరు డ్వాక్రా యానిమేటర్లు వసూళ్లుకు పాల్పడుతున్నారని విమర్శించారు. సభలో వచ్చిన అంశాలపై తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు సాధనాల వెంకట్రావు డిమాండ్ చేశారు. మొత్తానికి డ్వాక్రాసంఘాల అంశంపైనే మండలపరిషత్ సర్వసభ్యసమావేశంలో సుదీర్ఘంగా చర్చసాగింది. తాగునీటి సమస్యలపై కొమరగిరిపట్నం సర్పంచి రాకాపు విజయలక్ష్మి ప్రశ్నించారు. పాఠశాల నిర్మాణం కాకపోవటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తుమ్మలపల్లి, కోడురుపాడు ఎంపీటీసీ సభ్యులు పులుసుగంటి రాజేశ్వరి, గుబ్బల రంగనాధస్వామిలు ప్రశ్నించారు. పక్కా ఇళ్లకోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నారని నూతనంగా ఇళ్లు ఎప్పుడు మంజూరుచేస్తారంటూ అల్లవరం 2 ఎంపీటీసీ సభ్యురాలు నిశ్చనకోళ్ల మౌనిక వరలక్ష్మి ప్రశ్నించారు. ప్రతిపాదనలు పంపామని ప్రభుత్వం నుండి మంజూరై రావాలంటూ యధావిధిగా పాత సమాధాన్నే ఈ సారి సమావేశంలోనూ కొనసాగించారు హౌసింగ్ అధికారులు. ఇదిలా ఉంటే అంతర్వేది కళ్యాణ మహెూత్సవం సందర్భంగా పలువురు అధికారులకు అక్కడ విధులకు నియమించినందున మండలపరిషత్ సమావేశానికి అధికారుల హాజరుశాతం తక్కువగా నమోదైంది. ఇక 15వ ఆర్థిక సంఘం నిధులతోపాటు మండలపరిషత్ సాధారణ నిధుల నుండి వివిధ ఖర్చులకు సంబంధించి పనులను సభలో సమావేశంలో ప్రవేశపెట్టి ఆమోదం తీసుకున్నారు. మండలాధ్యక్షుడు యిళ్ల శేషారావు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయ మిత్రుల సహకారంతో ఇటీవల కాలంలో పలు విభాగాల్లో అల్లవరం మండలం ముందువరసలో నిలిచిందని అభిప్రాయపడ్డారు. ఇదే రీతిలో మునుముందు పనిచేయాలని ఎంపీడీవో కృష్ణమోహన్ కు సూచించారు. ఈ సమావేశంలో అమలాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డి.డోలామణి, జెడ్పీటీసీ సభ్యురాలు కొనుకు గౌతమి మహేష్, మండలపరిషత్ ఉపాధ్యక్షురాలు వడ్డి గంగ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు సౌకర్యంగా రోడ్డు నిర్మాణం

**గోపాలపురం ఫిబ్రవరి 20,(ప్రభాతవార్త):**

గోపాలపురం మండలంలోని భీమోలు గ్రామంలో 200 సంవత్సరాల క్రితం రెడ్డి రాజుల పాలనలో నిర్మించిన అక్కదేవతల దేవాలయం వరకు రోడ్డు నిర్మాణం చేయడానికి చిత్తశుద్ధితో ఉన్నామని గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణరాజు అన్నారు. ప్రతిఏటా భీష్మ ఏకాదశి రోజున జరుగుతున్న అక్కదేవతల ఉత్సవాలను మంగళవారం సువర్ణ రాజు సందర్శించారు. ఈ సందర్భంగా భక్త కోలాట భజన బృందాని కియన వెయ్యి రూపాయలు అందజేశారు అదేవిధంగా ఉత్సవాలకు వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు భోజనాలలో జిలేబిని సువర్ణ రాజు పంపిణీ చేశారుం నుంచి అక్కదేవతల నుంచి అక్కదేవతల గుడి వరకు రోడ్డు అధ్వానంగా ఉండడంతో ఆయన స్పందించారు ఈ %స్త్ర% సందర్భంగా సువర్ణరాజు మాట్లాడుతూరీ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన కూటమితో ప్రభుత్వ ఏర్పాటు అవుతుందని ఇది . తధ్యం అన్నారు అధికారంలోకి రాగానే గ్రామం నుంచి గుడి వరకు రోడ్డు నిర్మాణం చేయడం జరుగుతుందని సువర్ణరాజ్ను తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ఉమామహేశ్వర రావు, కోడి దేవి ప్రసాద్, దాకవరపు అప్పారావు, గెద్దాడ సత్యనారాయణ, మధ్యాహ్నంపు రాంపండు, జోగేంద్ర ప్రసాద్, వేణు, ఉదయ్, రమేష్, సత్యనారాయణ, భగవాన్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి కృషి..

## పాత్రికేయుల ఆత్మీయ సమావేశంలో ఇన్చార్జ్ వరుపుల సుబ్బారావు హామీ...

**ప్రతిపాడు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**

నియోజకవర్గంలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వరుపుల సుబ్బారావు పేర్కొన్నారు. జర్నలిస్టుల సహకారం తనకు ఎల్లప్పుడూ ఉండాలని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండే పాత్రికేయులంటే తనకు ఎంతో గౌరవమని ఈ సందర్భంగా తెలియజేసుకున్నారు. మంగళవారం స్థానిక లైన్స్ క్లబ్ లో నియోజకవర్గస్థాయి ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా పాత్రికేయులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ప్రభుత్వం నిబంధనలతో మండల విలేఖరులకు ప్రెస్ అక్రిడిటేషన్ కోల్పోవడం జరిగినదనీ, నిబంధనలు సడలించి మండల కేంద్రంలో పనిచేసేవారికి అక్రిడిటేషన్లు మంజూరయ్యేలా చొరవ తీసుకోవాలని పాత్రికేయులు కోరారు. సుదీర్ఘకాలంగా జర్నలిస్టులకు హౌస్ సైట్లు,హౌసింగ్ స్కీములు ఇస్తామన్న హామీలు నెరవేరలేదని,ప్రస్తుతం ఇంటి స్థలానికి దరఖాస్తు చేసుకోవాలంటే అక్రిడిటేషన్ అవసరమని దానికోసం జిల్లా కలెక్టర్ తో సంప్రదించి అక్రిడేషన్ లేని విలేకరులకును గుర్తించి ఇళ్ల స్థలాలు ఇప్పించవలసిందిగా మీడియా ప్రతినిధులు కోరారు.జర్నలిస్టుల సమస్యలపై నియోజకవర్గ ఇన్చార్జ్ వరుపుల సుబ్బారావు సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేఖరులు. జడ్పిటిసి బెహరా రాజరాజేశ్వరి, ఎంపీపీ గోళ్ళ క్రాంతి సుధాకర్ సర్పంచులు, వైస్ ఎంపీపీలు, మండల కన్వీనర్లు తదితర రాజకీయ ప్రతినిధులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ సమస్యలపై చర్యలు తీసుకుంటున్న పలు శాఖ అధికారులు

**గోకవరం ఫిబ్రవరి 20 ప్రభాత వార్త**

ఏజెన్సీ ముఖద్వారమైన గోకవరం మండలంలో తానా సెంటర్ సమీపంలో ఉన్న 115 సంవత్సరాల గడిచిన పురాతన ఇరుకు వంతెన వద్ద ప్రతిరోజు ఉదయం సాయంత్రం సమయాల్లో ట్రాఫిక్ అంతరం ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ ప్రజలు వాహనదారులు అధికారులకు ఫిర్యాదు ఇవ్వడంతో. దానిపై చర్యలు తీసుకుంటామని రెవిన్యూ శాఖ పోలీస్ శాఖ పంచాయతీ అధికారులు తొందరలోనే రోడ్డుపై దుకాణాలు పెట్టిన వ్యాపారస్తులకు నోటీసులు జారీ చేస్తామని గోకవరం పంచాయతీ కార్యదర్శి టంకాల శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ.. గోకవరంలో ఉదయం సాయంత్రం సమయంలో ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు గ్రామ ప్రజలు ప్రతిరోజు ఇబ్బందులు పడుతున్నామని తమ దృష్టికి రావడంతో. సంబంధిత అధికారులతో మాట్లాడి వాహనదాలకు ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపడతామని సెక్రటరీ శ్రీనివాసరావు తెలిపారు. ఈసారి ఎవరు చెప్పినా సహించేది లేదని రోడ్డుపై ఉన్న దుకాణాలన్నీ తొలగించడం జరుగుతుందని ఎవరైనా అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని అన్నారు. తొందరలోనే రోడ్డుపై దుకాణదారులకు నోటీసులు జారీ చేసి దుకాణాలను తొలగించి ట్రాఫిక్ సమస్య నుంచి వాహనదారులను ప్రజలను విముక్తి కలిగిస్తామని



# చర్చి దగ్ధం చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలి

## - ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం సమర్పించిన క్రైస్తవ సంఘాల ప్రతినిధులు

**కొత్తపేట ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)**

ఆత్రేయపురం మండలం వద్దిపర్రులో సోమవారం పాస్టర్ దాసరి మోజెస్ కు చెందిన బైబిల్ మిషన్ బెతెస్థ స్వస్థత శాలను (చర్చి) దగ్ధం చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కొత్తపేట ఆర్డీవోకు మంగళవారం క్రైస్తవ సంఘాల ప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు కార్ల్ డేవిడ్ మాట్లాడుతూ వద్దిపర్రు గ్రామంలో కాలువ రేవు ప్రక్కన గత 12 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న చర్చిలోకి ఆదివారం అర్ధరాత్రి దాటాక సుమారు ఒంటిగంట సమయంలో గుర్తు తెలియని దుండగులు ప్రవేశించి సుమారు రూ. 3.50 లక్షల విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలను ధ్వంసం చేసి, మోటార్ సైకిల్ కు నిప్పంటించారని దీంతో చర్చి పూర్తిగా మంటల్లో దగ్ధమైందని తెలిపారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని, పోలీసులు దర్యాప్తు చేపట్టి దీనికి కారణమైన దుండగులను పట్టుకుని, చట్ట ప్రకారం తగిన శిక్ష వేయాలని డిమాండ్ చేసారు. ఇటువంటి అనైతిక చర్యలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా సెక్రెటరీ పాస్టర్ ఎం.యెహోషువ, వైస్ ప్రెసిడెంట్ యు. భాస్కరరావు, కొత్తపేట జోన్ గౌరవ అధ్యక్షుడు డేవిడ్ రాజు, జిల్లా అడ్వైజర్ అభెద్నెగో, విల్సన్, ఏసుదాస్, ప్రసాద్,రాబర్ట్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా విమాన వెంకటేశ్వర స్వామి శిఖర ప్రతిష్ట ప్రారంభం.

**ఆత్రేయపురం, ఫిబ్రవరి 20( ప్రభాత వార్త )**

కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మంగళవారం ఘనంగా విమాన వెంకటేశ్వర స్వామి శిఖర ప్రతిష్ట పూజా కార్యక్రమాలు ఆగమ శాస్త్రానుసారం ఆలయ అర్చకులు వేద పండితుల బృందం సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఆలయ ఈవో డిప్యూటీ కమిషనర్ బి హెచ్ వి ఎస్ ఎన్ కిషోర్ కుమార్ , కమిటీ సభ్యుల



పర్యవేక్షణలో వైయస్సార్సీపి అధికార ప్రతినిధి మేడపాటి శ్రీనివాసరెడ్డి ( ఎం ఎస్ ఆర్ ) కుమారుడు సిద్ధార్థ రెడ్డి, శ్రీమతి అన్విత రెడ్డి దంపతులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, నవ కలసారాధన, సప్త కలసారాధన, అంకురార్పణ, వాస్తు పూజ, హోమములు, మహా సంప్రోక్షణ, పంచగవ్యాధివాసము, క్షీరాధివాసము, జలాధివాసము, పంచశయ్యాదివాసము, శత్రువేద స్వస్తి, నీరాజనం, తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. ఆలయ పర్యవేక్షకులు రాపాక శ్రీనివాస్, శ్రీదేవి, ఆలయ అర్చకులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలతో పేదల జీవన ప్రమాణాలు మెరుగు

## వైసిపి ఇన్చార్జ్ సుబ్బారావు

## మండపంలో గడపగడపకు మన ప్రభుత్వం

## అడుగడుగునా హరతులు ఇచ్చిన మహిళలు

**శంఖవరం ఫిబ్రవరి 20 ప్రభాత వార్త**

పేద ప్రజల కష్టాలను అర్థం చేసుకొని వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు గౌరవ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ప్రత్తిపాడు వైసిపి ఇంచార్జ్ సుబ్బారావు పేర్కొన్నారు గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో కలసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎవరూ ఎక్కడికీ తిరగాల్సిన అవసరం లేకుండానే ప్రజల ముంగిటకే పరిపాలనను, ప్రభుత్వ సేవలను చేరువచేసి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను గడప గడపకు వెళ్లి లబ్ధిదారులకు వివరించారు. పథకాలు, ప్రభుత్వ సేవల పంపిణీలో లబ్ధిదారుల సంతృప్తి స్థాయిని స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వరుపుల సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యమిస్తోందని.. గతంలో ఎన్నడూలేని విధంగా ఈ రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలను ప్రభుత్వం అమలుచేసినట్లు తెలిపారు. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలతో పాటు ఆసుపత్రులను కూడా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. పేదవారిని విద్య, వైద్యం కోసం బయట అప్పుల చేయాల్సిన పరిస్థితి నుంచి తప్పించేందుకు జగనన్న అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా కానుక, ఆరోగ్యశ్రీ తదితర పథకాలను అమలుచేస్తున్నట్లు వివరించారు. ఎక్కడా రూపాయి అవినీతి లేకుండా అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాలను అందజేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వరుపులకు మహిళలు అడుగడుగునా హరతులు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ పర్వత రాజుబాబు,సర్పంచ్ మాణిక్యం,పొలం వెంకటరత్నం వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# అగ్ని ప్రమాద బాధితులకు ఎంపీపి పర్వత రాజబాబు ఆర్థిక సహాయం

**శంఖవరం ఫిబ్రవరి 20 ప్రభాత వార్త**

శంఖవరం మండలంలోని సబ్ ప్లాన్ ఏరియాలో గల శృంగధార గ్రామంలో అగ్ని ప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన బాధిత కుటుంబాలకు శంఖవరం మండలం ఎంపీపి పర్వత రాజబాబు ఆర్థిక సహాయం అందించారు. విధ్యుత్ షార్ట్ షర్క్యూట్ సంభవించడంతో గిట్ల చిన్నబ్బాయి, తుంపటి అర్జున, కాబోజు శ్రీను కుటుంబాలు సర్వం కోల్పోయారు. విషయం తెలుసుకున్న ఎంపీపి రాజబాబు, వైసిపి నేత పర్వత జానకీదేవి బాధిత కుటుంబాలకు బియ్యం, కూరగాయలు, నగదు అందజేశారు. ప్రభుత్వం నుండి బాధిత కుటుంబాలకు వచ్చే సహాయం అందేలా చొరవ చూపాలని విఆర్వో శ్రీరాములుకు ఎంపీపి రాజబాబు ఆదేశించారు. అనంతరం ఇటీవల ప్రారంభించిన వేళంగి నుండి శంఖవరం వెళ్ళే ప్రధాన రహదారి పనులను ఎంపీపి రాజబాబు పరిశీలించారు. వేళంగిలో జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా ఏర్పాటు చేసిన రెండో విడత వైఎస్ఆర్ కంటి వైద్య శిభిరాన్ని ఎంపీపి రాజబాబు ప్రారంభించారు. కార్యక్రమంలో వైసిపి యువనేత పర్వత వివేక్, సర్పంచ్లు ఈగల విజయదుర్గ, గుండు శ్రీదేవి చెంచుబాబు, మేకల సత్యనారాయణ, వైసిపి నేతలు డేవిడ్ రాజ్, పాకల రాజు, మాదాసు ప్రసాద్, గుండ్రాజు బాబులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతీ ఒక్కరికి ఇల్లు ఉండాలనేదే మా ఆకాంక్ష

## - ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

**కొత్తపేట ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)**

ప్రతి ఒక్కరూ సొంత ఇల్లు కలిగి ఉండాలనేది సిఎం జగన్ మోహన్ రెడ్డి ఆకాంక్ష అని, ఆ ఆలోచనతోనే అర్హులైన ప్రతి ఒక్క పేద కుటుంబానికి ఇళ్ళ స్థలం అందిస్తున్నామని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. కొత్తపేట మండలం గంటి, అవిడి గ్రామాల్లో మంగళవారం ఆయన 508 మందికి ఇళ్ల స్థలాలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టింటి ఆడపడుచుకు కానుక ఇచ్చినట్టు తాంబూలం, రవిక, పసుపు కుంకుమలు, గాజులతో కలిపి ఇళ్ల పట్టాలను అందజేసామని చెప్పారు. కొత్తపేట నియోజకవర్గంలో ఇల్లు లేని వ్యక్తి ఉండకూడదనే ధృడ సంకల్పంతో పని చేస్తున్నాం అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అర్హత గల ప్రతీ ఒక్కరికీ ఇళ్ల పట్టాలు అందజేస్తామన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో ఇప్పటి వరకు 17 వేల మందికి పైగా ఇళ్ల స్థల పట్టాలు అందజేసామని, రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షల మందికి పైగా ఇళ్ళ స్థల పట్టాలు పొందారని జగ్గిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా అవిడి గ్రామంలో రూ. 55.80 లక్షలతో జలజీవన్ మిషన్ ద్వారా చేపట్టిన ఇంటింటికీ తాగు నీరు పథకాన్ని ప్రారంభించారు. అలాగే గ్రామంలో రూ. 3,94,90,000 తో చేపట్టనున్న ఇంటింటికీ కుళాయి, ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ పనులకు, మోడేకుర్రు గ్రామంలో రూ. 3,18,20,000 తో చేపట్టనున్న ఇంటింటికీ కుళాయి, ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ పనులకు, ఖండ్రిగ గ్రామంలో రూ. 1,05,90,000 తో చేపట్టనున్న ఇంటింటికీ కుళాయి ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ పనులకు జగ్గిరెడ్డి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



# వైభవంగా భీష్మ ఏకాదశి పర్వదిన వేడుకలు

**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :**

భీష్మ ఏకాదశ పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం కమిటీ సభ్యులు ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. పలు గ్రామాలలోని దేవాలయాలలో ఏకాహం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని కొమరగిరి విగ్రహ వద్ద ఏకాహం, కొత్తపల్లి శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో కళ్యాణం, రమణక్కపేట విజయ జనార్ధన స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. కొండెవరం, కోన పాప పేట, ఉప్పాడ, వెంకటేశ్వర స్వామి ఆలయాలలోనూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలు, అర్చనలు, కళ్యాణాలలో పాల్గొన్న భక్తులు తీర్థప్రసాదాన్ని స్వీకరించారు



# యంఇఓ. భర్తీ పట్ల పట్టించుకోని అధికారులు :

## 84 మంది ఉపాధ్యాయులు జీతాల్లో జాప్యం :

## యుటీఎఫ్ నేతలు పైడిమల్లి, రమణ.

**రాజవొమ్మంగి,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త.**

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం విద్యాధికారి 1 కె.తాతబ్బాయి దొర వై.రామవరం మండలానికి బదిలీపై వెళ్లారు. ఉపాధ్యాయులు జీతాలు ఆర్థిక వ్యవహారాలను చూసేందుకు రంపచోడవరం యంఇఓ ని నియమించినా ఆయన చేరలేదు. ఈ పరిస్థితుల్లో ఫిబ్రవరి నెలకు సంభందించిన రాజవొమ్మంగి మండలంలో గల 84 మంది ఉపాధ్యాయులు జీతాలు బిల్లులను ట్రెజరీకి పంపడానికి యంఇఓ 1. నియమించడంలో జిల్లా విద్యాశాఖ అధికారులు పట్టించుకోలేదని మండల యటీఎఫ్ అధ్యక్షులు దాసరి పైడిమల్లి, ప్రధాన కార్యదర్శి పొట్టబోయిన రమణ ఆరోపించారు. ఈనెల 20వ తేదీ లోపున ట్రెజరీకి ఇన్ కమ్ టాక్స్ వివరాలు కూడా ఇవ్వాలన్నారు. ఈ విషయంపై అల్లూరి జిల్లా విద్యాధికారి బ్రహ్మాజీరావును ప్రభాతవార్త ఫోన్ లో వివరణ కోరగా తాను ఇటీవల బదిలీపై రావడం జరిగిందన్నారు. వేరొక యంఇఓ నియమించి జీతాలు సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని అన్నారు.

# బిజెపితో టిడిపి పొత్తు రెండు మూడు రోజుల్లో తేలుతుంది : జెసి ప్రభాకర్‌రెడ్డి

**అనంతపురం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీతో తెలుగుదేశం పొత్తు రెండుమూడు రోజుల్లో తేలనుందని, టిడిపి అభ్యర్థుల జాబితాలు సిద్ధంగా ఉన్నాయని, టిడిపి నేత, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి వెల్లడించారు. తాడిపత్రి నియోజకవర్గ పరిధిలోని పెద్దపప్పూరు మండల కేంద్రంలో మంగళవారం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జెసి ప్రభాకర్‌రెడ్డితోపాటు తాడిపత్రి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జెసి అస్మిత్‌రెడ్డి, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఇప్పటికే పెద్ద వడుగూరు యాడికి మండలాల్లో చైతన్య యాత్రను పూర్తి చేసిన విషయం తెలిసింది. పెద్దపప్పూరు మండలంలో ప్రజా చైతన్య యాత్ర ముగింపు సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించిన సందర్భంగా మీడియాతో జేసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. టిడిపి అభ్యర్థుల లిస్ట్ అంతా రెడీగా ఉంది. బిజెపితో రెండు, మూడు రోజుల్లో పొత్తు ఖరారు అయ్యే అవకాశం ఉండడం వల్ల లిస్ట్ కొంత ఆలస్యమవుతుందన్నారు. ఇంకా వైసీపీలోనే టికెట్లు కన్ఫార్మ్ కాలేదు. అక్కడి నుంచి ఇక్కడికి ఇక్కడి నుంచి అక్కడికి మారుస్తున్నారు అని ఆయన వ్యాఖ్యానించారు. టికెట్ వస్తే చాలు గెలిచిపోతాం అన్న భ్రమలో చాలా మంది టిడిపి నాయకులు ఉన్నారు అని జెసి ప్రభాకర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ఫోటోగ్రాఫర్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా.. మీడియాకే రక్షణ లేదు. మామూలు వ్యక్తులు పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. మీడియాపై ఎవరో నాయకులే చేయించిన దాడి ఇది. ఫ్యాక్షనిస్టులు కూడా అలా కొట్టారు. అంత దారుణంగా కొట్టారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జెసి ఫ్యామిలీకి ఒక ఎంపి, ఒక ఎమ్మెల్యే టికెట్ కావాలని అడిగాం మాకు ఒక్క టికెట్ ఇచ్చానా, పార్టీ కోసం పని చేస్తాం ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా తాడిపత్రి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జెసి అస్మిత్‌రెడ్డి మాట్లాడుతూ..

సిద్ధం సభలో ఎక్కడ సీఎం జగన్ తను చేసిన పనులు ఏమి చెప్పుకోలేదు. సీఎం జగన్ బటన్ నొక్కడం తప్ప ఏమిచేయలేదు. గెలిచే వారికే టిడిపి టికెట్ ఇస్తుంది.

టిడిపి అధిష్టానానికి మాపై నమ్మకం ఉంటే టికెట్లు ఇస్తుంది అన్నారు. నాకు సీటు ఇవ్వకపోయినా పర్వాలేదు. కానీ మా కుటుంబంలో ఎవరో ఒకరైతే కచ్చితంగాపోటీలో ఉంటారు జెసి అస్మిత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.



సమావేశంలో మాట్లాడుతున్న డైరెక్టర్ సత్యనారాయణ

# సాంకేతిక రంగంలో భారత దేశం ముందంజలో ఉంది : ప్రధాని మోడీ

## ఐఐటి, ఐసర్ జాతికి అంకితం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** సాంకేతిక రంగంలో భారత దేశం దూసుకు పోతుందని భారత ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. తిరుపతి ఐఐటి, ఐసర్ సంస్థలను జాతికి అంకితం చేస్తూ ప్రకటించారు. 2015లో కేంద్ర ప్రభుత్వం తిరుపతి పుణ్యక్షేత్రం పేరుతో ఐఐటి, ఐసర్‌లను మంజూరు చేసి అప్పటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సారథ్యంలో ఏర్పేడు మండల కేంద్రానికి సమీపంలో 540 ఎకరాల భూమిలో భూమి పూజలు జరిపారు. సుమారు 4 సంవత్సరాల పాటు తిరుపతిలోని ఓ ప్రైవేటు కళాశాల ఆవరణలో నిర్వహించారు. క్లాసులు,హాస్టళ్ళును వేర్వేరుగా నిర్వహించారు.అయితే కేంద్ర ప్రభుత్వం రూ.868కోట్లు నిధులు మంజూరు చేసారు. ఏర్పేడు మండల కేంద్రానికి సమీపంలో చరిత్రలో నిలిచి పోయేలా ఐఐటి క్యాంపస్‌ను ఏర్పాటు చేసారు. సకల సదుపాయాలతో ఇక్కడ 2022 నుంచి ఇక్కడ పర్మనెంట్‌గా నిర్వహిస్తున్నారు.ఈ ఐఐటి,ఐసర్‌లను సెప్టెంబర్ మాసంలో ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభానికి పరిశీలించారు. కానీ వీలు కాలేదు.ఈ విద్యాసంస్థలను ప్రధాని జాతికి అంకితం చేయాలని నిర్ణయించారు. కాశ్మీర్ నుంచి వర్చువల్ విధానం ద్వారా ప్రారంభానికి నిర్ణయించారు.

**విద్యపట్ల శ్రద్ధ పెరిగింది.:** భారత దేశంలో పదేళ్ళ క్రితం వరకు విద్యపట్ల ఆసక్తి ఉండేది కాదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు.కానీ పదేళ్ళలో బిజెపి చేపట్టిన పలు సంస్కరణలు సత్ఫలితాలనిచ్చాయి. నేడు విద్యపట్ల విద్యార్థుల్లో ఆసక్తి పెరిగింది. పోటీ తత్వం పెరిగింది.

వికసత్ భారత్‌లో నేడు సాంకేతిక పరిజ్ఞానం పెరిగింది. నరేంద్రమోదీ గ్యారంటీకి గాడి స్పిడ్ పెరిగింది. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రతి గడపకు చేర్చాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని ప్రధాని వివరించారు. ప్రతి చదువరునికి ఉద్యోగం గ్యారంటీ నరేంద్రమోదీ లక్ష్యం అన్నారు.తాను తన లక్ష్యాలను రాబోవు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు.

# కర్నూలు ట్రిపుల్ ఐటీ జాతికి అంకితం

## సాంకేతిక రంగంలో భారత్‌ను అగ్రగామిగా తయారు, వర్చువల్ విధానంలో ప్రధాని మోదీ సందేశం

**కర్నూలు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** కర్నూలు నగర సమీపంలోని జగన్నాథ గుట్ట పై ఉన్న ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ (ఐఐఐటీడీఎం)ను భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంగళవారం వర్చువల్‌గా జాతికి అంకితం చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో భాగంగా కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ద్వారా ఈ సంస్థను కర్నూలు జగన్నాథగట్టు కొండపై 151.51 ఎకరాల్లో 296 కోట్లతో ఈ క్యాంపస్‌ను అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించింది. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్పంతో భారతదేశాన్ని 2047వ సంవత్సరానికి ప్రపంచ అగ్రగామిగా తీర్చిదిద్దాలని ప్రయత్నం చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వంలోనే ప్రభుత్వ ఉద్యోగాలను మిషన్‌మోడ్‌లో భర్తీ చేస్తున్నామని తెలిపారు. టెక్నాలజీ సెక్టార్లో భారత్‌ను వచ్చే దశాబ్దంలో అగ్రగామిగా తీర్చిదిద్దడానికి ఐఐఐటిడిఎం కర్నూలును కేంద్ర ప్రభుత్వం నిర్మించిందని తెలిపారు. స్వాతంత్రానంతరం ఎన్నడూ లేనంతగా గత పది సంవత్సరాలలో కేంద్ర విశ్వవిద్యాలయాలు, సెంట్రల్ ఫండింగ్ ఇన్స్టిట్యూషన్‌లు, నవోదయ పాఠశాలలు ఎక్కువగా నెలకొల్పామని చెప్పారు. సబ్ కా సాత్ సబ్ కా విశ్వాస్‌లో భాగంగా ఐఐఐటీడీఎంను కర్నూలులో ఏర్పాటు చేశామని తెలిపారు. ఇలాంటి టెక్నాలజీ సంబంధించిన ఇన్స్టిట్యూషన్ వలన భారతదేశం ఎంతో అభివృద్ధి చెందుతూ వందే భారత్ లాంటి రైలును సొంత టెక్నాలజీతో నిర్మించుకోగలుగుతున్నామని తెలిపారు. గత పది సంవత్సరాలలో భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో 12వ స్థానం నుండి 5వ స్థానానికి ఎగబాకిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ అంజాద్ భాష పాల్గొని... అత్యంత వెనుకబడిపోయిన రాయలసీమ ప్రాంతానికి ఐఐఐటీడీఎంను ఇచ్చినందుకు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. దానితో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం ఐఐఐటీడీఎం కర్నూలుకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కర్నూలు లోక్‌సభ మెంబర్ డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ తన పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఈ సంస్థ రావటం ఎంతో ఆనందంగ ఉందని తెలిపారు. ఈ ఇన్స్టిట్యూషన్ ర్యాంకింగ్లో అగ్రగామిగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఐఐఐటీడీఎం చైర్మన్ ప్రొఫెసర్ రంగనాథ్ మాట్లాడుతూ అతి త్వరలోనే ఇన్స్టిట్యూషన్ అగ్రగామిగా నిలబెట్టడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. ఐఐఐటీడీఎం కర్నూలు డైరెక్టర్ ప్రొఫెసర్ సోమయాజులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ క్యాంపస్‌ను దేశానికి అంకితం చేయడం ఎంతో శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ గురుమూర్తి, ఫ్యాకల్టీ , సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఆటవిక పాలనకు పరాకాష్ట -మీడియా లక్ష్యంగా దాడులను ఖండిస్తున్నా: లోకేష్

**అమరావతి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త** ప్రతినిధి: మీడియా లక్ష్యంగా జగన్ కాలకేయ సైన్యం దాడులకు తెగబడుతోందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వ్యాఖ్యానించారు..అంతపురం సభలో పత్రికా ఫోటోగ్రాఫర్‌ను అంతం చేయటానికి ప్రయత్నించిందన్నారు. ఇపుడు ఏకంగా కర్నూలులో పత్రికా కార్యాలయంపైకి పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి వైకాపా మూకల్ని వదిలారన్నారు.. పత్రికా కార్యాలయాలపై వైకాపా దాడులకు తెగబడటం రాష్ట్రంలోఆటవిక పాలనకు పరాకాష్ట అని అన్నారు. ప్రజాస్వామ్యానికి మూలస్తంభం లాంటి మీడియాపై జగన్ ఫ్యాక్షన్ దాడుల్ని తీవ్రంగా ఖండిస్తున్నానని లోకేష్ పేర్కొన్నారు.

# వైఎస్సార్సీ పాలనలో పత్రికా స్వేచ్ఛకు సమాధి: అచ్చెన్నాయుడు

**అమరావతి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలులో పత్రికా కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. జగన్‌రెడ్డి అరాచకం పరాకాష్టకు చేరిందన్నారు.. వైకాపా అధికారంలోకి వచ్చినప్పటినుంచి రాష్ట్రంలో పత్రికా స్వేచ్ఛకు సమాధి కట్టారన్నారు. సామాన్య పౌరుల నుంచి జర్నలిస్టుల వరకు ప్రభుత్వ వైఫల్యాలు, అరాచకాలను ప్రశ్నించటానికి వీలు లేకుండా పోయిందన్నారు.. ప్రశ్నిస్తే అక్రమ కేసులు , దాడులు, దౌర్జన్యాలతో వేధింపులకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ అరాచకాలు, అక్రమాలను ఎప్పటికపుడు ఎండగడుతున్న పత్రికా విలేకరులపై, సంస్థలపై దాడులు చేసే నీచ సంస్కృతిని జగన్‌రెడ్డి అనుసరిస్తున్నారన్నారు.. నిజాన్ని నిప్పులా ప్రజలకు తెలియజేస్తున్న మీడియా కార్యాలయంపై దాడి జరిగిందంటే, ప్రజాస్వామ్యంపై జరిగినట్టే అని పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఎంతటివారిపైనా దాడి చేయటమే అధికారపార్టీ అనుసరిసునతన్న మార్గం అన్నారు. పత్రికా కార్యాలయంపై దాడి జరిగిందంటే రాష్ట్రంలో సామాన్య ప్రజలకు ఏవిధమైన రక్షణ ఉంటుందన్నారు.. దాడి జరుగుతున్నపుడు పోలీసు వ్యవస్థ ఏం చేస్తోందని ప్రశ్నించారు. జగన్‌రెడ్డి చేస్తున్న అరాచకాలకు అంతకంతకు వడ్డీతో సహా బదులు చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.. పత్రికా కార్యాలయంపై దాడి చేసిన వారిపైనా వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు.

# సిపిఎస్, జిపిఎస్‌ను రద్దు చేసి పాత పింఛన్‌విధానాన్ని పునరుద్ధరించాలి

## -లోకేష్‌కు సిపిఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రతినిధుల వినతి

**అమరావతి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సిపిఎస్, జిపిఎస్ రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ సిపిఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రతినిధులు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు విన్నవించారు. మంగళవారం మాడుగులలో సిపిఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రతినిధులు ఈమేరకు వినతిపత్రం అందజేశారు.. రాష్ట్రంలో 3.80లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు సిపిఎస్ పరిధిలో ఉన్నారని, సిపిఎస్‌ను రద్దుచేసి, ఓపిఎస్‌ను అమల్లోకి తెచ్చేలా, ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని కోరారు.. గోపాలమిత్రలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అనకాపల్లి గోపాలమిత్ర సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. 1999లో చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన గోపాలమిత్ర పథకాన్ని వైకాపా ప్రభుత్వం వచ్చాక నిర్వీర్యం చేసిందని వాపోయారు.. అధికారంలోకి వచ్చాక గోపాలమిత్రకు న్యాయం చేయాలని కోరారు. లోకేష్ మాట్లాడుతూ, రాష్ట్రం విడిపోయి, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నపుడు సైతం ఉద్యోగులకు 43శాతం ఫిట్మెంట్ ఇచ్చామని గుర్తుచేశారు.. వారంరోజుల్లో సిపిఎస్ రద్దుచేస్తానన్న సిఎం, అధికారంలోకి వచ్చాక అందరిలాగానే ఉద్యోగులను కూడ మోసగించారని అన్నారు.. టిడిపి-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ఆయా సంఘాలతో చర్చించి సముచితమైన నిర్ణయం తీసుకుంటామని, గోపాలమిత్రల సేవలను సమర్థవంతంగా వినియోగించుకుంటామని లోకేష్ పేర్కొన్నారు.

# గవర్నర్ తమిళసై ఎక్స్ ఖాతా హ్యాక్ విచారణ ముమ్మరం

## ముంబై నుంచి హ్యాక్ అయినట్లు సైబర్ క్రైమ్ పోలీసుల గుర్తింపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ సై సౌందరరాజన్ ఎక్స్ ఖాతా హ్యాక్ విచారణను అధికారులు ముమ్మరం చేశారు. ముంబై నుంచి గవర్నర్ ఎక్స్ ఖాతా హ్యాక్ అయినట్లు సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు. అక్కడి ఓ బొటెక్ వైఫై నెట్‌వర్క్‌ను దుండగుడు వినియోగించినట్టు సాంకేతిక ఆధారాల ద్వారా కనిపెట్టారు. బొటెక్ సంస్థ నిర్వహకురాలిని ప్రశ్నించినప్పటికీ వివరాలు తెలియదని చెప్పినట్టు సమాచారం. దర్యాప్తు అధికారులు ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తున్నారు. గత కొన్ని రోజులుగా బొటెక్ షాపు మూసివేసే ఉన్నట్టు పోలీసుల విచారణలో తేలింది. తెలంగాణ గవర్నర్ ఎక్స్ ఖాతా ఈ నెల 14న హ్యాక్‌కి గురైన పోలీసులు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసిన దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో భాగంగా పోలీసులు మూడు ఐపీ అడస్రలను గుర్తించారు. ఐపీ అడ్రస్‌ల ద్వారా వివరాలు పంపాలని ఆయా సర్వీస్ ప్రొవైడర్లను పోలీసులు కోరారు. అలా అందిన సమాచారంతో ముంబై నుంచి గవర్నర్ ఎక్స్ ఖాతా హ్యాక్ చేసినట్టు సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు.

# కబ్జాలపై కలెక్టర్ గౌతమ్ ఆగ్రహం

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి కళాశాలల్లో ఆక్రమణలను పరిశీలించిన కలెక్టర్

## నివేదిక ఇవ్వాలంటూ ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ శాఖలకు ఆదేశాలు

**హైదరాబాద్ (దుండిగల్), ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** జలవనరుల కబ్జాలపై మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సీరియస్ అయ్యారు. చెరువులను పూడుస్తూ నిర్మాణాలను చేపడుతుంటే ఏం చేస్తున్నారంటూ ఇరిగేషన్, రెవిన్యూ, మున్సిపల్ విభాగాలపై మండిపడ్డారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ గ్రామంలోని చిన్నదామెర చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్లను ఆక్రమించి చేపట్టిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి చెందిన ఏరోనాటికల్ ఇంజినీరింగ్ కళాశాలను మంగళవారం ఆయన సందర్శించారు. కళాశాలలో పర్యటించి చెరువును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను పరిశీలించారు. ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్ 8ఎకరాలకు పైగా ఆక్రమించినట్లు ఇరిగేషన్ అధికారులు ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్లు ఆక్రమిస్తున్నట్లు తెలిసిన చర్యలు ఎందుకు చేపట్టలేదంటూ సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శాశ్వత భవనాలు, షెడ్లు, ప్లేగ్రౌండ్స్, పార్కింగ్‌లు నిర్మిస్తుంటే కనబడలేదా అంటూ మండిపడ్డారు. ఆక్రమణలపై గతంలో ఫిర్యాదులు చేసినట్లు పలువురు స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఫిర్యాదులు సైతం పట్టించుకోకపోవడం ఏమిటని అసహనం వ్యక్తం చేశారు. చిన్న దామెర చెరువు విస్తీర్ణం, ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్, ఆక్రమణలు, ఏరోనాటికల్ ఇంజినీరింగ్ కళాశాలలో ఉన్న భవనాలు వాటి అనుమతులపై పూర్తిస్థాయి నివేదిక అందజేయాలని ఇరిగేషన్, రెవిన్యూ, మున్సిపల్ అధికారులను ఆదేశాలు జారీ చేశారు. ఆక్రమణల విషయంలో నివేదిక పారదర్శకంగా ఉండాలని ఎవరైనా అధికారులకు అవకతవకలకు పాల్పడితే శాఖపరమైన చర్యలు చేపడుతామని హెచ్చరించారు. అదే విధంగా ఫీల్డ్ వెరిఫికేషన్ లేకుండా హెచ్ఎండిఏ జారీ చేసిన అనుమతులను సైతం పరిశీలిస్తామన్నారు. ఆయనతో పాటు మల్కాజిగిరి ఆర్డీవో శ్యామ్ ప్రకాశ్, ఏడి బుచ్చిరెడ్డి, దుండిగల్ మున్సిపల్ కమీషనర్ సత్యనారాయణ, గండిమైసమ్మ-దుండిగల్ మండలం తహసీల్దార్ సయ్యద్‌మతీన్, ఇరిగేషన్ ఏఈఈ సారా, సర్వేయర్ సునీత, ఆర్ఐ భారతి తదితరులు ఉన్నారు.



మంగళవారం కళాశాలలో ఆక్రమణలను పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ గౌతమ్

# ఇన్‌ఛార్జ్ డీఎంఈగా డాక్టర్ వాణి

## ఉత్తర్వులిచ్చిన వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వైద్య విద్య డైరక్టర్(డీఎంఈ) ఇన్‌ఛార్జ్‌గా డాక్టర్ ఎన్ వాణిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్ చోంగ్తూ జారీ చేశారు. ఇప్పటి వరకు డీఎంఈ కొనసాగిన డాక్టర్ బి త్రివేణి స్థానంలో వాణిని ఇన్‌ఛార్జ్ డీఎంఈగా నియమించారు. సంగారెడ్డి మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా వ్యవహరిస్తున్న డాక్టర్ ఎన్ వాణిని తాత్కాలికంగా ఇన్‌ఛార్జ్‌గా నియమిస్తున్నట్టు ఉత్తర్వులో పేర్కొ న్నారు. ఇప్పటి వరకు కొనసాగిన డీఎంఈపై అవినీతి ఆరోపణలు రావడం నేపథ్యంలోనే ప్రభుత్వం ఇన్‌చార్జ్ డీఎంఈని నియమించినట్టు తెలుస్తోంది.

# నిత్య పెళ్లికొడుకు అవతారమెత్తిన న్యాయవాది

## భార్య చనిపోయిందంటూ మరొకరిని వివాహమాడిన వైనం , మగసంతానం లేదని నాలుగుసార్లు అబార్షన్

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** ఎందరికో న్యాయాన్ని అందించాల్సిన న్యాయవాదే న్యాయవ్యవస్థను పక్కదో పట్టించే విధంగా వ్యవహరించాడు. న్యాయవాద వృత్తిలో ఉండి వివాహితుడైన ఈయన తన భార్య చనిపోయిందంటూ మరో మహిళను వివాహం చేసుకున్నాడు. అయితే మొదటి భార్యకు ఇద్దరు ఆడ సంతానం ఉండగా మగసంతానం లేనందు వల్లే గుట్టుచప్పుడు కాకుండా మరో మహిళను వివాహం చేసుకున్నాడు. ఈ సంఘటన సరూర్ నగర్ మహిళా పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు బాధితురాలు పల్లవి తెలిపిన వివరాల ప్రకారం ఎల్బీనగర్ నాగోల్ డివిజన్ జైపూరికాలనీలో నివాసముండే అమరేందర్ వృత్తి రీత్యా న్యాయవాది. అయితే తన భార్య చనిపోయిందని గత సంవత్సరం నవంబర్లో ఓ మహిళను వివాహం చేసుకున్నాడు. అమరేందర్‌కు 2017లో పల్లవి అనే మహిళతో వివాహం జరిగింది. ఆమెకు ఇద్దరు ఆడపిల్లలు సంతానం కలిగారు. ఆడపిల్లలే పుడుతున్నారని తరచు గొడవ పడడం ఆమెను కొట్టి పుట్టింటికి పంపించాడు. పల్లవి ఆర్కేనగర్‌లోని తల్లిదండ్రుల వద్ద ఉంటుంది. తనకు విడాకులు ఇవ్వాలని పలు రకాల బెదిరింపులకు కూడా పాల్పడినప్పటికీ తనకు భర్త కావాలని పిల్లలకు తండ్రి కావాలని గట్టిగా నిలబడింది. అయితే ఆరు నెలల క్రితం ఆమెను మళ్లీ అమరేందర్ ఇంటికి తీసుకువెళ్లాడు. ఆడపిల్లలే పుడుతున్నారని భార్య పల్లవికి 4 సార్లు స్కానింగ్ చేయించి ఆడపిల్లలే పుడతారని తెలిసి వెంటనే అబార్షన్ చేయించినట్లు భార్య పల్లవి తోపాటు బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల తనకు చెప్పకుండానే కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కూడా చేయించాడని పల్లవి తెలిపింది. అమరేందర్ వేధింపుల కారణంగా చాలా రోజులు అమ్మానాన్న వద్దనే ఉన్నానని, రెండో పెళ్లి చేసుకున్న విషయం తెలిసి నా భర్త నాకు కావాలని మంగళవారం పల్లవి భర్త అమరేందర్ నివాసం ముందు తన పిల్లలతో బయటకు ఇచ్చింది. సమాచారం తెలిసిన పరిసర ప్రాంత వాసులు పెద్ద ఎత్తున అమరేందర్ నివాసానికి చేరుకున్నారు. భార్య ఉండగా మరో పెళ్లి ఎలా చేసుకుంటావని స్థానికులు అమరేందర్ అతని తండ్రి న్యాయవాది అయిన మహేందర్‌ను కూడా నిలదీయడంతో స్థానికంగా ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. అయితే భర్త అమరేందర్ ఆగడాలకు సంబంధించి నాగోల్ పోలీస్ స్టేషన్, సరూర్‌నగర్ మహిళా పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేసింది.

తన భర్త న్యాయవాది కావడంతో ఎవరు తనకు సహ కరించిన వారిని బెదిరించే వారిని అదేవిధంగా మామ మహేందర్ వికారాబాద్‌లో జడ్జి అని బెదిరించే వారిని పల్లవి ఆవేదన వెలుగు వచ్చింది. సిద్దిపేటకు చెందిన ఓ మహిళతో ఐదు నెలల క్రితం వివాహం చేసుకోవడంతో న్యాయవాది అమరేందర్ అసలు గుట్టు బయటపడింది. ఏది ఏమైనా తనకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తానని పల్లవి పేర్కొంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.





మహేందర్ ఇంటిముందు తన పిల్లలతో బయటకు ఇచ్చిన పల్లవి, న్యాయవాది అమరేందర్ (ఫైల్)

# దీపాదాస్ మున్షిపై ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ వ్యాఖ్యలు, మహేశ్‌కుమార్‌గౌడ్ ఫైర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి20:** బిజెపి మాజీ ఎమ్మెల్సీ ఎన్‌వివిఎస్ ఎస్ ప్రభాకర్‌పై ఎమ్మెల్సీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్ ఫైర్ అయ్యారు. తమ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్సి పై అబద్ధపు వ్యాఖ్యలు చేశారని ప్రభాకర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీపాదాస్ మున్సిపైన బిజెపి నాయకులు ప్రబాకర్ చేసిన ఆరోపణలు వారి దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట అని వ్యాఖ్యానించారు. దీపాదాస్ మున్షి నిజాయతీ,నిబద్ధత గల నాయకురాలని తెలిపారు. ఆమె తెలంగాణ ఇన్‌చార్జీగా ఉం డటంతో బిజెపి నాయకునినను నిద్ర పట్టడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణలో స్వీప్ చేయబోతుందన్నారు. బిజెపికి ఒక్క సీటు కూడా వచ్చే పరిస్థితి లేదని, దీంతో పిచ్చిలేసినట్లు బిజెపి నాయకులు ఆరోపణలు చేస్తున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. పసలేని,పనికి రాని ఆరోపణలు చేస్తూ రాజకీయంగా పూట గడుపు కోవడానికి బిజెపి నాయకులు కుట్రలు చేస్తు న్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు బిజెపి నాయకుల మాటలను ఎవరూ నమ్మరని అన్నారు. బిజెపి నాయకులు నిరాధార ఆరోప ణలు చేస్తే ఊరుకోము..జాగ్రత్త అంటూ వార్నింగ్ ఇచ్చారు. ప్రభాకర్ వెంటనే దీపాదాస్ మున్షికి క్షమాపణ చెప్పి తన ప్రకటనను వెనక్కి తీసుకోవాలని మహేశ్‌కుమార్ డిమాండ్ చేశారు.

# టీజీవో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసరావు, సృతనారాయణ

## మెరుగైన పీఆర్‌సీ సాధనకు కృషి చేస్తామన్న నూతన కార్యవర్గం

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్రం సంఘం నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. కొత్త రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు టీజీవో నాయకులు తెలిపారు. నూతన అధ్యక్షులుగా ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా ఏ సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షులుగా బి శ్యామ్, ఉపాధ్యక్షులుగా జగన్మోహన్‌రావు, కోశాధికారిగా ఎం ఉపేందర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీగా ఏ పరమేశ్వర్‌రెడ్డి, మహిళా ప్రతినిధిగా జి దీపారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మాచర్ల రామకృష్ణ గౌడ్, కార్యనిర్వహక సభ్యుడుగా పంతంగి యాదగిరి గౌడ్ ఎన్నికయ్యారు. రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులకు సంఘం నూతన కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపింది. టీజీవో రాష్ట్ర కార్యవర్గం మంగళవారం ఎల్‌బీ నగర్‌లోని ఒక ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యవర్గం ఎన్నికకు సంబంధించి ఒక రోజులో నామినేషన్, ఎన్నిక మొత్తం ప్రక్రియను పూర్తి చేయడంపై కొందరు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ.. గందరగోళం మధ్య టీజీవో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు కొత్త కార్యవర్గం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం ప్రభుత్వ అధికారులంగా అందరూ శక్తివంచన లేకుండా పనిచేసి ప్రభుత్వానికి ప్రజల్లో మంచిపేరు తెస్తామన్నారు. తమ ఎజెండా.. జెండా ఉద్యోగుల సంక్షేమం మాత్రమేనని తెలిపారు. గెజిటెడ్ అధికారుల సంక్షేమం కోసం కార్యవర్గం అహర్నిశలు కృషి చేసి, సభ్యులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం బకాయిలను త్వరలో విడుదల చేయించడానికి, మెరుగైన పీఆర్‌సీ సాధనకై రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని, రాష్ట్రంలో గెజిటెడ్ అధికారులకు మెరుగైన వేతన సవరణ కొరకు రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి తమ న్యాయ బద్ధమైన డిమాండ్లు సాధిస్తామని టీజీవో అధ్యక్షుడిగా ఎన్నికైన ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు.

సీపీఎస్ అంశంతోపాటు ఈ-కుబేరులో ఉన్న బిల్లుల విడుదల, జీవో 317 సమస్య, జనరల్ బదలీల విషయమై ప్రభుత్వానికి విన్నవిస్తామన్నారు. తదుపరి జనరల్ బాడీ సమావేశం నిర్వహించి బైలాను మార్చాలని, సవరించాలని, సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగించి త్వరిత గతిన పూర్తి చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించినట్టు ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ మాచర్ల రామకృష్ణ గౌడ్ తెలిపారు.







తెరకి హద్దులు గీద్దాం ! అతి ఏదైనా ప్రమాదమే ! పరీక్ష పే చర్చ కార్యక్రమంలో ప్రధాని మోదీ విద్యార్థులతో మొబైల్‌ను ఉద్దేశించి చెప్పిన మాటే ఇది. ఆయనే కాదు, దానికి బానిసవ్వకూడదు. కాబట్టి, అవసరమైన మేరకే వాడండి అని విద్యార్థులకూ, పిల్లలు ఏం చూస్తున్నారో

# అతి ఏదైనా ప్రమాదమే !

**ఎన్నో అధ్యయనాలూ ఇదే చెబుతున్నాయి. సాంకేతికత అబ్బుతుందనో, కాసేపు విసిగించకుండా ఉంటారనో మనం చేతికిచ్చే ఫోన్ పిల్లల భవిష్యత్తునే దెబ్బతీసోంది. అందుకే ఈ స్క్రీన్ సమయానికి హద్దులు నిర్ణయిద్దామా?**

**ఆ మాయంలో పడ్డారో...**

ఆ బుల్లి పెట్టెలో ఏ మాయ ఉందో కానీ, నెలల పిల్లాడైనా కళ్ల ముందు మొబైల్ కనపడితే దానివైపు సమ్మోహనంగా చూస్తాడు. ఆ రంగుల కాంతి సహజంగానే వారిని ఆకర్షించేస్తుంది. అంతెందుకు మా వాడికి ఏడాదే. ఫోన్ చకచకా వాడేస్తాడు. తనకు నచ్చిన వీడియోలు వాడే పెట్టుకుంటాడని గొప్పగా చెప్పుకొంటాం కానీ అది ఆ చిన్న బుర్రలపై చూపే చెడు ప్రభావం చాలానే. జపాన్‌కి చెందిన ఓ విశ్వవిద్యాయలం చేసిన అధ్యయనం.. ఫోన్‌కి అలవాటుపడ్డ రెండేళ్లలోపు చిన్నారుల్లో కమ్యూనికేషన్, సమస్యా పరిష్కార నైపుణ్యాల్లో లోపాలు కనిపిస్తున్నాయని చెబుతోంది. రోజులో గంటకు మించితే చుట్టూ ఉన్నవాళ్లతో గడపడానికీ చిన్నారులు ఇష్టపడటం లేదంటోంది మరో పరిశోధన. మరీ చిన్నపిల్లల్లోనే ఈ సమస్య కాస్త పెద్దవాళ్లకు పర్లేదు అనుకుంటున్నారేమో! కాస్త ఆఫోన్ పక్కనపెట్టు అన్నప్పుడు పిల్లలు మనకే ఎదురు తిరగడం, ఏడవడం, అరవడం లాంటివి గమనించారా? అది వాళ్ల మెదడుపై చూపుతున్న తీవ్ర ప్రభావానికి నిదర్శనమే అంటారు నిపుణులు. ఫోన్ టివి, ట్యాబ్, కంప్యూటర్ అన్నీ ఈ కోవలోకి వచ్చేవే. చదువు, పరిజ్ఞానం పెంచుకుంటారని మనం చేతికందించే ఆ సాంకేతికత ఒత్తిడి, ఊబకాయం, నిద్రలేమి లాంటి ఎన్నో తీవ్ర ప్రభావాలకు కారణమవుతోంది.

**ఆయన సలహా ఇది!....**

స్క్రీన్ టైమ్ అలర్ట్స్ వచ్చేలా మొబైల్‌లో ఏర్పాటు చేసుకోండి. మీ వ్యక్తిగత సమయంలో ఎక్కువ భాగం కేటాయిస్తున్నాం అనిపించగానే పక్కన పెట్టడం నేర్చుకోండి. సాంకేతికత నేర్చుకోవడం మంచిదే కానీ, గమనించడంతోపాటు వాళ్ల పాస్‌వర్డ్ వివరాలనూ తెలుసుకోవాలని తల్లిదండ్రులకూ సలహానిచ్చారు మోదీ.

**ఎలా దూరం చేద్దాం ? ....**

❖ ఇంట్లో స్క్రీన్ ఫ్రీ జోన్స్ ఏర్పాటు చేయండి. భోజనం, పడక గదుల్లో ఫోన్ వాడటం నిషిద్ధమనండి. అయితే అది పెద్దవాళ్లూ పాటించాలి. వారానికోసారి మీరు 'డిటాక్స్ డే పాటించి, వాళ్లతో గడిపితే సరి. మిమ్మల్ని ఆదర్శంగా తీసుకొని వాళ్లూ పాటిస్తారు.

❖ ఏమీ తోచడం లేదు పిల్లలు తెర సమయం కోసంచూపే సాకే ఇది. దాన్ని దూరం చేయడానికి ఇతర వ్యాపకాలను పరిచయం చేయండి. పుస్తకాలు చదివించండి. వాళ్లకు నచ్చినవి వాళ్లనే ఎంచుకోనిస్తే సరి. మరీ చిన్నపిల్లలైతే రంగు వేయడా ప్రోత్సహించొచ్చు. దెబ్బలు తగిలించుకుంటారు. అలర్జీలొస్తాయని ఆటలకు దూరం చేయొద్దు. ఆడనివ్వండి. నలుగురితో కలవనివ్వండి. శరీరానికీ వ్యాయామం, సామాజిక నైపుణ్యాలూ అలవడతాయి.

❖ షాపింగుకి వెళ్లినపుడో, ఇంటికెవరైనా అతిథులొస్తేనో మిసిగించకుండా ఉంటారనీ ఫోన్ చేతికిస్తాం. కానీ సైబర్ వలలో పడేది అప్పుడు. తీరా వాళ్లేదో తెలియక నొక్కినా, డబ్బులు పోయినా నిందిస్తూ కూర్చుంటాం. ఇల్లంతా చెత్త అనుకోకుండా బొమ్మలు, వాళ్ల మెదడును పరీక్షించే ఆటవస్తువులు, పజిళ్లు కొనిస్తే సరం. వీలుండే సంభాషణల్లో వస్తువుల ఎంపికలో వాళ్ల అభిప్రాయాలకీ చోటివ్వండి. ఖర్చు, నాణ్యత వంటివి చర్చిస్తే భవిష్యత్తులో వాళ్లకే ఉపయోగపడతాయి.

❖ వద్దు అన్నవి పిల్లలను మరింత ఆకర్షిస్తాయి. అందుకే అవే కావాలంటారు. కాబట్టి, వద్దన్న రోజులో స్క్రీన్ సమయం ఇంతసేపే'నన్న నిబంధన పెడితే. అయితే అదీ గంటకు మించొద్దు. దీనికోసం సమయం పూర్తయ్యాక ఫోన్ దానంతట అదే ఆఫ్ అయ్యేలా, ఏం చూస్తున్నారో అన్న బెంగ లేకుండా పేరెంటల్ కంట్రోల్ యాప్‌లు ప్రయత్నించవచ్చు. □

# ఈ బ్రాండ్ దేశంలోనే ప్రత్యేకంగా..

నర్సరీ చదివే కూతురిని.. నువ్వు పెద్దయ్యాక ఏమి చేస్తావ్? అని ప్రశ్నించిందామె. 'నానమ్మలా, నీలా ఇంట్లోనే ఉంటాన'ని చెప్పిందా చిన్నారి. ఆ మాట వినగానే ఆ తల్లి మనసులో తెలియని దిగులు. ఇంత చదివిన తాను ఖాళీగా ఉండడం ఏంటి..బిడ్డకు తనే ఒక రోల్ మోడల్‌గా నిలబడాలంటే ఏదైనా ప్రత్యేకంగా చేయాలనుకుంది. ఆ సంకల్పానికి రూపం ఓ బ్రాండ్‌గా మారింది. వందనా కలగర ప్రారంభించిన కీబీ పిల్లల ఆర్గానిక్ దుస్తుల బ్రాండ్ దేశంలోనే ప్రత్యేకంగా నిలుస్తోంది. ఆ వివరాల్ని ఆమె మనతో పంచుకుందాలా..

మా సొంతూరు తాడేపల్లిగూడెం, నాన్న రాంబాబు హోటల్ నిర్వహించేవారు. అమ్మ అనుపమ. మేము ముగ్గురు ఆడపిల్లలం. నేను రెండో అమ్మాయిని. చిన్నతనం నుంచీ ఫ్యాషన్ రంగం అంటే ఇష్టం. ఆ కారణంగానే నిఫ్ట్‌లో ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సు చదివా. అమెరికా వెళ్లి మాస్టర్స్ చేశా. మావారు బాలకృష్ణ ఐటీ ఉద్యోగి కావడంతో హైదరాబాద్‌లోనే ఉంటూ కొన్ని సంస్థలకు ఫ్రీలాన్స్ ఫ్యాషన్ డిజైనర్‌గా పనిచేశా. మావారే నన్ను అన్ని విషయాల్లోనూ ప్రోత్సహిస్తూ వచ్చారు. మా పాప కడుపులో పడ్డాక. డిజైనింగ్ పనిని పక్కనపెట్టా. అప్పటి నుంచి ఇంటి పనులతోనే సరిపోయేది. మా పాప నర్సరీ చదువు తున్నప్పుడు. స్కూల్‌లో 'కెరియర్ డే' జరిగింది. తను ఇంటికొచ్చాక 'పెద్దయ్యాక ఏమవుతావు?' అని అడిగా. టీచర్, డాక్టర్, ఇంజినీం లాంటివేవో చెబు తుందిలే అనుకున్నా. తను మాత్రం 'నేను నానమ్మలా, నీలా ఇంట్లో ఉంటా' అనేసరికి షాకయ్యా! ఫ్యాషన్ డిజైనింగ్‌పై నా ఇష్టమంతా కళ్లముందు కదలాడింది. ఇక నుంచైనా నా బిడ్డకు రోల్‌మోడల్ అవ్వాల నుకున్నా. ఏదో ఒకటి చేయాలను కున్న సమయం లోనే ఓ సంఘటన జరిగింది. మా పాపకు ఇక్కడ మంచి దుస్తులు దొరక్క యూఎస్ నుంచి తెప్పించేదాన్ని. ఎక్కడి నుంచో తెప్పించే బదులు నేనే పిల్లల కోసం ఒక బ్రాండ్‌ని ప్రారంభిస్తే బాగుంటుంది అనుకున్నా. ఎందుకంటే నవజాత శిశువుల చర్మం సన్నితంగా ఉంటుంది. సాధారణ దుస్తుల్లోని రంగులు, వస్త్రాలు కొన్నిసార్లు అలర్జీలకు కారణం కావొచ్చు. అలా కాకుండా ఉండాలంటే సేంద్రియ పత్తితో చేసిన కాటన్ దుస్తుల వేస్తేనే మంచిది. ఆ దుస్తుల్నే పిల్లలకు అందివ్వాలను కున్నా. రిసెర్చ్ చేసిం.. గ్లోబల్ ఆర్గనిక్ టెక్స్‌టైల్ స్టాండర్డ్ (జిఓటిఎస్) ద్వారా ధ్రువీకరించిన ముడిసరకే వాడేదాన్ని. ఆ ఆర్గానిక్ ఫ్యాబ్రిక్‌ను కోయంబత్తూరు నుంచి దిగుమతి చేసుకుంటాం. పెట్టుబడి కోసం బ్యాంక్‌లో రూ.15లక్షల రుణం తీసుకుని మియాపూర్‌లో 'కీబీ' పేరుతో తయారీ యూనిట్‌ను ప్రారంభించా. హైదరాబాద్ నిఫ్ట్‌లో నాతోపాటూ చదివిన స్మృతీరావును భాగస్వామిగా చేసుకున్నా. మొదట్లో ఎవరికీ ఈ సేంద్రియ దుస్తులంటే ఏంటో కూడా అవగాహన లేదు. దాంతో పెద్దగా ఆసక్తి చూపించేవారు కాదు. సేంద్రియ దుస్తులపై అవగాహన పెంచాలని ఎగ్జిబిషన్ పెట్టి వివరించా. కొద్దికొద్దిగా అవగాహన పెరుగుతోంది అనుకొనే సమయానికి కొవిడ్ మొదలయ్యింది. చిన్నపాటి బ్రేక్ వచ్చినా.. కొవిడ్ తర్వాత చాలామందిలో ఆరోగ్యస్పృహ పెరగడంతో మా కీబీకి గుర్తింపు వచ్చింది. □






## చెలి చిట్కా

బెల్లంతో వేరుశనగపప్పు ఉండలు చేసేటప్పుడు బెల్లంలో కొంచెం పంచదార కలపండి ఇలాచేస్తే శనక్కాయపప్పు ఉండలు త్వరగా వెత్తబడవు. □

# వాయిదా మంచిదే !

ఏ పనైనా వాయిదా వేస్తే.. వెనకబడి పోతామనుకుంటాం. అది మన అసమర్థతను సూచిస్తుందని బాధపడిపోతాం. కానీ, కొన్ని సందర్భాల్లో ఆ పనిచేస్తేనే ముందుకు వెళ్లగలమంటున్నారు నిపుణులు.

★. ఒకే సమయంలో ఎక్కువ పనులు చేయడం (మల్టీ టాస్కింగ్)లో మహిళలు సమర్థులంటారు! కానీ ఆ అలవాటు అన్ని సమయాల్లోనూ మంచిది కాదట. దేనిమీదా దృష్టిపెట్టలేకపోత ఎన్నప్పుడూ, పని ఒత్తిడి ఎక్కువగా ఉన్నప్పుడూ చేసోనతనన పనిని ఓ పదినిమిషాలు పక్కన పెట్టండి. ఓ కప్పు కాఫీ తాగి.. ఆ తర్వాత కొనసాగించండి. అయితే, ఇప్పుడు అన్నీ ఒకసారే కాకుండా. ప్రాధాననయతా క్రమంలో ఒక్కొక్కటీ పూర్తి చేయండి. ఆ స్పష్టతే చాలావరకూ మన ఆందోళనని తగ్గిస్తుందట.

★ ఎవరిమీదైనా చాలా కోపంగా ఉందా? మీకున్న అభ్యంతరాలనీనన మొహం మీదే అడిగేయాలనుకుంటున్నారా? కచ్చితంగా అడిగేయొచ్చు. కానీ, ఇప్పుడే కాదు.. కొంత సమయం ఆ పనిని వాయిదా వేయండి. వీలైతే ఇందుకు ఓ రోజు వేచి చూడండి. అప్పుడు ఆవేశం తగ్గుతుంది. అనవసరమైన మాటలు దొర్లకుండా ఉంటాయి. ఈ వాయిదా మరిన్ని సమస్యల్లో కూరకుపోకుండా కాపాడుతుంది. ఈసారి తప్పక దీన్ని ఆచరణలో పెట్టడం మరిచిపోవద్దు.



★. నిరాశ, నిస్పృహ కొన్నిసార్లు మనల్ని చిత్తు చేస్తాయి. తొందరపాటు నిర్ణయాలు తీసుకునేలా చేస్తాయి. అలాంటి సందర్భం మీకెదురైతే వెంటనే ఓ నిర్ణయానికి వచ్చేయకండి. ఒంటరిగా ముందుకెళ్లకండి. ఆ రోజు చేయాలనుకుననన పనిని మర్నాటికి వాయిదా వేయండి. ఈలోగా మీ ఆలోచనలినన మనసుకి దగనగరైన వారితో పంచుకోండి. కచినచతంగా మీ సమస్యకో పరిష్కారం దొరికేస్తుంది. అప్పటివరకూ సరదాగా ఆటలాడండి. వ్యాయామం చేయండి. ఇవన్నీ మీలో ఒత్తిడిని తగ్గించి ఆలోచనా శక్తిని పెంచుతాయి. ఆపై ఈ వాయిదా మీ భవిష్యత్తుకి దారి చేపిస్తుంది. □

# ఈ ఆకులో ఇన్నున్నాయా !

బిర్యానీ.. పేరు చెబితే చాలు మన ముఖం వెలిగిపోతుంది. నోట్లో నీళ్లూరతాయి. నవాబుల హైదరాబాదీ బిర్యానీ దగ్గర్నుంచి.. కుండ బిర్యానీ వరకూ ఏదైనా సరే. ఎప్పుడెప్పుడు తిందామా అన్నంత ఊరిస్తుంది. ఆ ఘుమఘుమలకు అసలైన కారణం బిర్యానీ ఆకు. ఇది పేరుకు బిర్యానీ ఆకే అయినా.. కిచిడీ, ఫ్రైడ్ రైస్, మసాలా కూరల్లోనూ వేసి.. వాటి రుచి మరింత పెరిగేలా చేస్తాం. ఇది సువాసనలు గుప్పించడమే కాదండోయ్. ఇందులో బోలెడన్ని ఔషద గుణాలూ ఉన్నాయి. మొట్టమొదట ఆ సువాసన.. నోట్లో ద్రవాలు ఊరించి, తినాలినింపించేలా చేస్తుంది. ఇది జీర్ణ ప్రక్రియను మెరుగు పరుస్తుంది. ఆకలిని పెంచుతుంది. మధుమేహం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. శ్వాసకోశ సమస్యలను, ఫంగల్ ఇన్ఫెక్షన్లను, క్యాన్సర్లను నివారిస్తుంది. సూక్ష్మక్రిములను నశింపచేస్తుంది. జుట్టు పెరిగేందుకు తోడ్పడుతుంది. గుండె, మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. మానసిక, ఒత్తిడి, ఆందోళనలను తగ్గిస్తుంది. ఇందులోని యాంటీఆక్సిడెంట్స్ రోగనిరోధక శక్తిని పెంచుతాయి. నొప్పి, వాపు, మంటు తగ్గుతాయి. బిర్యానీ ఆకులో ఎన్ని సుగుణాలో కదూ! □




# చర్మం జిడ్డు తగ్గడం లేదా ?

ఎన్నిసార్లు శుభ్రం చేసుకున్నా కొంతమంది చర్మం జిడ్డుగా ఉంటుంది. సెబేషియన్ గ్రంధులు అధికంగా స్రావాల్ని ఉత్పత్తి చేయడమే ఇందుకు కారణం. అయితే ఇది కేవలం జిడ్డుదనానికి మాత్రమే పరిమితం కాదు. ఎందుకంటే ఆయిలీ స్కిన్ ఉన్నట్లయితే మొటిమలు, మచ్చలు.. వంటి సమస్యలు కూడా వేధిస్తుంటాయి. ఈ క్రమంలో ఇంట్లోనే లభించే కొన్ని పదార్థాలతో చర్మంలోని జిడ్డుదనాన్ని తగ్గించుకోవచ్చున చంటున్నారు నిపుణులు.

**టోనింగ్, స్క్రబ్బింగ్, ఫేస్‌ప్యాక్...**

★ వెనిగర్, రోజ్ వాటర్‌ల మిశ్రమం ఒక చక్కటి టోనర్‌లా పని చేస్తుంది. జిడ్డుచర్మం మురికిని ఎక్కువగా గ్రహిస్తుంది. కాబట్టి ఎప్పటికప్పుడు ముఖాన్ని స్క్రబ్ చేసుకుంటూ ఉండాలి. చర్మంపై పేరుకుపోయే మృతకణాలను తొలగించుకోవడం వల్ల చర్మం గ్రంధులు ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటాయి.



★. జిడ్డు చర్మాన్ని స్క్రబ్ చేయడానికి బాదం పొడిలో తేనె కలిపి ఆ మిశ్రమాన్ని ఉపయోగించాలి. ఇంకా కలబంద గుజ్జు కూడా బాగా పనిచేస్తుంది. రెండు చెంచాల ఓట్స్ పొడిని, కలబంద గుజ్జుతో మిక్స్ చేయాలి. ఈ మిశ్రమంతో కొద్ది నిమిషాల పాటు ముఖానికి మర్దన చేసి, చల్లటి నీళ్లతో కడుక్కోవాలి. ఇది కూడా చాలా సహజంగానే చర్మంలోని జిడ్డుదనాన్ని తగ్గిస్తుంది.



★ ఇలా నీట్‌గా స్క్రబ్ చేసుకున్న తర్వాత ఫేస్ ప్యాక్ అప్లై చేయాలి. గుడ్డు తెల్లసొనలో ఒక చెంచా తేనె, శెనగపిండి కలిపి ప్యాక్‌ను సిద్ధం చేసుకోవాలి. ఈ ప్యాక్‌ను ముఖానికి పూసి 15 నుంచి 20 నిమిషాల పాటు అలానే వదిలేసి తర్వాత శుభ్రం చేసుకోవాలి.

**ఇవి కూడా పాటించండి !....**



★ ఆయిలీ స్కిన్ ఉన్నవారు మేకప్ వేసుకునేటప్పుడు లిక్విడ్ ఐటమ్స్‌ను ఎక్కువగా ఉపయోగించకపోవడమే శ్రేయస్కరం.

★ రోజూ ఉపయోగించే సబ్బులు లేదా లిక్విడ్‌లు కూడా ఆయిల్ ఫ్రీగా ఉండేలా చూసుకోవాలి.

★ ఆయిల్‌ని గ్రహించే ఫేస్‌మాస్క్లు, ఫేస్‌ప్యాక్స్ రెగ్యులర్‌గా వేసుకుంటూ ఉండాలి.

★ పోషకాహారం తీసుకుంటూ నూనె ఎక్కువగా ఉండే పదార్థాలకు దూరంగా ఉండాలి.

★ ఒత్తిడికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. ఎక్కువగా ఒత్తిడికి గువ్వడం వల్ల హార్మోన్ సమతుల్యత దెబ్బతింటుంది. ఫలితంగా ఇంకా ఎక్కువ సమస్యలు వచ్చే ఆస్కారం ఉంటుంది. కాబట్టి ఒత్తిడిని అధిగమించాలి. ఈ చిట్కాలన్నీ పాటిస్తూ.. జాగ్రత్తగా ఉంటే ఆయిలీస్కిన్ సమస్య దూరమవుతుంది. □

# అతిగా ఆకలేస్తోందా ?

జీవక్రియలు సక్రమంగా పనిచేయాలన్నా.. రోజువారీ జీవనశైలి హాయిగా గడిచిపోవాలన్నా శరీరానికి శక్తి అవసరం. అది ఆహారం ద్వారానే అందుతుంది. అయితే, విద్యార్థినులు, ఉద్యోగినులు.. జీవనశైలిలో మార్పుల ఫలితంగా వేళలతో సంబంధం లేకుండా ఆహారం తీసుకోవడం, అతిగా తినడం చేస్తున్నారు. ఫలితంగానే ఎన్నో ఆనారోగ్యాలు వారిని చుట్టు ముడుతున్నాయి. ఈ పరిస్థితిని అధిగమించా లంటే.. ఈ అలవాట్లు చేసుకోవడం తప్పని సరంటున్నారు పోషకాహార నిపుణులు.

**అల్పాహారం మానొద్దు..** ఇలా ఎన్నో సార్లు అనుకుని ఉంటాం. కానీ, ఆలస్యంగా లేవడం, పనులు పూర్తవ్వకపోవడంతో దీన్ని పాటించం. కానీ, శరీరానికి శక్తినందించే కీలక పోషకాలు అల్పాహారం నుంచే అందుతాయి. ఉదయం దాన్ని దాటవేయడం వల్ల ఆ తర్వాత మధ్యాహ్నం తీసుకునే ఆహారం మితిమీరి తింటుంటారని చెబుతోంది ఓ అధ్యయనం. ఈ అలవాటు అనారోగ్యకరమైన చిరుతిళ్లకు అలవాటు పడేలా చేస్తుంది. దీంతో రక్తంలో చక్కెర పాళ్లు పెరిగిపోతాయి. ఉబకాయంతోనూ బాదపడాల్సి ఉంటుందని హెచ్చరిస్తోంది.

**నీటి నిల్వలు తగ్గకుండా.** శరీరం డీహైడ్రేషన్‌కిగురైనప్పుడు..నీటి వసరమో, ఆకలిలో చాలామంది గుర్తించలేక ముందు కడుపు నింపుకోవడానికి ప్రయత్నిస్తారు. మీరు అలా చేయకండి. ఈసారి



అలాంటి భావన ఎదురైతే ఓ గ్లాసు మంచినీళ్లు తాగి చూడండి. ఇది ఒంట్లో నీటి నిల్వల్ని పెంచడంతో పాటు ఆకలినీ అదుపు చేస్తుంది. జీర్ణశక్తినీ మెరుగుపరుస్తుంది.

**చిన్న ప్లేట్లలో..**కొన్ని సార్లు కడుపు నిండినా కళ్లు నిండవు. దీంతో కనపించినవనీనన తినడానికి ప్రయత్నిస్తుంటాం. ఈ ఇబ్బందిని అధిగమించడానికి కొన్నిరోజులు చినన్న పళ్లెంలో పెట్టుకుని తిని చూడండి. ఎదుకంటే అది నిండుగా ఉండి.. మెదడు కూడా త్వరగా సంతృప్తి పడుతుందట. దీంతో అవసరమైన మేర మాత్రమే తినగలుగుతాం.

**ఆకలేస్తేనే తినండి...** కొందరు ఖాళీగా ఉండి ఏమీ తోచడం లేదనో, ఒత్తిడిగా ఉన్నామనో తరచూ ఏదో ఒకటి నములుతూ ఉంటారు. అన్నం తిన్నాక కూడా చిరుతిళ్లు తింటుంటారు. ప్రొటీన్ ఆహారం తీసుకోవడం వల్ల ఈ ఇబ్బందిని అధిగమించొచ్చు. పూర్తిగా ఆకలేస్తేనే తినడం, జంక్‌ఫుడ్ మీదకు మనసు మళ్లినప్పుడు ఓ పండో ఎండు ఫలానో నోట్లో వేసుకోవడం వల్ల దృష్టి మరలుతుంది. □

# బీష్మునికి సాటి ఎవరు?



**కురువంశానికి మూల పురుషుడు, త్యాగశీలి బీష్ముడు** విల్లు చేతబడితే విజయం దాసోహం. మహా పరాక్రమవంతుడు. అన్ని చూసుకునే దుర్యోధనుడు విర్రవీగాడు. కురు, పాండవుల మధ్య సఖ్యత అవసరం అని యుద్ధం ఏ సమస్యను పరిష్కరించలేదని, యుద్ధమే జరిగితే జరిగే పరిణామాలు రాజ్యానికి క్షేమకరం కాదని కౌరవులకు హితబోధ చేసినా ఆ పితామహుని మాటలు వారి చెవికెక్కలేదు. వీరాధి వీరులు కౌరవుల పక్షం ఉన్నారని యుద్ధమే జరిగితే మాకే జయం కలుగుతుందని కౌరవుల నమ్మకం. అందుకని యుద్ధం వైపే మొగ్గు చూపాడు రారాజు దుర్యోధనుడు. ముందు యుద్ధంలో భీష్ముని పైనే అపార నమ్మకం పెట్టుకున్నాడు దుర్యోధనుడు. కాని మెల్లగా తన తాత అంతరంగాన్ని తెలుసుకుని దుర్యోధనుడు ఏకంగా బీష్మునితో తాత మీరు విల్లు ఎక్కుపెడితే విజయం మీతో సమానులైనవారు ఎవరూ ఈ లోకంలో లేరు. ఎందుకో మీ మీద నమ్మకం కలగడం లేదు అని నర్మ గర్భ ంగా మాట్లాడాడు. అతని మాటలలోని అంతర్యాన్ని గ్రహించి దుర్యోధనా రేపు చూడు ఈ తాత పరాక్రమం ఆ పాండవులు మట్టి కరుస్తారు అని విస విస వెళ్ళాడు. అనుకున్న మాట ప్రకారమే బీష్ముడు చెలరేగి పోయాడు. అంత వరకు తాత భీకర యుద్ధానినన చూడలేని పాండవులు ఇక మనకు తాత ఉన్నంత వరకు విజయం సాధ్యం కాదు అనుకున్నారు. మరో రోజు కూడా చూశారు. భీష్మని దాటికి పాండవ సైన్యం తట్టుకోలేకపోయింది. తాత పరాక్రమం చూసి అర్జునుడు తాళ లేకపోయాడు. ఎస్ రోజు కౌరవులదే విజయం.దుర్యోధనుని ఆనందమునకు అవధులు లేవు. నాకు తెలుసు తాత విల్లు మీచేత ఉన్నంత వరకు మిమ్ములను అడ్డుకునే వారే లేరు. ఆ పాండవులెంత? అన్నాడు విజయం గర్వంతో దానికి బీష్ముడు నాయనా సుయోధన ఒక్క మాట చెబుతా వింటావా అన్నాడు. ఆ మాట ఏదో దురోధనుడు పసి గట్టి ఒక్క రాజీ తప్పితే ఏ మాట అయినా వింటా తాత అన్నారు. ఆ మాటకు బీష్ముడు తలదించుకుని సరే నాయనా రేపే నీకు విజయం సిద్దిస్తా అన్నాడు భారంగా. దుర్యోధనుడు ఒరగా చూసి అదే తాత నాకు కావలసింది అనాననడు ఇకనకడ పాండవుల శిబిరంలో పాండవుల ఆలోచనలో పడానడరు. తాత ఉన్నంత వరకు మనకు ఎట్టి పరిస్థితులలో విజయం రాదు అనుకుంటున్నారు పాండవులు సమాలోచనలో మునిగిపోయారు.

**- కనుమ ఎల్లారెడ్డి**

ఆధ్యాత్మికం

# నిమ్మ చెక్కలు పడేస్తున్నారా?

సీజన్‌తో సంబంధం లేకుండా నిమ్మకాయలను ఉపయోగిస్తుంటాం. నిమ్మకాయల నుంచి రసం పిండుకున్న తర్వాత వాటి చెక్కలను చాలా మంది పడేస్తుంటారు. కానీ వాటిని కూడా పలు రకాలుగా ఉపయోగించుకోవచ్చు. అదెలాగో చూద్దాం రండి.



❖. బీట్‌రూట్, స్ట్రాబెర్రీ నేరేడు వంటి పండ్లను కట్ చేస్తున్నప్పుడు చేతులు రంగు మారుతుంటాయి. ఆ మరకలు పోవాలంటే నిమ్మచెక్కతో రుద్దుకుంటే సరిపోతుంది.

❖ బిడ్డుగా మారిన వంటింటి సింకును నిమ్మచెక్కతో రుద్ది చూడండి. మార్పు స్పష్టంగా కనిపిస్తుంది.

❖ చెమట వల్ల బూట్లు దుర్వాసన వస్తుంటాయి.ప్రతిసారీ బూట్లను కడగలేం. అలాంటప్పుడు ఎండబెట్టిన నిమ్మచెక్క లని బూట్లలోవేసి ఉంచితే దుర్వాసన రాకుండా ఉంటాయి.

❖ తువాళ్లకు పట్టిన మరకలు ఒక పట్టాన వదలవు. ఇలాంటప్పుడు నిమ్మతొక్కలు, వంటసోడా వేసిన నీటిలో వాటినినాబెట్టి ఉతికితే తెల్లబడతాయి.

❖. వాడేసిననిమ్మచెక్కలని ఉప్పులో ముంచి వాటితో కాయగూరల బోర్డుని రుద్దితే మరకలు లేకుండా కనపిస్తుంది.

❖ వెనిగర్‌లో నిమ్మతొక్కలను వేసి రాత్రంతా నానబెట్టి, మరుసటి రోజున కాసిన్ని నీళ్లు కలిపి ఓ సీసాలో తీసుకోవాలి. దీంతో అద్దాలు, స్నానాల గదుల గోడలు శుభ్రం చేసుకోవచ్చు. □

# పోలెండ్ గ్రాండ్‌మాస్టర్‌కు చుక్కలు చూపిన భారత్ సంతతి చిన్నోడు!

ఆట



## ప్రపంచ క్లాసికల్ చెస్‌లో కొత్త చరిత్ర సృష్టించిన అశ్వథ్ కౌశిక్

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** పోలెండ్ గ్రాండ్‌మాస్టర్‌కు భారత్ సంతతికి చెందిన ఒక చిన్న పిల్లవాడు చుక్కలు చూపించాడు. అంతేకాకుండా ఎత్తుకు పై ఎత్తు వేసి గ్రాండ్‌మాస్టర్‌ను మట్టికరిపించి క్లాసికల్ చెస్ చరిత్రలో కొత్త రికార్డు సృష్టించాడు. భారత్ సంతతికి చెందిన అశ్వథ్ కౌశిక్ తన కంటే వయసులో దాదాపు ఐదు రెట్లు పెద్ద అయిన జసెక్‌ను ఖంగుతినిపించాడు. ప్రపంచ క్లాసిక్ చెస్ విభాగంలో ఇది ఒక రికార్డు. స్విడ్జర్లాండ్ వేదికగా జరుగుతున్న బర్గ్‌డోర్ఫర్ స్టాడ్‌ధాస్ ఓపెన్‌లో సింగపూర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న భారత సంతతికి చెందిన 8 ఏళ్ల 6 నెలల 11 రోజులు కలిగిన అశ్వథ్ కౌశిక్ పోలెండ్ గ్రాండ్‌మాస్టర్, 37 ఏళ్ల వయస్సు కలిగిన జసెక్ స్టొపాకుతో ఆడుకున్నాడు. ప్రపంచ క్లాసిక్ చెస్ విభాగంలో ఇది ఒక రికార్డుగా నమోదు చేశాడు. గతంలో ఈ రికార్డు సెర్బియాకు చెందిన లియోనిడ్ ఇవానోవిక్ పేరిట ఉండేది. ఈ ఏడాది ఇదే నెల 12వ తేదీన 8 ఏండ్ల 11 నెలల ఇవానోవిక్ తన ప్రత్యర్థి బల్గేరియాకు చెందిన 60 ఏళ్ల గ్రాండ్‌మాస్టర్ మిల్కో పాప్‌చెవ్‌ను బెల్గ్రేడ్ ఓపెన్‌లో ఓడించడమే ఇంత వరకూ రికార్డు. తాజాగా అశ్వథ్ ఈ రికార్డును అధిగమించి అత్యంత పిన్న వయసులో గ్రాండ్‌మాస్టర్‌ను ఓడించిన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ప్రస్తుతం ఫిడే ర్యాంకింగ్స్‌లో 37,338వ ర్యాంకు కలిగిన అశ్వథ్ భారత్ మూలాలు ఉండటం విశేషం. 2017లో అశ్వథ్ కుటుంబం సింగపూర్ వలస వెళ్లింది. జసెక్‌ను ఓడించిన తర్వాత సింగపూర్ చెస్ ఫెడరేషన్ సీఈవో, మాజీ గ్రాండ్‌మాస్టర్ కెవిన్ గో అశ్వథ్‌పై ప్రశంసలు కురిపించాడు. అతడి విజయం ఎంతో మంది చిన్న పిల్లలకు స్ఫూర్తినిస్తుందని ఈ సందర్భంగా వ్యాఖ్యానించాడు. అశ్వథ్ విజయంపై అతడి తండ్రి శ్రీరమ్ కౌసిక్ ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ తన జీవితంలో ఇది అత్యంత గర్వించదగ్గ క్షణాల్లో ఒకటని రాశాడు.








# ఐదుగురు ఒకేసారి ఆటకు గుడ్ బై

## మంచి ఆటగాళ్లను కోల్పోయిన టీమ్ ఇండియా

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీ 2023-24 చివరి దశకు చేరుకుంది. అయితే ఈ ఏడాది రంజీ ట్రోఫీ సీజన్‌తో ఐదుగురు దేశవాళీ టాప్ క్రికెటర్లు రిటైర్ కాబోతున్నారు. భారత్ మాజీ క్రికెటర్, బంగాల్ కెప్టెన్ మనోజ్ తివారీ తన ఫస్ట్ క్లాస్ క్రికెట్‌కు గుడ్ బై చెప్పాడు. బీహార్‌తో మ్యాచ్ ఆడిన అనంతరం తన 19 ఏళ్ల కెరీర్‌కు రిటైర్మెంట్ ఇచ్చేశాడు. బంగాల్ తరపున 148 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన అతడు 47.86 యావరేజ్‌తో 10,195 పరుగులను తన ఖాతాలో వేసుకున్నాడు. అతడి ఇన్నింగ్స్‌లలో 30 శతకాలు కూడా ఉండటం విశేషం. తివారీ గతంలో టీమ్ ఇండియాకు కూడా ప్రాతినిధ్యం వహించాడు. అలాగే టీమ్ ఇండియా వెటరన్, ఝార్ఖండ్ ప్లేయర్ సౌరభ్ తివారీ కూడా క్రికెట్‌కు వీడ్కోలు చెప్పాడు. రాజస్థాన్‌తో మ్యాచ్ అనంతరం తన 17 ఏళ్ల కెరీర్‌కు ముగింపు పలికాడు. ఝార్ఖండ్ తరపున 115 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన సౌరభ్ 22 శతకాలు బాది 8,030 పరుగులు చేశాడు. భారత్ తరపున 3 వన్డేలు కూడా ఆడాడు. కాగా టీమ్ ఇండియా ఓపెనర్, విదర్భ మాజీ కెప్టెన్ ఫైజ్ ఫజల్ కూడా డొమాస్టిక్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఈ రంజీ ట్రోఫీ సీజనులో హరియాణాతో మ్యాచ్ ఆడిన అనంతరం క్రికెట్ ఆటకు బై చెప్పినట్లు ప్రకటించాడు. ఫస్ట్ క్లాస్ కెరీర్‌లో 137 మ్యాచ్‌లు ఆడిన అతడు 24 శతకాలు, 39 అర్థ శతకాల సాయంతో 9,183 పరుగులు సాధించాడు. ఇతడు కూడా 2106లో జింబాబ్వేతో జరిగిన వన్డే మ్యాచ్‌తో ధోని కెప్టెన్సీ టీమ్ ఇండియా తరపున అంతర్జాతీయ ఆరంగేట్రం చేశాడు. అలాగే టీమ్ ఇండియా ఫాస్ట్ బౌలర్, మరో ఝార్ఖండ్ క్రికెట్ ఆటగాడు వరుణ్ అరోన్ కూడా ఫస్ట్ క్లాస్ క్రికెట్‌కు గుడ్ బై చెప్పేశాడు. రాజస్థాన్‌తో మ్యాచ్ అనంతరం క్రికెట్ నుండి తప్పుకున్నట్లు ప్రకటించాడు. 2008లో ఫస్ట్ క్లాస్ ఆరంగేట్రం చేసిన వరుణ్ 65 మ్యాచ్‌లు ఆడాడు. 168 వికెట్లు తీశాడు. ఇందులో ఆరుసార్లు ఐదు వికెట్ల ప్రదర్శన కూడా ఉంది. అదేవిధంగా భారత్ ఫాస్ట్ బౌలర్, ముంబాయి వెటరన్ పేసర్ ధవల్ కులకర్ణి కూడా క్రికెట్ ఆటకు ముగింపు పలికాడు. రంజీ ట్రోఫీ 2023-24 సీజన్ అనంతరం ఫస్ట్ క్లాస్ క్రికెట్ నుండి తప్పుకోనున్నట్లు తెలిపాడు. ముంబాయి తరపున ఇప్పటి వరకూ 95 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన అతడు 281 వికెట్లు తీశాడు. 2016లో ధోని సారథ్యంలోనే టీమ్ ఇండియా తరపున కులకర్ణి ఆరంగేట్రం చేశాడు. అతడికి ధోనీ నుండి కూడా మంచి సపోర్టు సైతం ఉండటం విశేషం. కానీ తర్వాత కులకర్ణి అనివార్య కారణాలతో జట్టులో చోటు కోల్పోవాల్సి వచ్చింది.

# రంజీ క్వార్టర్ ఫైనల్స్ షెడ్యూల్ ఖరారు




**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** దేశవాళీ క్రికెట్‌లో మంచి పాపులర్ అయిన రంజీ ట్రోఫీ-2024 తుది అంకానికి చేరుకుంది. లీగ్ దశలో అద్భుతంగా ఆడిన ఎనిమిది జట్లు క్వార్టర్‌కు అర్హత సాధించాయి. నాలుగు ఎలైట్ గ్రూప్‌ల నుండి ముంబై, ఆంధ్రా, విదర్భ, కర్నాటక, బరోడా, తమిళనాడు, సౌరాష్ట్ర, మధ్యప్రదేశ్ జట్లు నాకౌట్ బెర్తులు దక్కించుకున్నాయి.

దీంతో మంగళవారం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) క్వార్టర్ ఫైనల్ తేదీలను ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఈ నెల 23వ తేదీ నుండి 27వ తేదీ వరకూ క్వార్టర్స్ మ్యాచ్‌లు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. క్వార్టర్ ఫైనల్ 1 కింద నాగ్‌పూర్‌లో విదర్భ, కర్నాటక జట్ల మధ్య, క్వార్టర్ ఫైనల్ 2 కింద ముంబైలో ముంబై, బరోడా జట్ల మధ్య, క్వార్టర్ ఫైన్ 3 కింద కోయంబత్తూర్‌లో తమిళనాడు, సౌరాష్ట్ర జట్ల మధ్య, క్వార్టర్ ఫైనల్ 4లో భాగంగా ఇండోర్‌లో మధ్యప్రదేశ్, ఆంధ్రా జట్ల మధ్య మ్యాచ్‌లు జరగనున్నాయి. సెమీస్ బెర్తు కోసం ఈ చాంపియన్ జట్ల మధ్య తగ్గాపోరు ఖాయమనిపిస్తోంది. నాగ్‌పూర్‌లోని వీసీఏ సివిల్ లైన్స్ స్టేడియం తొలి క్వార్టర్ ఫైనల్‌కు ఆతిథ్యమివ్వనుంది. ఈ మ్యాచ్‌లో రెండుసార్లు చాంపియన్ విదర్భ, 8 సార్లు విజేత కర్నాటకను ఢీకొననుంది. రంజీల్లో తిరుగులేని ముంబైకి రెండో క్వార్టర్స్ పోరులో ఐదు సార్లు చాంపియన్ బరోడా జట్టు సవాల్ విసరనుంది.

ఈ మ్యాచ్‌కు ముంబైలోని బీకేసీ గ్రౌండ్ వేదిక కానుంది. కోయంబత్తూరులోని శ్రీ రామకృష్ణన్ కాలేజీ మైదానంలో జరిగే మూడో క్వార్టర్ ఫైనల్లో తమిళనాడు, సౌరాష్టట జట్లు తాడోపేడో తేల్చుకోనున్నాయి. ఇక నాలుగో క్వార్టర్ పోరులో మధ్యప్రదేశ్, ఆంధ్రా జట్లు తలపడనున్నాయి. ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగనుంది. అయితే ఈ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లను ఏ టీవీ చానెల్ టెలికాస్ట్ చేయడం లేదు. కానీ భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు టివీతో పాటు, జియో సినిమా యాప్, క్రిక్‌బజ్, ఈఎస్పీఎస్ క్రిక్‌ఇన్ఫోలో లైవ్ స్కోరును తెలుసుకునే అవకాశం ఉన్నట్లు బిసిసిఐ వర్గాలు వెల్లడించాయి.

# ముక్కోణపు సిరీస్ కోసం భారత్‌కు నేపాల్ క్రికెట్ జట్టు




**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** నేపాల్‌లో క్రికెట్‌కు ఎంత క్రేజ్ ఉందో చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. అసోసియేట్ దేశైనా, స్టార్ ప్లేయర్లు లేకున్నా, ఆ దేశంలో క్రికెట్‌ను ఆరాధిస్తారు. నేపాల్ ఏ దేశం మీదనైనా మ్యాచ్ ఆడితే ఆ దేశ అభిమానులు భారీగా తరలిరావడం సర్వసాధారణంగా జరుగుతుంది. సరైన స్టేడియం లేకున్నా నిలబడి మ్యాచ్ చూస్తూ క్రికెట్‌పై తమ అభిమానాన్ని చాటుకుంటారు. కొన్ని సందర్భాల్లో క్రికెట్ లవర్స్ చెట్టు ఎక్కి మ్యాచ్‌లు చూసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే నేపాల్‌కు భారత విదేశాంగ మంత్రి బంపర్ ఆఫర్ ఇచ్చారు. భారత్ క్రికెట్ మైదానాన్ని నేపాల్ క్రికెట్ జట్టు తమ హోమ్ గ్రౌండ్‌గా ఉపయోగించుకోవచ్చని భారత్ విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆ దేశ క్రికెట్‌కు గత నెలలో శుభవార్త చెప్పారు. ఈ నేపథ్యంలోనే 120 ప్రపంచ కప్ 2024 కోసం ట్రై సిరీస్ కోసం భారతదేశంలో పర్యటించాలని నేపాల్ క్రికెట్ జట్టు సిద్ధవుతోంది. నేపాల్ జట్టు గుజరాత్, బరోడాలతో కలిసి ముక్కోణపు సిరీస్‌ను ఆడుతోంది. మొత్తం ఈ సిరీస్‌లో ఒక్కో జట్టు మిగిలిన జట్టుతో రెండు మ్యాచ్‌లు ఆడుతుంది. మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్టు ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. మొత్తం 7 మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ సిరీస్ మార్చి 31 నుండి ఏప్రిల్ 7వ తేదీ వరకూ జరుతుంది. ఈ సిరీస్‌కు ఫ్రెండ్‌షిప్ కప్ అని పేరు పెట్టారు. మ్యాచ్ లన్నీ మధ్యాహ్నం 1 గంటల నుండి ప్రారంభమవుతాయి. టీ 20 వరల్డ్ కప్‌కు నేపాల్ ఇప్పటికే అర్హత సాధించిన సంగతి తెలిసిందే. ఆసియా క్వాలిఫయర్స్ పోరులో యూఏఈను 8 వికెట్ల తేడాతో చిత్తు చేసిన నేపాల్, తొలిసారి టీ20 ప్రపంచ కప్‌కు అర్హత సాధించింది. బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, నెదర్లాండ్స్‌తోనేపాల్ గ్రూప్ డిలో ఉంది. జూన్ 1వ తేదీ నుండి 29వ తేదీ వరకూ టీ20 వరల్డ్ కప్ జరుగుతుంది.

# రూ.లక్ష వరకు టాక్స్ నోటీసుల ఉపసంహారణ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** మధ్యంతర బడ్జెట్ ప్రతిపాదనలకు తగ్గట్టుగా 2015-16 మదింపు సంవత్సరం వరకు ఉన్న పన్ను నోటీసుల ఉపసంహారణకు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సిబిడిటి) సిద్ధం అవుతోంది. అప్పటి వరకు ఉన్న ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి, ఒక్కో పన్ను చెల్లింపుదారుకు రూ.లక్ష వరకు ఉన్న పన్ను బకాయి నోటీసులను వెనక్కి తీసుకోవాలని నిర్ణయించింది. బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, పన్ను బాకీ నోటీసులు ఉపసంహరించుకునేందుకు ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 2010-11 ఆర్థిక సంవత్సరం వరకు రూ.25వేల మేర, 2011-12 నుంచి 2015-16 నాటికి ఉన్న రూ.10వేల లోపు నోటీసులను వెనక్కి తీసుకుంటామని పేర్కొన్నారు. వీటి విలువ మొత్తం రూ.3,500 కోట్ల మేరకు ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలోనే సిబిడిటి తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది. ఈ యేడాది జనవరి 31 నాటికి ఆదాయపు, సంపద, బహుమతి పన్నులకు సంబంధించిన డిమాండ్ నోటీసులు రూ.లక్షకు లోబడి ఉన్నప్పుడు వాటిని నిలిపివేయాలని ఆదేశాలకు ఇచ్చింది. రూ.లక్ష పరిమితి అసలు పన్ను బాకీ, దానిపై వడ్డీ, అపరాధ రుసుము, సెస్, సర్‌ఛార్జీ తదితరాలన్నీ కలిపిఉంటాయి. టిడిఎస్, టిసిఎస్ చేసిన వారికి ఇచ్చిన డిమాండ్ నోటీసులకు ఈ నిబంధన వర్తించదు. నోటీసులను ఉపసంహరించుకున్నంత మాత్రాన




రీఫండ్‌ను క్లెయిం చేసుకోవడం సాధ్యం కాదు. అసెసీలు ఆదాయపు పన్ను విభాగం వెబ్‌సైట్‌లోకి వెళ్లి, తమకు ఇప్పటికే ఏమైనా పన్ను బాకీ నోటీసులు వచ్చాయా అన్నది చూసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. రెవెన్యూ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా ఇటీవలమాట్లాడుతూ, పన్నువివాదాలు దాదాపు 1.11 కోట్ల సంఖ్యలో ఉన్నాయని పేర్కొన్నారు.

# డీజిల్ ఎగుమతులపై హూతీ దాడుల ఎఫెక్ట్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** ఎర్ర సముద్రంలో హూతీ తిరుగుబాటుదారులు వాణిజ్య నౌకలపై చేపట్టిన దాడులు భారత్ డీజిల్ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. 2022లో ఇదే నెలతో పోలిస్తే ఈ మార్గంలో అత్యంత తక్కువగానే రవాణా జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ప్రస్తుత సంక్షోభం కారణంగా యూకే, ఐరోపా దేశాలకు రవాణా ఛార్జీలు భారీగా పెరిగిపోయాయి. మరోవైపు రిఫైనరీల నిర్వహణ ఖర్చులు కూడా ఎక్కువ కావడంతో పశ్చిమ దేశాలకు సరఫరా కంటే తూర్పు దేశాలకు విక్రయించడం ఆర్థికంగా కొంత లాభదాయకంగా మారింది. వోర్టెక్సా లిమిటెడ్ డేటా ప్రకారం జనవరి తొలి రెండు వారాలతో పోలిస్తే పశ్చిమ దేశాలకు చమురు ఎగుమతి 90శాతం తగ్గిపోయింది. ఇది రోజుకు 18వేల బ్యారెల్స్‌కు మాత్రమే పరిమితమైంది. దీనికి నౌకల్లో రవాణా ఛార్జీలు గణనీయంగా పెరగడమే ప్రధాన కారణం. 'ఐరోపా, అట్లాంటిక్ సముద్రంవైపు వెళ్లే నౌకలు హూతీల కారణంగా కేప్ ఆఫ్ గుడ్‌హోప్ మీదుగా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో పోలిస్తే తూర్పున సింగపూర్ ప్రాంతంవైపు విక్రయించడం లాభదాయకంగా ఉంది' అని నిపుణులు చెబుతున్నారు. భారత్ నుంచి ఫిబ్రవరి నెలలో డీజిల్ వంటి ఇంధనం ఐరోపాలోకి వెళ్లలేదు. ఒక్క షిప్‌మెంట్ మాత్రం యూకేకు చేరుకొంది. ఇటీవలే మార్లిన్ సిసిలీ, మార్లిన్ లా ప్లాటా నౌకలు భారత్‌లో ఇంధనం నింపుకొని రోటర్‌డామ్ వైపు బయల్దేరాయి. మరోవైపు బంగ్లాదేశ్, సౌదీ అరేబియా వంటి దేశాలకు భారత్ డీజిల్ ఎగుమతులు పెరిగినట్లు వోర్టెక్సా డేటా చెబుతోంది. యుకె, ఐరోపా దేశాలతో భారత్ చేసే 80శాతం వాణిజ్యం ఎర్ర సముద్ర మార్గంలోనే ప్రయాణించాల్సి ఉంటుంది. రష్యా నుంచి భారత్‌కు వచ్చే ముడి చమురు కూడా రూట్ మారిస్తే, ఖర్చు పెరుగుతుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. హూతీలపై దాడులు చేసేందుకు అమెరికా చేపట్టిన సైనిక సంకీర్ణంలో భారత్ చేరలేదు. కానీ ఆ ప్రాంతంలో జరిగే పరిణామాలపై కన్నేసి పెట్టేందుకు ఇప్పటికే పలు యుద్ధనౌకలను అక్కడికి తరలించిన విషయం విదితమే.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 349పాయింట్లు పెరిగి 73,057 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 74 పాయింట్లు పెరిగి 22,196 పాయింట్ల వద్ద నిలిచింది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, నెస్లే ఇండియా, టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఏసియన్ పెయింట్స్, ఎల్అండ్‌టి, అల్ట్రాటెక్ సిమెంట్, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, సన్‌ఫార్మా, ఎస్‌బిఐ ఎన్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టైటాన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా స్టీల్, టాటా మోటార్స్, విప్రో, ఇన్ఫోసిస్, ఐటిసి, మారుతి సుజుకి, బజాజ్ ఫిన్ సర్వ్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. నిఫ్టీలో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఎన్‌టిపిసి, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. హీరో మోటోకార్ప్, కోల్ ఇండియా, బజాజ్ ఆటో, ఐషర్ మోటార్స్, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సెక్టోరల్‌లో బ్యాంకు, మీడియా, పవర్, రియాల్టీ 0.8-2శాతం చొప్పున పుంజుకోగా, ఆటో, ఐటి, మెటల్ దాదాపు ఒక శాతం పడిపోయాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు స్వల్ప నష్టాలతో ముగిసాయి. సానుకూల దేశీయ మార్కెట్లు, డాలర్ ఇన్‌ఫ్లోల కారణంగా మంగళవారం భారత రూపాయి 0.07శాతం పెరిగింది. అయితే యుఎస్ డాలర్‌లో సానుకూల టోన్, పెరుగుతున్న ముడి చమురు ధరలు పదునైన లాభాలను తగ్గించాయి.




# టెస్లా పవర్‌లో 2వేల కొత్త కొలువులు!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 20:** టెస్లా పవర్ ఇండియా ఇటీవల తన విస్తరణ ప్రణాళిలలో భాగంగా ఏకంగా 2వేల మందికిపైగా ఉద్యోగులను రిక్రూట్ చేయడానికి ప్లాన్ చేస్తోంది. ఇంజినీరింగ్, ఆపరేషన్స్, సేల్స్, మార్కెటింగ్, ఇందులో భాగంగానే వివిధ రంగాల్లో ఉద్యోగులను నియమించుకోవడానికి సన్నద్ధమవుతోంది. సపోర్ట్ ఫంక్షన్‌లలోని వివిధ విభాగాలలో ఉద్యోగులను నియమించుకోనున్నట్లు సంస్థ ప్రకటనలో వెల్లడించింది. సస్టైనబుల్ ఎనర్జీ స్టోరేజ్ సొల్యూషన్స్ ప్రొవైడర్ సేవలను అందిస్తున్న టెస్లా పవర్‌కంపెనీ బ్యాటరీ బ్రాండ్ రీస్టోర్‌ను కూడా ప్రారంభించింది. కంపెనీ ఈ 2026 నాటికి దేశవ్యాప్తంగా ఈ రీస్టోర్ యూనిట్లను సుమారు ఐదు వేలకు చేర్చడానికి కృషి చేస్తోంది. భారతదేశంలో తమ ఉనికిని మరింత విస్తరించడంతో భాగంగా ప్రతిభావంతులైన కొత్త ఉద్యోగులను తీసుకోనున్నట్లు, వారికి మా సహకారాన్ని అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని టెస్లా పవర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ కవిందర్ ఖురానా అన్నారు.




# వాణిజ్యం

# ఉల్లి ఎగుమతులపై నిషేధం యధాతథం: కేంద్రం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** దేశీయంగా ఉల్లి ధరలు అదుపులో ఉంచడానికి గత యేడాది ఉల్లి ఎగుమతులపై నిషేధం విధించిన కేంద్రం, ఇది మార్చి 31, 2024 వరకు కొనసాగుతుందని వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి రోహిత్ కుమార్ సింగ్ మంగళవారం తెలిపారు. గత యేడాది ఉల్లి ధరలు ఎక్కువగా ఉండడంతో వాటి ధరలను కట్టడి చేయడంతో పాటు, ఉల్లి లభ్యతను పెంచడానికి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ యార్చ 31, 2024 వరకు ఉల్లి ఎగుమతులపై నిషేధంవిధించింది. అయితే ప్రస్తుతం ధరలు కొంతమేరకు అదుపులో ఉండడంతో నిషేధాన్ని తొలగిస్తారని ఊహాగానాలు వచ్చాయి. దీనిపై తాజాగా వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి స్పష్టతనిచ్చారు. దేశంలో ఉల్లిని తక్కువ ధరలో అందించడానికి, ప్రజలందరికీ లభ్యత విషయంలో సమస్యలు రానీయకుండా చూడడానికి నిషేధాన్ని కొనసాగిస్తామని అన్నారు. ఇటీవల శీతాకాలంలో ఉల్లి పంట విస్తీర్ణం తక్కువగా ఉండడం, పటం దిగుబడి ఆశించిన మేరకు వచ్చే అవకాశం లేకపోవడంతో మార్చి 31 తర్వాత కూడా నిషేధాన్ని ఎత్తివేసే అవకాశం లేదని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. 2023 రబీ సీజన్‌లో ఉల్లి ఉత్పత్తి 22.7 మిలియన్ టన్నులుగా అంచనా వేశారు. ఇంతకుముందు దేశంలో ఉల్లి ధరలు భారీ స్థాయికి చేరడంతో 2023 ఆగస్టులో, డిసెంబరు 31, 2023 వరకు ఉల్లిపాయల ఎగుమతిని నిషేధించారు. 2023 అక్టోబర్‌లో, వినియోగదారులకు ఉపశమనం కలిగించడానికి రిటైల్ మార్కెట్‌లలో బఫర్ ఉల్లిపాయ స్టాక్‌ను కిలోకు రూ.25 సబ్సిడీ రేటుతో విక్రయించాలని కేంద్రం నిర్ణయించింది.



# విభోర్ స్టీల్ షేర్లు భేష్

**ముంబై, ఫిబ్రవరి 20:** స్టీల్ పైపుల తయారీ సంస్థ విభోర్ స్టీల్ ట్యూబ్స్ షేర్లు అరంగేట్రంలో అదరగొట్టాయి. ఐపిఒలో ఇష్యూ ధర రూ.151 కాగా, ఎన్ఎస్ఇలో ఈ షేరు 181.46 శాతం పెరిగి రూ.450 వద్ద లిస్టయింది. బిఎస్ఇలో 178.81 శాతం పెరిగి రూ.421 వద్ద ట్రేడింగ్ ప్రారంభించింది. తర్వాత షేరు విలువ 192.72 శాతం పెరిగి రూ.442 వద్ద అప్పర్ సర్క్యూట్‌కి చేరింది. ఐపిఒలో కనీసం రూ.14,949తో 99 షేర్లు సబ్‌స్క్రైబ్ చేసుకోవాలని విభోర్ స్టీల్ ట్యూబ్స్ నిర్దేశించింది. దీంతో లిస్టింగ్‌లో ఇన్వెస్టర్లు ఒక్కో లాట్‌పై రూ.27,126 లాభాన్ని పొందారు. అప్పర్ సర్క్యూట్ వద్ద రూ.28,809 ఆర్జించినట్లయింది. లిస్టింగ్‌లో కంపెనీ మార్కెట్ విలువ బిఎస్ఇలో రూ.838.14 కోట్లుగా నమోదైంది. ఈ ఐపిఒ ఫిబ్రవరి 13-15 మధ్య జరిగింది. షేర్ల ధరల శ్రేని రూ.141-151గా నిర్ణయించారు. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను నిర్వహణ మూలధనం, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నట్లు విభోర్ స్టీల్ ట్యూబ్స్ తెలిపింది. భారీ ఇంజినీరింగ్ పరిశ్రమల్లో ఉపయోగించే అత్యున్నత నాణ్యత కలిగిన స్టీల్ ట్యూబులు, పైపులను ఈ కంపెనీల తయారు చేస్తుంటుంది. చమురు, నీరు, గ్యాస్ సరఫరా చేసే వాటితో పాటు వ్యవసాయ అవసరాలకోసం వినియోగించేపైపులనూ అందిస్తుంది. రోడ్లకు ఇరువైపులా ఏర్పాటుచేసే లోహపు బ్యారియర్లను తయారు చేస్తుంది. జిందాల్ పైప్స్‌ను ఈ కంపెనీ ప్రధాన కస్టమర్లలో ఒకటి.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.